www.jagritiweekly.com
సంపుటి : 77 సంచిక : 17 పుటలు : 52

# జాగృతి

కలి 5126-శ్రీ క్రోధి మాఘ బహుళ పంచమి
17-23 ఫిబ్రవరి 2025
వెల : ₹20/-

# కేంద్ర బడ్జెట్ 2025-26





# ఢిల్లీపై కాషాయ పతాకం

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

77 ఏళ్లుగా వెలువడుతున్న జాతీయ తెలుగు వారపత్రిక

జై శ్రీరామ్..!

భారత్ మాతాకీ జై..!!

# గ్రాడ్యుయేట్ల చూపు
# అంజిరెడ్డి వైపు



## నమస్కారం..!

- నేను మీ డాక్టర్ చిన్నమైల్ అంజిరెడ్డి. ఉమ్మడి మెదక్ జిల్లాలోని రామచంద్రాపురంలో ఓ సాధారణ రైతు కుటుంబంలో జన్మించాను.
- మానవ సేవే మాధవ సేవ అనే భావనతో 2002లో ఎస్ఆర్ ట్రస్ట్ స్థాపించి గత రెండు దశాబ్దాలుగా ట్రస్ట్ ద్వారా విద్య, వైద్యం, ఉపాధి, నైపుణ్య శిక్షణ, క్రీడలు. ఆర్ఓ ప్లాంట్ల ఏర్పాటుతో ఉచితంగా త్రాగునీటిని అందిస్తూ మొదలగు రంగాల్లో సమాజ సేవ చేస్తున్నాను
- నా సమాజ సేవను, పార్టీ పట్ల అంకిత భావాన్ని గుర్తించి పట్టభద్ర ఎమ్మెల్సీగా పోటీ చేసే అవకాశం కల్పించిన బిజెపి నాయకత్వానికి ధన్యవాదాలు.

**1** పట్టభద్రుల గొంతుకై వస్తున్న నాకు మీ మొదటి ప్రాధాన్య ఓటును వేసి గెలిపిస్తారని ఆశిస్తున్నాను.

సంఘే శక్తి కలౌ యుగే



## మీ.. డా. చిన్నమైల్ అంజిరెడ్డి

ఉమ్మడి కరీంనగర్ -ఆదిలాబాద్- మెదక్ - నిజామాబాద్

నియోజకవర్గ బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి

# జాగృతి చదువుదాం.. చదివిద్దాం..

**ఆసక్తి కలిగించే విశ్లేషణలు.. జాగృతపరిచే కథనాలు..**
**చైతన్యం నింపే వాస్తవాలు.. స్ఫూర్తిని నింపే రచనలతో**
**ఇపుడు జాగృతి వారపత్రిక మరింత కొత్తగా మీ ముందుకు వస్తున్నది.**

జాగృతి చందాను ఆన్‌లైన్‌లో మీ మొబైల్ నుంచి చెల్లించడానికి ఇక్కడ ఉన్న క్యు.ఆర్. కోడ్‌లను
గూగుల్ సెర్చ్‌బార్‌లో ఉండే గూగుల్ లెన్స్‌తో స్కాన్ చేయండి.
లేదా క్రిందనున్న లింక్‌లను ఉపయోగించండి.

ఒక సంవత్సర చందా రూ.850/-
http://payit.cc/S18970

ఐదు సంవత్సరాల చందా రూ.4000/-
http://payit.cc/S18973

## రండి..
## జాతీయభావాల వేదిక
## జాగృతి చందాదారులుగా
## చేరుదాం.. చేర్పిద్దాం!




సం.ర చందా మ్యాగ్జిన్ పోస్టు
వెల : రూ.1474/-
https://payit.cc/S32796

తక్కువ ఖర్చుతో జాగృతి సంచికను రిజిస్టర్డ్ పార్సిల్
(మ్యాగజైన్ పోస్టు) ద్వారా అందుకోవడానికి
పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను ఉపయోగించాలి.
(సంవత్సర చందా రూ.850/-
+ మ్యాగజైన్ పోస్టు సం॥నికి రూ.624/-)

**విడి ప్రతి రూ.20/-**

**Jagriti Bank A/c details :**
Jagriti Prakashan Trust,
A/c No.920010061405325,
Axis Bank, Kothapet Branch, Hyderabad.
IFSC : UTIB0002157, PAN : AAATJ3829L

వివరాలకు సంప్రదించండి సర్క్యులేషన్ మేనేజర్ : **040-2756 1453, 99599 97013**

jagritiweekly.com facebook.com Jagriti Telugu Weekly youtube.com/@Jagrititv 3-4-228/4/1, Kachiguda, Hyderabad-027.

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Pvt. Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. and published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
**Editor : Dr. Goparaju Narayana Rao.**

**సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.**

జి.తుకారాం : సర్క్యులేషన్ మేనేజర్
**040-27561453 / 9959997013**

**సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)**

| | | |
|---|---|---|
| కె. దుర్గారెడ్డి : | అసోసియేట్ ఎడిటర్ | - |
| సబ్ ఎడిటర్ : | - | **9959991304** |

డిజైనర్ : చిగుళ్ల కుమార్, ఎడ్ల కృష్ణ

## చందాదారులకి గమనిక

చందాలను ఎవ్వరికి వ్యక్తిగతంగా చెల్లించవద్దు. మీ దగ్గరకు వచ్చే బల్క్ మెంబర్లకు (కార్యకర్తలకు) మాత్రమే చెల్లించి రసీదు తీసుకోగలరు. లేదా కింద ఇచ్చిన అకౌంట్ ద్వారా చెల్లించగలరు.

ఫోన్ పే, గూగుల్ పే నుండి చెల్లించడానికి జాగృతి అకౌంట్ **"To Bank / UPID"** ఆప్షన్ వాడండి.

**Link / QR Code** ద్వారా మీ చందా చెల్లించినప్పుడు **Remarks** దగ్గర కట్టించిన కార్యకర్త పేరు ఫోన్ నెం. తప్పకుండా రాయించండి.

విడి ప్రతి రూ.20

**5 సం॥ల చందా రూ.4000** **సంవత్సర చందా రూ.850**

**బ్యాంకు ఖాతా వివరాలు**

**A/c Name & No. Jagriti Prakashan Trust, 92001006140532 5, Axis Bank, Kothapet Branch.**
**IFSC : UTIB0002157, PAN : AAATJ3829L**


– సర్క్యులేషన్ మేనేజర్, జాగృతి

సమాజం చైతన్యవంతం కావడం ఒకటైతే, ఆ చైతన్యం సానుకూల పంథాలో సాగడం మరొకటి. చైతన్యం ఏనాడూ విధ్వంసం కోసం కాదు. దుందుడుకుతనాన్ని పెంచి పోషించడానికి అసలే కాదు. మరింత విజ్ఞతతో, వివేకంతో ముందడుగు వేయడానికి. చీకట్లోంచి వెలుగు వైపు నడవడమే చైతన్యం. చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ సీఎస్ రంగరాజన్ మీద ఫిబ్రవరి 7న జరిగిన భౌతికదాడి చాలా ప్రశ్నలకు తావిస్తున్నది. అది అత్యంత హేయమైనది, గర్హనీయమైది. మతిస్థిమితం తప్పిన కొందరి ఉన్మాద చర్య. మరో ఐదారు వారాలలో వచ్చే ఉగాది లోపులోనే 'సైన్యాన్ని, ధనాన్ని సమకూర్చా'లట. వాస్తవికంగా చూసినా, కాస్త బుర్రపెట్టి యోచించినా ఇదెంత పిచ్చిమాటో అర్థమవుతుంది. సైనిక నిర్మాణం వారాలలోనే జరిగిపోవాలా? అందుకు అవసరమైన ధనం ఒక ఆలయం ప్రధాన అర్చకుడు సమకూర్చాలా? ఇదేమి డిమాండ్? పైగా ఇది 'రామరాజ్యం సేన' పేరుతో వచ్చిన ఓ ఇరవైమంది పశుప్రాయుల కోరిక.

డాక్టర్ రంగరాజన్ విజ్ఞుడు. తలకు మాసిన ఆ కోరికను వెంటనే నిరాకరించారు. ఫలితమే ఆయన మీద దాడి. 'రామరాజ్యం సేన' పేరు పెట్టుకున్న సంస్థ నిజమైనదే అయితే, హిందూ ఆశయం కోసమే మనసా వాచా పని చేస్తున్నదే అయితే ఇలాంటి అకృత్యానికి పాల్పడుతుందా? దీని వెనుక ఇతర శక్తులు ఉన్నాయని నిస్సందేహంగా అనుమానించవచ్చు. ఆ దాడి పోకడే అందుకు నిదర్శనం. అర్చకుల ఇంటిలోకి చొరబడి ఆయన మీద దాడికి పాల్పడ్డారు దుండగులు. ఇది గూండాగిరీ కాక, హిందూధర్మ రక్షణ అవుతుందా? ఆ ఘనకార్యం ధర్మరక్షణలో భాగమని వాళ్లు వెర్రి భ్రమలో ఉంటే ఉండొచ్చు. అంతంత పెద్ద పెద్ద పేర్లు పెడితే పెట్టుకోవచ్చు. దానిని హిందూ సమాజం మాత్రం ఎప్పటికీ నమ్మదు. రంగరాజన్ తండ్రి సౌందర్రాజన్ వయోవృద్ధులు. ఆయన ఎక్కువ సమయం మంచం మీదే ఉండాలి. ఆ తండ్రి ఎదురుగానే తనయుడి మీద దాడి జరిగినట్టు అర్థమవుతున్నది. దాడి గురించి పోలీసులకు ఫిర్యాదు చేసినవారు కూడా ఆయనే. సేన నిర్మాణం, అందుకు ధనం డిమాండ్లను రంగరాజన్ నిరాకరించిన తరువాతనే దుండగులు దాడికి తెగబడ్డారని

**శాలివాహన 1946 శ్రీ క్రోధి మాఘ బహుళ పంచమి**

## లోపలి పేజీలలో...




ముఖపత్ర కథనం

**కేంద్ర బడ్జెట్ (2025-26)**
**వికసిత భారత్ లక్ష్యానికి దిక్సూచి**

6లో

ధారావాహిక నవల

**తూర్పు-పడమర**

– గన్నవరపు నరసింహమూర్తి

26లో






ప్రత్యేక వ్యాసం

**సురగంగ! భూ గంగ!! మహా కుంభమేళా!!!**

39లో

# జాగృతి

## సంపాదకీయం

సౌందర్‌రాజన్ తన ఫిర్యాదులో ఉటంకించారు. పైగా రంగరాజన్ అంతటివారికి పురాణాల మీద, పురాణపురుషుల మీద గూండాలు పరీక్ష కూడా నిర్వహించారు.

హిందూ సమాజానికీ, ఆధ్యాత్మిక తత్త్వానికీ ఆలంబన గుడి. ప్రభుత్వాల చేతులలో సర్వభ్రష్టమవుతున్న ఆ గుడులను రక్షించడానికి సౌందర్‌రాజన్, రంగరాజన్ చేసిన, చేస్తున్న సేవ నిరుపమానమైనవి. ఆ తండ్రీ తనయులు ఇద్దరూ అటు ఆర్ష వాఙ్మయంలోనే కాదు, ఇటు లౌకిక విద్యలలోను నిష్ణాతులే కూడా. అలాంటి వారు హిందూ సమాజానికి సంపద. మన ధర్మాన్ని ఇప్పటికీ పట్టి పీడిస్తున్న కొన్ని దురాచారాలను నివారించడానికి తన వంతు కృషి చేస్తున్న

# రంగరాజన్ మీద దాడి హేయం

సంస్కర్త డాక్టర్ రంగరాజన్. అందులో అంటరానితనం ఒకటి. ఈ దాడి గురించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో స్పందించినట్టే కనిపిస్తున్నది. దేవాదాయ మంత్రి కొండా సురేఖ రంగరాజన్‌ను పరామర్శించడం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫోన్‌లో పలకరించడం మంచి పరిణామాలే. చట్టం తన పని తాను చేసుకు పోతుంది. ఈ దాడికి నాయకత్వం వహించిన వీరరాఘవరెడ్డినీ, అతడి అనుచరులు కొందరినీ అరెస్టు చేశారు. ఇతడు తూర్పు గోదావరి నుంచి ఆ మూకతో తరలివచ్చాడు. ఈ బుద్ధి తక్కువ ముఠా తమ ఘన కార్యాన్ని చిత్రించి ఆ వీడియోను వైరల్ చేసింది కూడా.

నిజమే, హిందూ సమాజం మేల్కొంటున్నది. రాముడి పేరుతో వచ్చిన, వస్తున్న చైతన్యమది. అది ద్వేషం నుంచి వచ్చినది కాదు. ఎవరో ప్రేరేపిస్తే రగిలినదీ కాదు. అదంతా ధర్మం మీద భక్తి. రామరాజ్యం సేన పేరుతో దుండగీడుతనం ప్రదర్శించినవాళ్లు నేర్చుకోవలసినది ఆ ఉద్యమం నుంచే. ఇంతకీ ఇదొక చిన్న ముఠా కావచ్చు. అయినా అంత పెద్ద ఆ ఉద్యమం నుంచి పాఠం నేర్వాలి. అయోధ్య ఉద్యమం ఒక్క రోజుతో వచ్చినది కాదు. రాముడిని తిరిగి ఆయన జన్మభూమిలో ప్రతిష్ఠించడానికి హిందూ సమాజం మొత్తం చైతన్యవంతమై కదలడం ఆరంభించినది 1980 దశకంలోనే. 1992లో అయోధ్యలో వివాదాస్పద కట్టడం కూలింది. దేశంలో ఎన్నో చోట్ల ఘర్షణలు జరిగాయి. కానీ ఒక్కచోట అయినా మరో మసీదు ఏదీ కూలినట్టు ఎవరూ ఆరోపించలేదు. హిందూ సమాజం తనదైన సహనంతో, సంయమనంతో తమ కలను ఈడేర్చుకుంది. అందుకే రామ జన్మభూమి ఉద్యమానికి అంత విలువ. హిందూ జీవన మౌలిక ధర్మాన్ని అనుసరిస్తూ సాగిన ఉద్యమం అది. కానీ హిందువులు ప్రతిఘటించవలసిన చోట సత్తా కూడా చూపారు. అది సాటి హిందువుల మీద కాదు. నిరంతరం హిందూ ధర్మాన్ని అవమానించే వారి మీద, కక్ష కట్టిన ఉన్మాదశక్తుల మీదే ప్రతాపం చూపారు. హిందూ సమాజానిది ఎప్పుడైనా ధర్మాగ్రహం మాత్రమే. రామ జన్మభూమి ఉద్యమాన్నీ, ఆ అంశం మీద సుప్రీంకోర్టు తీర్పునీ, ఆలయ నిర్మాణాన్నీ యథేచ్ఛగా విమర్శించిన హిందువులు అనేకమంది. వారెవరి మీద హిందూ సమాజం కక్ష కట్టలేదు. కానీ ఇదేమిటి? హిందూ ధర్మరక్షణకు కంకణం కట్టుకున్న వ్యక్తి మీద, రామరాజ్యం సేన పేరుతో దాడి ఏమిటి? రామరాజ్యం అంటే వీళ్లకి అర్థమైంది ఏమిటి? అవాంఛనీయ కోరికలతో సాటి హిందువు మీద, అది కూడా అర్చక స్వామి మీద దాడి చేయడమా? తెలిసి కావచ్చు, తెలియక కావచ్చు. ఇలాంటి అవాంఛనీయ శక్తులు హిందూధర్మం, రామరాజ్యం పేర్లతో అరాచకాలకు పాల్పడితే హిందువు మౌనం వహించడం సరికాదు. వీళ్ల బుర్రలలో నిండిన విషాన్ని తొలగించాలి. వెనుక ఎవరి హస్తం ఉందో వెతకాలి. హిందువులుగా అమ్ముడుపోయి, రామరాజ్యం పేరుతో, సాటి హిందువుల మీద గూండాగిరీ చెలాయించాలని చూసేవారి పట్ల అప్రమత్తంగా ఉండాలి. ★

**17 ఫిబ్రవరి 2025, సోమవారం** | **అసతో మా సద్గమయ తమసో మా జ్యోతిర్గమయ మృత్యోర్మా అమృతంగమయ – బృహదారణ్యకోపనిషత్**




40లో

కథ


**వినిపించే రాగాలు**

– కె.కె.భాగ్యశ్రీ





| | | |
|---|---|---|
| రేషన్ పరేషాన్..! (తెలంగాణ) | - | 14 |
| దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు కేంద్రం ఆమోదం (ఆంధ్రప్రదేశ్) | - | 16 |
| అమెరికా అప్పగింతలు.. షరా మామూలే... (అంతర్జాతీయం) | - | 20 |
| జాతి వ్యతిరేకికి 'ఛీ'త్కారం! | - | 23 |
| అవయవ దానంలోనూ అతివలే ముందంజ (మహిళ) | - | 28 |
| అమ్మ భాషకు ఆదరణ ఎంత? (ప్రత్యేక వ్యాసం) | - | 30 |
| కోల్‌కతాలో సరస్వతీ పూజ రగడ | - | 33 |
| మహాత్మా గాంధీ ఆదర్శాలకు ప్రతిబింబం ప్రధాని మోదీ | - | 34 |
| మహిళా క్రికెట్ 'యువరాణి' త్రిష! (క్రీడ) | - | 43 |
| అందరి కోసం ఒక్కడు 'తండేల్' (సినిమా) | - | 50 |



రూ. 50.65 లక్షల కోట్ల అంచనాలతో 2025-2026 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ భారీ బడ్జెట్ సమర్పించారు. 2047 నాటికి వికసిత్ భారత్ సాధనే లక్ష్యంగా ఆర్థికవ్యవస్థలో 'సామాజిక న్యాయం', 'సమ్మిళితాభివృద్ధి' దిశగా ప్రవేశపెట్టిన బడ్జెట్ ఇది. ప్రపంచ అనిశ్చితి నేపథ్యంలో, నెమ్మదించిన ఆర్థికవ్యవస్థలో పునరుత్తేజం తేవటానికి అనేక ప్రతిపాదనలు బడ్జెట్‌లో కనిపిస్తాయి. భారత ఆర్థికవ్యవస్థను ప్రపంచ ఆర్థికవ్యవస్థల స్థాయికి చేర్చడానికి సమ్మిళిత సమగ్రాభివృద్ధిపై బడ్జెట్ దృష్టి పెట్టింది. ప్రధానంగా నాలుగు వర్గాల-పేదలు, మహిళలు, అన్నదాతలు, యువత-సంక్షేమంపై ఇది దృష్టి కేంద్రీకరించింది. వీరు పురోగమిస్తేనే దేశం పురోగమిస్తోంది. ప్రపంచ ఆర్థికవ్యవస్థలో 10వ స్థానంలో ఉన్న ఆర్థికవ్యవస్థ 10 ఏళ్లలో 5వ స్థానానికి చేరుకునేందుకు కృషి జరిగిందని నిర్మలా సీతారామన్ గుర్తు చేశారు.

# కేంద్ర బడ్జెట్ (2025-
# వికసిత భారత్

సామాజిక స్థితితో సంబంధం లేకుండా అందరికీ సమాన అవకాశాలూ, వనరులూ అందాయనీ, వనరుల కేటాయింపు కంటే ఎక్కువగా ఫలితాల సాధనపై దృష్టి పెట్టడం వల్లన ఈ 10 ఏళ్లలో 25 కోట్ల మందికి పేదరికం నుండి విముక్తి లభించిందనీ విత్తమంత్రి చెప్పారు.

రక్షణ రంగానికి సముచిత కేటాయింపులు, రైతులకు 6 పథకాలు, దీర్ఘకాలిక వ్యాధులకు వినియోగించే కొన్ని ఔషధాలపై సుంకాల మినహాయింపు, కొత్తగా 75 వేల మెడికల్ సీట్లు, కిసాన్ క్రెడిట్ కార్డ్స్, విద్యారంగంలో కృత్రిమ మేధ వినియోగం, బీమా రంగంలో విదేశీ పెట్టుబడుల పరిమితి పెంపు, వృద్ధులకు వచ్చే బాంక్ వడ్డీపై పన్ను మినహాయింపు, బ్యాటరీల ప్రోత్సాహం వంటి కీలక ప్రతిపాదనలు బడ్జెట్‌లో చేశారు. జీడీపీలో4.4 శాతానికి ఆర్థిక లోటు పరిమితం అవుతుందని అంచనా వేశారు.

సాంకేతిక విజ్ఞాన ఆధారిత ఆర్థికవ్యవస్థను నిర్మించడమే బడ్జెట్ లక్ష్యమని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఈ లక్ష్య సాధనకు ప్రజా భాగస్వామ్యం (జన్ భాగిదారి) సబ్ కా సాత్ సబ్ కా ప్రయాస్ (అందరితో కలిసి అందరి కృషి) సబ్ కా వికాస్ (అందరి వికాసం) అవసరాన్ని గుర్తించారు. పౌరులకు విస్తృత అవకాశాలు కల్పించడం, మెరుగైన ఉపాధి అవకాశాలు, వృద్ధిరేటు పెరుగుదల స్థిరమైన సూక్ష్మ ఆర్థికవ్యవస్థ బలోపేతం ద్వారా బడ్జెట్ లక్ష్యాల సాధనకు కేటాయింపులు చేశారు.

దీర్ఘకాలిక లక్ష్యాలైన ఆర్థిక సంఘటితత్త్వం ఉపాధి కల్పన వృద్ధి రేటుకు ఊతమిచ్చేందుకు వీలుగా డిమాండును పెంచేందుకు భిన్నమైన నిర్ణయాలు ప్రకటించారు.

### ఆర్థిక వృద్ధిని ప్రభావితం చేసే చర్యలు

బడ్జెట్‌ను స్థూలంగా పరిశీలిస్తే అంతర్జాతీయ పరిణామాలను తట్టుకొని మన ఆర్థికవ్యవస్థ నిలబడేలా, మధ్య తరగతి ప్రజల కొనుగోలు శక్తి పెంచే విధంగా ప్రతిపాదనలు చేసింది. ఇంకా, నూతన ఆవిష్కరణలతో అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడే విధంగా, గ్రామీణ వ్యవసాయదారులకు మేలు చేస్తూ గ్రామీణ ఆర్థికవ్యవస్థ పరిపుష్టికి, స్వావలంబనకు దోహదపడే ప్రతిపాదనలు కూడా చేసింది. ఉన్నంతలో ఈ బడ్జెట్ వ్యవసాయరంగానికి భరోసానిచ్చిందనే చెప్పాలి. గత 4ఏళ్లలో కనిష్ఠ స్థాయికి స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) 6.4 శాతం వృద్ధి రేటు మాత్రమే సాధిస్తుందని ఆర్థిక సర్వే అంచనా వేసింది. కానీ వాస్తవ పరిస్థితులు దానికి భిన్నంగా ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థలు మందగించాయి. దీనికి తోడు భౌగోళిక రాజకీయ అనిశ్చితి ఉన్నది. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, ప్రజల వినియోగస్థాయి పడిపోవడం, నిరుద్యోగిత వీటికి అదనం. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి విలువ క్షీణత వల్ల మన ఆర్థికవ్యవస్థ వృద్ధి రేటుపై ప్రభావం పడింది. జీడీపీ అంచనా కుదించి నందున ఆర్థికవృద్ధిని ప్రభావితం చేసే విధానాలకు ఈ బడ్జెట్ ప్రాధాన్యమిచ్చింది.

### వినియోగరంగానికి పెద్దపీట

మౌలిక సదుపాయాల కల్పన, ఉద్యోగాల కల్పన, వ్యాపార సౌలభ్యత పెంచడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకొని ఆర్థికవ్యవస్థను పునరుజ్జీవింప చేస్తుందని పన్నుల సంస్కరణలు, ప్రోత్సాహకాలు ఆర్థిక అభివృద్ధికి కీలకంగా ఉన్నందున వాటిలో సంస్కరణలు ఉంటాయని మంత్రి స్పష్టం చేశారు. జీడీపీ పెరగాలంటే ప్రజల వినియోగం పెరగాలి. ప్రజల వినియోగం పెరగాలంటే చేతుల్లో డబ్బు ఉండాలి. గత ఏడాది పట్టణ ప్రాంత వినియోగం తగ్గడం వల్ల దాని ప్రభావం జీడీపీపై పడింది. పట్టణ ప్రాంత వినియోగాన్ని పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం

# -2026) లక్ష్యానికి దిక్సూచి

బడ్జెట్‌లో చర్యలు చేపట్టింది.

**జనరంజక పథకాలు లేవు**

బడ్జెట్‌లో జనరంజక నిర్ణయాలు పథకాలు ప్రకటించలేదు. ద్రవ్యలోటు తగ్గింపునకు ప్రాధాన్య మిచ్చారు. మౌలిక వసతుల కల్పనకు 2024లో రూ. 11.11 లక్షల కోట్లు కేటాయించగా, 2025-2026 బడ్జెట్‌లో రూ.10.18 కోట్లు మాత్రమే కేటాయించారు. దాదాపు రూ.93 వేల కోట్లు ఖర్చు కాలేదు. లోకసభ ఎన్నికల వల్ల ఆ నిధులు మిగిలిపోయాయి.

**వృద్ధి-ఉపాధి కల్పన**

సమ్మిళిత వృద్ధే లక్ష్యంగా ఉద్యోగాల సృష్టికి ప్రాధాన్యం ఇచ్చారు. గృహ నిర్మాణం, పర్యాటకం, పునరుత్పాదక ఇంధన వనరులకు ప్రోత్సాహకాలు ప్రకటించారు. బడ్జెట్‌లో మహిళలు యువత స్వయంసహాయ బృందాల మహిళల సాధికారత సాధనకు కేటాయింపులు ఉన్నాయి. పరిశోధనలకు అవిష్కరణలకు అధిక నిధులు కేటాయించడం చారిత్రాత్మక నిర్ణయమని ఆర్థికవేత్తలు హర్షం వ్యక్తం చేశారు.

**విద్య వైద్య రంగాలకు పెద్దపీట**

వైద్య, విద్యా రంగాలలో నెలకొన్న సమస్యలను నివారించడానికి బడ్జెట్‌లో నిధులు కేటాయించారు. వైద్యానికి చెందిన మందుల పరికరాలు, ఔషధ పరిశ్రమకు ఇస్తున్న పన్ను మినహాయింపు పరిశోధనను ప్రోత్సహించడం, నానో యూరియా విజయవంతం కావడం వల్ల నానో డీఏపీ వినియోగాన్ని ప్రోత్సాహిస్తారు.

**ఆరోగ్యం**

మాతా శిశు సంరక్షణ కోసం ఉన్న పథకాలను ఒక సమీకృత కార్యక్రమం కిందికి తీసుకురావడం, మెరుగైన పోషకాహార పంపిణీ, ఆశా వర్కర్స్, అంగన్ వాడీ కార్యకర్తలు, సహాయకులను ఆయుష్మాన్ భారత్ కింద ఆరోగ్య బీమా కల్పన చర్యలు, జనాభాలో సగభాగం మహిళల ఆరోగ్య పరిరక్షణకు ఆర్థిక సాధికారతకు ఉపకరిస్తుంది. దేశవ్యాప్తంగా రాబోయే రోజుల్లో అన్ని జిల్లా కేంద్రాల్లో డేకేర్ క్యాన్సర్ సెంటర్ల ఏర్పాటు ప్రతిపాదన అభినందనీయం.

**విద్యారంగం**

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి ప్రపంచంలో భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా నిలపాలంటే, విద్య, వైద్యరంగాల్లో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పాలంటే ఆ రంగాలకు ఎక్కువ నిధులు కేటాయించాలి. జాతీయ విద్యా విధానం (NEP) 2020 ప్రకారం దేశ జీడీపీలో కనీసం 6% కేటాయించాలి. కానీ దశాబ్దకాలంగా 4.1 శాతం మాత్రమే కేటాయింపులు జరిగాయి. క్షేత్ర స్థాయిలో నూతన ఆవిష్కరణలు ప్రోత్సహించడానికి ఈ బడ్జెట్‌లో రాబోయే 5 ఏళ్లలో ప్రభుత్వ పాఠశాలల్లో 50 వేల అటల్ టింకరింగ్ ప్రయోగశాలలు ఏర్పాటుకు ప్రతిపాదించడం హర్షణీయం. వచ్చే ఐదేళ్లలో అన్ని ప్రభుత్వ మాధ్యమిక, ప్రాథమిక పాఠశాలలకు బ్రాడ్ బాండ్ కనెక్షన్ ఇచ్చి నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యారంగానికి చేరువ చేయాలని కూడా ప్రతిపాదించారు.

ఐఐటీ, ఐఐఎస్ అభ్యసించే విద్యార్థులకు జ్ఞాన భారత మిషన్ ఏర్పాటు ద్వారా రూ.10వేల కోట్ల ఉపకార వేతనాలు ఇవ్వడం వల్ల ఉన్నత విద్యను ప్రోత్సహించే చర్యగా పేర్కొనవచ్చు.




**వ్యవసాయం-అనుబంధ రంగాలు**

వ్యవసాయరంగం సహకార రంగానికి ప్రాధాన్యత ఇచ్చారు. వ్యవసాయ ఆధారిత ఆర్థికవ్యవస్థ అభివృద్ధికి వ్యవసాయ అనుబంధ రంగాలకు గత ఏడాదితో పోలిస్తే కేటాయింపులు పెరిగాయి. చేపల ఉత్పత్తి, పాల ఉత్పాదకత, ఆహార శుద్ధి పరిశ్రమలు, వ్యవసాయరంగాన్ని అభివృద్ధి చేసే ప్రైవేట్, పబ్లిక్ పెట్టుబడుల ఆహ్వానం, నూనె గింజల ఉత్పత్తి-ఉత్పాదకత పెంచడం, వంటనూనెల్లో ఆత్మ నిర్భరత సాధనకు వ్యూహాల రూప కల్పన వేరుశనగ, నువ్వులు, ఆవాలు, సోయా, సన్ ఫ్లవర్ పంటలను ప్రోత్సహించే చర్యలు ఉన్నాయి.

వ్యవసాయరంగాన్ని ప్రోత్సహించడానికి పప్పుధాన్యాల పంటలపై ప్రత్యేక దృష్టి, ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన వాణిజ్య పంట ప్రత్తి కోసం ప్రత్యేక బోర్డ్ ఏర్పాటు, తెలంగాణలో పసుపు బోర్డు ఏర్పాటు చర్యలు వ్యవసాయరంగ అభివృద్ధికి దోహదపడతాయి. రైతాంగం ఉపయోగించే వ్యవసాయ పరికరాలపై జీఎస్టీ తగ్గించి రాయితీలు ఇస్తే రైతాంగానికి మరింత మేలు చేకూరుతుంది.

**జీన్ బ్యాంకుల ఏర్పాటు**

బ్యాంకుల ఏర్పాటు ద్వారా విత్తనాల కొరతను అధిగమించడం, ఆహార సమస్యను పరిష్కరించడం,



# గిరిజన సాధికారతకు..

2025-26 బడ్జెట్‌లో గిరిజన సంక్షేమానికి ఇచ్చిన మద్దతు చరిత్రాత్మక మైనది. ఇందుకు మోదీ, నిర్మలా సీతారామన్‌కు గిరిజనుల పక్షాన ధన్యవాదాలు. దేశ చరిత్రలో గిరిజనాభివృద్ధికి ఇంత మొత్తం కేటాయించడం ఇప్పుడే జరిగింది.

గిరిజన సంక్షేమానికి కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం మొదటి నుంచి కట్టుబడి ఉంది. 2014-15లో రూ.4,497.96 కోట్లు కేటాయింపులు జరిగాయి. 2025-26లో రూ.14,925.81 కోట్లకు, అంటే 231.83% పెంచారు. భారతదేశంలో 10.45 కోట్లకు పైగా గిరిజనులు (ST) నివసిస్తున్నారు. అంటే దేశ జనాభాలో 8.6%. ఇది గుర్తించి కేంద్ర బడ్జెట్ 2025-26లో గిరిజన సంక్షేమానికి విశేష ప్రాధాన్యం ఇచ్చింది.

2024-25లో రూ.10,237.33 కోట్లు ఉన్న గిరిజన సంక్షేమ బడ్జెట్, 2025-26లో రూ.14,925.81 కోట్లకు పెరిగింది అంటే 45.79% పెరిగింది. ప్రధానమంత్రి ఆది ఆదర్శ గ్రామ యోజన (PMAAGY)ను ధర్తి ఆబా జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ (DAJGUA)లో విలీనం చేసి, 5 ఏళ్ల కాలానికి రూ. 80,000 కోట్ల నిధులు కేటాయించారు.

గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ బడ్జెట్ 2023-24లో రూ.7,511.64 కోట్ల ఉండగా, అది 2024-25లో రూ.10,237.33 కోట్లకు, 2025-26లో రూ.14,925.81 కోట్లకు పెరిగింది.

2014-15లో రూ.4,497.96 కోట్లుగా ఉన్న గిరిజన సంక్షేమ బడ్జెట్, 2021-22 నాటికి రూ. 7,411 కోట్లకు చేరింది. ప్రస్తుతానికి ఇది 231.83% పెరిగి, గిరిజన అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేస్తున్నది.

**ప్రధాన కేటాయింపులు**

ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూళ్లు (EMRS): రూ.7,088.60 కోట్లు - గత ఏడాది రూ.4,748 కోట్ల కంటే రెండింతలు ఎక్కువ.

ప్రధాన మంత్రి జన జాతీయ వికాస్ మిషన్: రూ.152.32 కోట్ల నుండి రూ.380.40 కోట్లకు పెంచారు. ఇది గిరిజనుల ఆదాయ వృద్ధికి సహాయపడేదే.

ప్రధానమంత్రి ఆది ఆదర్శ గ్రామ యోజన (PMAAGY) కేటాయింపులు 163% పెరిగి రూ.335.97 కోట్లకు చేరాయి.

ప్రధానమంత్రి జనజాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ (PM-JANMAN) కింద బహుళ ప్రయోజన కేంద్రాలు (MPC)కు రూ.150 కోట్ల నుండి రూ.300 కోట్లకు బడ్జెట్ కేటాయింపులు పెంచారు.

PM-JANMAN విజయాన్ని ఆధారంగా చేసుకుని, DAJGUA ద్వారా 63,843 గ్రామాల్లో మౌలిక వసతుల మెరుగుదల కోసం 5 ఏళ్లకు రూ.79,156 కోట్ల భారీ ప్రణాళిక అమలు కానుంది. ఇందులో కేంద్రం రూ.56,333 కోట్లు, రాష్ట్రాలు రూ.22,823 కోట్లు భరించనున్నాయి.

ఈ కార్యక్రమం 17 మంత్రిత్వ శాఖలు, 25 ప్రత్యేక చర్యలతో గిరిజనుల విద్య, ఆరోగ్యం, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో సమగ్ర ప్రగతికి దోహదపడనుంది.

DAJGUA కింద గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ కేటాయింపు రూ. 500 కోట్ల నుండి రూ.2,000 కోట్లకు (నాలుగు రెట్లు) పెరిగింది, ఇది గ్రామ స్థాయిలో గిరిజన అభివృద్ధికి ప్రభుత్వ ప్రత్యేక శ్రద్ధను సూచిస్తుంది. ★



**గుగులోతు వెంకన్న నాయక్**
జాతీయ అధ్యక్షులు,
అఖిల భారత గిరిజన సమాఖ్య

ఆహార భద్రతకు అధిక దిగుబడి ఇచ్చే వంగడాలను ఉత్పత్తి చేయడం, వాతావరణ పరిస్థితులను తట్టుకొనే సస్యరక్షణ చర్యలు, పప్పు ధాన్యాల దిగుబడులు పెంచటానికి రూ. 1000 కోట్లతో ప్రణాళికలు చేపడతారు.

**పంటల బీమా మార్కెటింగ్**

అధిక దిగుబడులు ఇచ్చే ఆధునిక సాగు పద్ధతుల వినియోగం, మార్కెట్ అనుసంధానం, పంటల బీమా, మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధులు వంటి పథకాలతో పాడి రైతులను ఆదుకునే చర్యలు వారికి లాభం చేకూరుస్తాయి.

కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా అందించే రుణ పరిమితి 3 లక్షల నుంచి 5 లక్షలకు పెంచారు. దీనివల్ల రైతుల రుణభారం తగ్గుతుంది. ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజనను దేశంలో 100 వెనుకబడిన జిల్లాల్లో అమలు చేస్తారు. కొత్త పథకం కింద దేశంలో 1.7 కోట్ల మంది రైతులు ప్రయోజనం పొందుతారు. కౌలుదారులకు కిసాన్ క్రెడిట్ కార్డ్స్ ద్వారా రుణ సౌకర్యం కల్పించనున్నట్లు బడ్జెట్‌లో పేర్కొన్నారు దీనివల్ల 7.7 కోట్ల మంది కౌలు రైతులు లబ్ధి పొందుతారు.

11.8 కోట్ల మందికి పీఎం సమ్మాన్ యోజన కింద ఆర్థిక సాయాన్ని ప్రతిపాదించారు. దీనితో 38 లక్షల మంది రైతులు లబ్ధి పొందుతారు. గ్రామీణ ప్రాంతాలలో ఔత్సాహిక యువతను వ్యవసాయ స్టార్టప్‌ల వైపు మొగ్గు చూపేటట్టు చేయడానికి సహకార వ్యవసాయాభివృద్ధి నిధి ఏర్పాటు చేస్తారు. దీనితో గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతాయి.

నూతన సాంకేతిక నైపుణ్యంతో కూడిన సేంద్రియ వ్యవసాయ విధానాన్ని అమలు చేయడం, వ్యవసాయాధారిత పరిశ్రమలు ఆహార శుద్ధి పరిశ్రమల స్థాపన, కిసాన్ డ్రోన్స్ ఏర్పాటు, రైతులకు ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యంతో డిజిటల్ హై టెక్ సేవలను అందించడం, సస్యరక్షణ పిచికారి సేవలు, భూదస్త్రాల డిజిటలీకరణ, ఆధునీకరణ, స్పెషల్ డేటా అభివృద్ధి చేయడం, భారతదేశంలో జియో మిషన్ ప్రారంభించడం వంటి ప్రతిపాదనలు గ్రామీణ వ్యవసాయ ఆర్థికవ్యవస్థ అభివృద్ధికి దిక్సూచిగా నిలిచే చర్యలు. అయితే బిందు సేద్యం ఆపరేషన్ గ్రీన్ పథకం కోసం కేటాయించిన నిధులు నిరాశాజనకంగానే ఉన్నాయి. పంటలకు సాగునీటి పొదుపు 'సూక్ష్మ సేద్యం పథకానికి బిందు తుంపర్ల పరికరాలపై రైతులకు రాయితీలు లేవు. ఎరువుల సబ్సిడీపై కోత విధించారు.

ఆహారపంటలకు పంట శుద్ధి నిల్వ సదుపాయాలకు ఆశించిన మేరకు ప్రోత్సాహం ఇవ్వలేదు. ఇప్పటి వరకు 19 పంటలనే గుర్తించారు. జాతీయ ఎలక్ట్రానిక్ వ్యవసాయ మార్కెట్ (ఈనామ్)1000 కొత్త మార్కెట్లను ఆన్‌లైన్ వేదిక లోకి తీసుకువచ్చే దిశగా చర్యలు లేకపోవడం వ్యవసాయోత్పత్తులకు మద్దతు ధరలు లభించని స్థితి రైతాంగాన్ని నిరాశకు గురిచేయవచ్చు.

**యువత సాధికారిత- సాంఘిక సంక్షేమం**

ఇది అన్ని రంగాలలో అర్హులకు అవకాశాల కల్పన, ఉద్యోగాల కల్పన, నైపుణ్యం మెరుగుపరిచే దిశగా అడుగులు వేసిన బడ్జెట్ అని చెప్పవచ్చు. యువతలో ఉన్న సామర్థ్యాన్ని వెలికితీయడం కోసం మేక్ ఫర్ ఇండియా, మేక్ ఫర్ ది వరల్డ్ తయారీకి అవసరమైన నైపుణ్యాలతో యువతను సన్నద్ధం చేయడం, గ్లోబల్ నిపుణుల భాగస్వామ్యంతో 5 నేషనల్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రాల ఏర్పాటుతో ప్రపంచ స్థాయిలో ప్రతిభా పాటవాల వికాసానికి బడ్జెట్ చేయూతనిస్తుంది.

**రైల్వేలకు...**

మౌలిక సదుపాయాల కల్పన, రైల్వేల అభివృద్ధికి రూ. 2.65 లక్షల కోట్లతో కొత్త రైల్వేల నిర్మాణం, మౌలిక వసతుల అభివృద్ధి, సరుకు, ప్రయాణికుల రవాణా సౌకర్యాలను చేపట్టి, మెరుగుపరుస్తారు. మెట్రో, నమోభారత్ రైళ్లను పెద్ద నగరాలకు విస్తరించడం, వందే భారత్ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా స్థాయిని పెంచడం వల్ల ప్రయాణికులకు మంచి సేవలు అందుబాటులోకి వస్తాయి.

రాష్ట్రాలకు వడ్డీ లేని రుణాల పథకం ప్రకారం 50 ఏళ్ల పాటు వడ్డీ లేని రుణం అందిస్తారు. ఈ నిర్ణయం రాష్ట్ర ఆర్థిక స్థితి మెరుగుపరిచేదే. పీఎం

ఆవాస యోజనకు రూ. 80వేల కోట్లు కేటయించడం ఆర్థికవ్యవస్థలో ఉత్పాదక ఆస్తుల కల్పనకు ఊతం ఇస్తుంది. బడ్జెట్ సుస్థిర సమ్మిళిత అభివృద్ధికి స్థిరమైన స్థూల ఆర్థిక వాతావరణం సృష్టించి శీఘ్రతర ఆర్థికాభివృద్ధితో ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తి ఉత్పాదకత ఉపాధి ఆదాయ సృష్టికి దోహద పడుతుంది.

పెట్రోల్, డీజిల్ వల్ల వెలువడే కాలుష్య కట్టడే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం భవిష్యత్తు చోదక శక్తిగా విద్యుత్తును ఎన్నుకుంది. ఎలక్ట్రానిక్ వాహనాల తయారీని విస్తృత పరిచింది. భారత రవాణా వ్యవస్థను ఎలక్ట్రానిక్ ఆధారిత వ్యవస్థగా మార్చడానికి అత్యధిక ప్రాధాన్యం ఇచ్చారు. అయితే విద్యుత్తు ఉత్పత్తిలో ఎదురవుతున్న సమస్యలను అధిగమించ దానికి ప్రత్యామ్నాయ సోలార్ విద్యుత్తు ఉత్పత్తులపై బడ్జెట్‌లో ప్రస్తావన లేదు.

రాష్ట్రాల భాగస్వామ్యంతో గ్రామీణ సమృద్ధి పురోగమన కార్యక్రమం ద్వారా అక్కడ ఉపాధి అవకాశాలు కల్పించి వలసలను నివారిస్తారు. దారిద్ర్య రహిత భారతాన్ని సృష్టించడానికి గ్రామాలను నిర్మించేందుకు ఆర్థికమంత్రి ప్రకటించిన గ్రామీణా భివృద్ధి పథకం ఆ లక్ష్యం సాధిస్తుంది. ప్రధానమంత్రి గ్రామ్ యోజన పథకానికి రూ.19 వేల కోట్ల కేటాయించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ పథకానికి రూ. 54,832 కోట్లు కేటాయించారు. వాస్తవంగా ఖర్చు చేసింది 32, 426.33 కోట్లు మాత్రమే.

**సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమలు**

దేశీయ ఉత్పత్తి రంగాల్లో 38 శాతం ఉత్పత్తి సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల నుంచే వస్తుంది. విదేశీ ఎగుమతుల్లో వీటి వాటా గణనీయం. ఈ రంగాన్ని ప్రోత్సహించడానికి వీటికి ఉన్న రుణ పరిమితి రూ.5 కోట్ల నుండి రూ.10 కోట్లకు పెంచారు. తాజా బడ్జెట్‌లో స్టార్టప్‌లకు ఉన్న రుణ పరిమితి రూ.10 కోట్ల నుండి రూ.20 కోట్లకు పెంచారు. బొమ్మల తయారీకి ప్రత్యేక పథకం ప్రకటించారు. సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమలు అభివృద్ధి చెందితే యువతకు ఉపాధి అవకాశాలు కలుగు తాయి. ఆర్థికవ్యవస్థలో ఉత్పత్తి ఉత్పాదకత పెరిగి ఆదాయాల సృష్టి జరిగి కొనుగోలు శక్తి, జీవన ప్రమాణాలు పెరిగి అభివృద్ధికి దోహదం చేస్తుంది.

ఈ బడ్జెట్‌లో సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమలకు వాటి వ్యాపారాన్ని కొనసాగించడానికి ఉన్న నిబంధనలను సరళీకరించడం ద్వారా ఈ రంగానికి మంచి ప్రోత్సాహాలు అందించారు. ఈ రంగం అభివృద్ధి చెందితే మధ్యతరగతి ప్రజలకి లాభాలు చేకూరుస్తుంది. వృద్ధి ఫలాలు అసంఘటి తరంగాలకు అందించే ఏర్పాటు బడ్జెట్‌లో చోటు చేసుకుంది. వృద్ధి వ్యూహం తీరు మారింది

స్టార్టప్ పరిశోధనలు ఆవిష్కరణలు పెంచేందుకు వీలుగా పబ్లిక్ ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహించాలని బడ్జెట్‌లో నిర్ణయం తీసుకొని 50 యేళ్ల పాటు వడ్డీ లేని రుణాలు అందించేందుకు రూ. లక్ష కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయడం వల్ల పరిశోధన అభివృద్ధి వేగవంతమై ఆర్థికాభివృద్ధి జరుగుతుంది.

దీర్ఘకాలిక దృష్టితో రూపొందించిన బడ్జెట్ గుణాత్మక మార్పులతో భారత్ 2047 నాటికి వికసిత భారత్ లక్ష్య సాధన దిశగా శీఘ్రతర వృద్ధితో అభివృద్ధి చెందిన దేశంగా ఎదిగి అన్ని రంగాలలో గణనీయమైన అభివృద్ధి సాధించి ప్రపంచంలో మూడో పెద్ద ఆర్థికశక్తిగా ఎదుగుతుందని ఆశిద్దాం. ★




**నేదునూరి కనకయ్య**

అధ్యక్షులు, తెలంగాణ ఎకనామిక్ ఫోరం,

కరీంనగర్, 9440245771


# మహిళా శిశు సంక్షేమం




మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖకు బడ్జెట్‌లో 2024-25 ఆర్థిక సంవత్సరం రూ. 23,182.98 కోట్లు ఇవ్వగా, 2025-2026 బడ్జెట్‌లో రూ.26,889.69 కోట్లు కేటాయించారు. సక్షమ్ అంగన్‌వాడి పోషణ్ 2.0 కింద అత్యధికంగా రూ. 21,960 ఖర్చు చేస్తారు. పౌష్టికార లోపాన్ని అధిగమించి చిన్నారుల సంరక్షణ బలోపేతం చేసేందుకు నిధులు వినియోగిస్తారు.

**పిల్లలకు పౌష్టికాహారం**

8 కోట్ల మంది పిల్లలకు పౌష్టికాహారం అందించడానికి, కోటి మంది గర్భిణులకు, బాలింతలకు 20 లక్షల మంది కిశోరప్రాయ బాలికలకు ఈ పథకం కింద ప్రయోజనం లభిస్తుంది. పోషకాహార పరంగా వెనుకబడిన ప్రాంతాల్లో సహాయ పడుతుంది. ప్రధానమంత్రి జన జాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ కింద రూ.120 కోట్లు కార్పస్ నిధిగా కేటాయించారు.

**మిషన్ వాత్సల్య**

వాత్సల్య మిషన్‌కు రూ. 1500 కోట్లు కేటాయించారు. అనాథ పిల్లలకు సురక్షిత వాతావరణం కల్పించి వీరికి కుటుంబ ఆధారిత రక్షణ కల్పించడం, దత్తతను ప్రోత్సహించడం ఇందులో ఉన్నాయి.

**మహిళా సాధికారిత-మిషన్ శక్తి**

మిషన్ శక్తి కింద మహిళా సాధికారిక సాధనకు రూ. 3,150 కోట్లకు కేటాయింపులు పెంచారు. వన్ స్టాప్ కేంద్రాలు, నారి అదాలత్‌లు, మహిళా సహాయ వాణులు, మహిళా పోలీసు వాలంటీర్లకు రూ. 628 కోట్లు కేటాయించారు. నిర్భయ నిధికి రూ. 30 కోట్లు కేటాయించి మహిళల హక్కులకు భద్రతకు భరోసా ఇవ్వడం హర్షణీయం.



దేశంలో తొలిసారిగా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన మహిళలకు రుణ పథకాన్ని ప్రవేశపెట్టారు. ఈ పథకం ద్వారా దేశంలోని 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ మహిళలు వ్యాపారవేత్తలుగా పారిశ్రామిక వేత్తలుగా ఎదిగే అవకాశం ఉంటుంది. రూ. 2 కోట్ల చొప్పున రుణాలను మంజూరు చేస్తారు. వీరి వ్యాపారాలకు కేంద్ర ప్రభుత్వమే ఆర్థికంగా భరోసానిస్తుంది.



# కేంద్ర బడ్జెట్
# అభివృద్ధి, సంక్షేమాల సమాగమం



- 2025-26 బడ్జెట్ పేదలు యువత రైతులు మహిళలు పురోభివృద్ధి లక్ష్యంగా మధ్యతరగతి వర్గాలకు వరాలు అందించింది.
- వికసిత భారత్ దిశగా సంస్కరణలు కొనసాగిస్తూ సంక్షేమానికి పెద్దపీట వేసింది.
- వ్యవసాయ, పారిశ్రామిక, సేవారంగాల్లో వృధి, అభివృధి వ్యూహాలతో స్థూల ఆర్థికవ్యవస్థ మెరుగుపరిచే దిశగా ఆర్థిక క్రమశిక్షణ, వృద్ధికి లెంకపెట్టిన బడ్జెట్‌గా చెప్పవచ్చు.
- స్థానిక సంస్థలకు నష్టం కలుగకుండా కస్టమ్స్ సుంకాల హేతుబద్ధీకరణకు బడ్జెట్ ప్రతిపాదనలు చేసింది.
- లెదర్ ఫుట్‌వేర్ పరిశ్రమలో 22 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించే అవకాశం ఈ బడ్జెట్ ద్వారా వచ్చింది.
- జాతీయ ఫుడ్ టెక్నాలజీ సంస్థ ద్వారా ఆహార శుద్ధి పరిశ్రమలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే ప్రతిపాదనలు ఉన్నాయి. యువత ఉద్యోగ కల్పన కేంద్రంగా ఎదుగుతారు.





- జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి రూ. 84 వేల కోట్ల కేటాయింపు సరిపోదన్న అభిప్రాయం ఉంది.
- నదుల అనుసంధానం కోసం బడ్జెట్‌లో రూ. 3500 కోట్లు కేటాయించారు. అందుకే నదుల అనుసందానం జాప్యం తప్పకపోవచ్చు.
- జలజీవన్ మిషన్ 2028 వరకు పొడిగించడం గ్రామీణ ప్రాంతాలకు తాగునీటి అవసరాలు తీరుతాయి.
- వచ్చే 3 ఏళ్లలో దేశంలోని అన్ని జిల్లాల్లో డే కేర్ క్యాన్సర్ సెంటర్లు ఏర్పాటు క్యాన్సర్ రోగులకు ఈ సెంటర్లు సంజీవనిగా మారనున్నాయి.
- అన్నదాత సంరక్షణ యోజన రైతు ఉత్పత్తి సంఘాలకు వడ్డీ రాయితీలను నిధులు భారీగా పెంచారు.
- లక్ష కోట్ల రూపాయలతో ఏర్పాటు చేస్తున్న అర్బన్ ఛాలెంజ్ ఫండ్ నగరాలను గ్రోత్ హబ్‌లుగా మారడానికి సహాయపడతాయి.
- ఉదాన్ పథకం మరో పదేళ్ల పొడిగించడంతో చిన్న మధ్య తరహా నగరాలకు విమాన రవాణా సౌకర్యం మెరుగుపడుతుంది.
- దేశంలో 120 కొత్త ప్రాంతీయ విమానాశ్రయాలు ఏర్పాటుకు ప్రతిపాదించారు. దీనివల్ల 4 కోట్ల ప్రయాణికులు లబ్ధి పొందుతారు.
- సీనియర్ సిటిజన్స్ టిడిఎస్ ఊరట కల్పించారు. బీమా రంగంలో 100శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల పరిమితి పెంపు, హెల్త్ ఇన్సూరెన్స్ పీఎం జనారోగ్య యోజన ద్వారా ఆరోగ్య బీమా వర్తింపు ప్రజల ఆర్థిక ప్రగతికి సోపానాలుగా చెప్పవచ్చు.

భారత ఆర్థికవ్యవస్థ ప్రపంచంలో అతివేగంగా దూసుకుపోవడం మనం గమనిస్తున్నాం. గత దశాబ్ది కాలంగా ప్రభుత్వం అభివృద్ధికి పెద్దపీట వేస్తున్న తీరు, ఆర్థిక సంస్కరణలకు ఊతం అందిస్తున్న విధానం ప్రశంసనీయం. పరివర్తన దిశగా జరుగుతున్న ప్రయత్నం భారత్‌ను సమృద్ధ, సబల సమర్థ ఆర్థికశక్తిగా, ప్రపంచ నేతగా నిలపాలన్న ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనం. ఫిబ్రవరి 1వ తేదీన ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ సమర్పించిన సాధారణ బడ్జెట్ అన్ని రంగాల వారిని, ముఖ్యంగా పేదలు, యువకులు వ్యవసాయదారులు, మహిళలను మెప్పించేదిగా ఉంది. దేశాభివృద్ధి గతికి అంతరాయం లేకుండా ప్రజల సంక్షేమాన్ని కూడా పరిగణనలోకి తీసుకున్నట్లుగా స్పష్టమవుతోంది.

### మధ్యతరగతికి ఊరట

ఆదాయపు పన్ను మినహాయింపు 12.75 లక్షల రూపాయలకు పెంచడం కోటిపైగా ఉన్న మధ్య తరగతి ఆశావహులకు ఊరటనిచ్చే చర్య. దీని ఉద్దేశం వారికి అదనపు కొనుగోలు శక్తిని అందించడం కావచ్చు. పర్యవసానంగా వస్తువులకు గిరాకీ పెరగడం, ఉత్పాదక రంగాలకు ఊతాన్నివ్వడం, తద్వారా భారత అభివృద్ధి గతిని త్వరితం చేయడం లక్ష్యం. అయితే కోల్పోయిన ఆదాయాన్ని ప్రభుత్వం ఏ విధంగా సమకూర్చుకుంటుందో వేచి చూడాలి.

### వ్యవసాయదారులకు ప్రోత్సాహకాలు

2047సరికి మన దేశ ఆర్థిక నిర్భరత మాత్రమే కాకుండా ప్రపంచ దేశాలకు పప్పుదినుసులు, ఆహారధాన్యాలు, చిరుధాన్యాలు అందజేయాలనే కృత సంకల్పం వ్యక్తమయింది. 'గ్రామీణాభివృద్ధి - అవసరాలను తట్టుకునే సామర్థ్య యోజన' (Rural Prosperity and resilience) అమలులోకి రాబోతున్నది. 7.7 కోట్ల వ్యవసాయదారులు, మత్స్యకారులు వంటి గ్రామీణ ప్రాంతవాసులకు 'కిసాన్ క్రెడిట్ కార్డు' ద్వారా స్వల్పకాలీన రుణాలు- రూ. 3 నుండి 5 లక్షలు అందుబాటులోకి తెచ్చారు. గ్రామీణ ప్రాంతాల నుండి వలసలను ఆపడానికి అనేక ఉద్యోగావకాశాలు, పథకాలు ప్రకటించడం విశేషం. ఆరు పథకాల ప్రకటనల ద్వారా గ్రామీణ ఆర్థికవ్యవస్థను మెరుగుపరిచి గాడిలో పెట్టడమే దీని పరమావధిగా చెప్పవచ్చు.



దూసి రామకృష్ణ
గుడిలోవ

### డిజిటల్ వ్యవస్థ - అభివృద్ధి యంత్రం

ఈ బడ్జెట్‌లో కేంద్ర బిందువు డిజిటల్ వ్యవస్థను బలోపేతం చేయడంగా కన్పిస్తోంది. అందువలనే కృత్రిమ మేధ (Artificial Intelligence), యంత్ర అధ్యయనం (Machine learnings) అతిలోతైన సాంకేతిక పరిజ్ఞానాల (Deep Technology) కోసం కేటాయించిన అధిక నిధులు, పెట్టుబడులు

వికాస గమనాన్ని త్వరితం చేయడమే ఉద్దేశంగా గోచరిస్తోంది. దీనికోసం 10 వేల కొత్త ఫెలోషిప్‌లు (fellowships) సాంకేతిక స్థాయిని పెంచేందుకు కావాల్సిన పరిశోధనలు నిర్వహించేందుకు ఐఐటి / ఐఐఎస్‌సిలకు కేటాయించారు. వికసిత భారత్‌ కోసం, ఒక ప్రబల ప్రపంచ ఆర్థికశక్తిగా అవతరించడం కోసం కృత్రిమ మేధస్సు ఉపయోగం అనివార్య సాధనంగా గుర్తించారని చెప్పవచ్చు.

**నైపుణ్యాల వృద్ధికి పెద్దపీట**

భవిష్యత్తు అవసరాలకు, ఉద్యోగాల కల్పన, నిపుణులను, మానవ వనరులను ప్రపంచానికి, భారతదేశానికి అందజేయడం; ప్రధానంగా కౌశల్యాల వికాసం కోసం అన్ని రంగాల్లో చర్యలు ద్యోతకమవుతున్నాయి. ఐటిఐల సంఖ్య పెంచడం, 50 వేల అటల్‌ టింకరింగ్‌ లేబ్‌లను (ATL) రాబోయే 5 సంవత్సరాల్లో ప్రభుత్వ విద్యాలయాల్లో నెలకొల్పాలనే ఆలోచన అభినందనీయం. విద్యాలయాల్లో నైపుణ్య వికాసం (Skilling while Schooling) అనేది జాతీయ విద్యావిధానం. 2020 నుంచి ప్రముఖంగా ప్రస్తావించుకుంటున్న ఈ అంశం కోసం ఈ బడ్జెట్‌లో దానికనుగుణంగా వృత్తి విద్యకు ప్రాధాన్యతనిచ్చారు. విద్యకు సాంకేతికతను జోడించడం ద్వారా ఉద్యోగావకాశాలను పెంచడం, ఆర్థిక స్వయంసమృద్ధిని సాధించడం లక్ష్యంగా యోజన సాగింది. దీనివలన సాంకేతిక సామర్థ్యంతో యువకులకు శిక్షణ ఇవ్వడం, వారు తమ సృజనశీలతనుపయోగించి కొత్త పద్ధతుల ద్వారా ఆలోచనలకు, సామర్థ్యానికి ప్రోత్సాహం పొందే అవకాశం రావడం విశేషం.

**కొత్త పరిశ్రమలకు ప్రోత్సాహం**

కొత్త పరిశ్రమలకు అంకురార్పణ చేయడం కోసం ఈ బడ్జెట్‌లో కేటాయింపులు, పారిశ్రామికాభి వృద్ధి గతిని పెంచేదిగా, పరిశ్రమల వ్యవస్థాపక పరిస్థితులను పూర్తిగా మార్చేదిగా ఉంది. మారుతున్న అంతర్జాతీయ అవసరాలకనుగుణంగా, తమను సశక్తులుగా సవాళ్లను అధిగమించి పనిచేసేవారుగా భారత యువశక్తి తయారవుతుంది. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల కోసం ఏర్పరచిన నిధి, పన్ను రాయితీలు, పరిశ్రమలకు రుణ హామీ పథకాలు పారిశ్రామిక రంగాలలో ఉత్పత్తిని, ఉత్పాదకతను ఉద్యోగావకాశాలను తప్పక మెరుగుపరుస్తాయి. ఆత్మనిర్భర భారత్‌ దిశగా ప్రయాణాన్ని మరింత సుగమం చేయనుంది.

**భారతీయ భాషలకు ప్రాచుర్యం**

'భారతీయ భాషా పుస్తక పథకం' ప్రవేశపెట్టడం ద్వారా వందలాది భారతీయ భాషలకు ప్రాధాన్యం పెంచి, జీవం పోసింది ఈ బడ్జెట్‌.

పాఠశాల – ఉన్నత విద్య పుస్తకాలన్నింటినీ భారతీయ భాషల్లో అందించడానికి డిజిటల్‌ పుస్తకాల వేదిక (Digital platform) ప్రారంభాన్ని ప్రకటించారు. అలాగే మరుగున పడుతున్న భారతీయ భాషలకు ప్రాధాన్యాన్ని పెంచడం కూడా ఇక్కడ గమనార్హం. వివిధ విద్యా సంస్థలు, మ్యూజియంలు, ప్రాచీన గ్రంథాలయాలు, వివిధ వక్తుల వద్దనున్న కోటికి పైగా ప్రాచీన రాత ప్రతుల వారసత్వ సంపద వృద్ధి కోసం, సర్వేక్షణ, దస్తావేజుల తయారీ, వాటిని సంరక్షించడం కోసం 'జ్ఞానభారతం మిషన్‌' ప్రారంభించడం స్వాగతించ దగ్గ పరిణామం. ఇది కూడా జాతీయ విధానంలో పేర్కొన్న 'బహు భాషావాదాన్ని' (Multilingualism) అమలు చేసే దిశగా ఉంది.

**ఎగుమతులకు ఊతం**

అంతర్జాతీయ వ్యాపారాన్ని క్రమబద్ధం చేసేందుకు 'భారత్‌ ట్రేడ్‌ నెట్‌' (Bharat Trade net) పేరుతో ఒక ఏకీకృత డిజిటల్‌ వేదిక నిర్మాణం జరుగుతుంది. అలాగే అంతర్జాతీయ సామర్థ్యం కల్గిన కేంద్రాల పెంపు కోసం వివిధ రాష్ట్రాలకు మార్గదర్శకాలు జారీ చేసేందుకు 'గ్లోబల్‌ కెపాసిటీ సెంటర్స్‌' స్థాపనకు కూడా ప్రతిపాదన ఉంది. దానికోసం జాతీయ స్థాయి ప్రణాళిక రూపకల్పన (National frame work) యోజన కూడా విశేషమైనదే. వాయు




మార్గ రవాణా పెంచేందుకు ప్రత్యేక గిడ్డంగులు ఏర్పాటు చేయడం, హస్తకళా ఉత్పత్తులకు ప్రోత్సాహకాలు ప్రకటించడం అభినందనీయం.

**పర్యాటక రంగానికి ప్రేరకాలు**

ఏటా పెరుగుతున్న దేశ విదేశ పర్యాటకుల సంఖ్యను దృష్టిలో ఉంచుకొని, 50 పర్యాటక కేంద్రాలను రాష్ట్ర ప్రభుత్వాల సహాయంతో అభివృద్ధి చేయడానికి సంకల్పించారు. గత సంవత్సరం రెండు కోట్లకు పైగా విదేశీ పర్యాటకులు సందర్శించారు. ఈ సంఖ్యను పెంచడానికి, ఉపాధి కల్పనతో పాటు విదేశీ మారకద్రవ్యాన్ని ఆర్జించేందుకు ప్రణాళికను రచించారు. దీనికోసం యువకులకు ప్రత్యేక శిక్షణ, ముద్రా రుణాలను ఈ రంగానికి అందజేయడం, ఇ–వీసా సౌకర్యాలను (e-visa) క్రమబద్ధం చేయడం, వారి కృషిని గుర్తిస్తూ రాష్ట్రాలకు పారితోషికాలు, ప్రోత్సాహకాలు నిర్ణయించడం గమనార్హం.

మొత్తం మీద ఈ బడ్జెట్‌ ప్రజల అంచనాలకు అనుగుణంగా ఉందనడంలో సందేహంలేదు. ఎంత చేసినా మెరుగుపర్చడానికి కావాల్సిన అంశాలు కూడా బాగానే ఉన్నాయి. అయితే అందరి విజ్ఞప్తులను పరిగణనలోనికి తీసుకుని రూపొందించిన బడ్జెట్‌లా ఉంది. అభివృద్ధికి, సామాజిక న్యాయానికి, ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ తాత్కాలిక ప్రయోజనాలకు లొంగిపోకుండా, దేశ భవిష్యత్తుకు దీర్ఘకాలిక లక్ష్యాలకనుగుణంగా రచించినదిగా స్పష్టమవుతోంది. రాజకీయ ప్రయోజనాల కతీతంగా ప్రపంచ స్థాయిలో భారతీయ పతాకం ఎగరవేయాలనే తపన కన్పిస్తోంది. ప్రభుత్వ ప్రైవేటు పెట్టుబడులు ఎగుమతులు, వినియోగంపై ప్రధానంగా దృష్టిపెట్టడం వలన ఈ బడ్జెట్‌ అనేక రకాలుగా లాభదాయక ఫలితాలను ఇవ్వవచ్చుననడంలో ఏ మాత్రం సందేహం లేదు. అయితే ఎంతటి గొప్ప యోజనయినా, దాని విజయం అమలు పైననే ఆధారపడి ఉంటుంది. ఈ ప్రక్రియ అందరు లబ్ధిదారుల (Stake Holders) భాగస్వామ్యంతో ఉద్దేశించిన లక్ష్యాలను తప్పక చేరగలమనే ఆశ ఉంది. అభివృద్ధి ఫలాలనందరికీ అందజేయడంలో మనందరి పాత్ర కూడా ఉందనే సత్యాన్ని గ్రహించాలి. ★



కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ చరిత్ర సృష్టించారు. వరసగా ఎనిమిదిమార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన తొలి మహిళా ఆర్థికమంత్రిగా చరిత్ర పుటల్లో స్థానం సంపాదించారు. ఫిబ్రవరి 1న 2025-2026 వార్షిక బడ్జెట్ పార్లమెంట్‌కు సమర్పించి ఈ కొత్త రికార్డు నమోదు చేశారు. మరోవంక, ఆదాయ పన్ను మినహాయింపు పరిమితిని రూ.12 లక్షలకు పెంచి, మధ్య తరగతి, వేతనజీవుల చిరకాల స్వప్నాన్ని సాకారం చేసి, మరో మకుటాన్ని సొంతం చేసుకున్నారు. అదే సమయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రవచించిన సంక్షేమ మూలమంత్రం, 'సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్'కు ఎత్తు పీట వేస్తూనే, వికసిత్ భారత్ లక్ష్యాన్ని మరింత చేరువ చేసే విధంగా బడ్జెట్ రూపొందించి ప్రశంసలు అందుకున్నారు. బడ్జెట్ ప్రసంగం పూర్తి చేసిన సమయంలో, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహా మంత్రులు ఆమె వద్దకు వచ్చి మరీ అభినందించారు. విపక్ష నాయకులు పడికట్టు పదాలతో కువిమర్శలు చేయడం తప్పించి నిర్మాణాత్మక విమర్శలు చేసే సాహసం చేయలేకపోతున్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు.. మాజీ ఆర్థిక మంత్రి చిదంబరం సైతం, 'బోల్డ్ బడ్జెట్ కాకపోయినా, క్లవర్ బడ్జెట్' అంటూ, నొచ్చకుండా మెచ్చుకున్నారు. ఎవరు ఏమన్నా, నరేంద్ర మోదీ సారథ్యంలో, నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ కొత్త బాటలు తొక్కింది. దీర్ఘకాలిక మౌలిక లక్ష్యాలు, ప్రాధాన్యతలను కొనసాగిస్తూ, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా అవసరమైన మార్పులతో బడ్జెట్‌ను రూపొందించిన ఆర్థిక మంత్రి అభినందనీయురాలు.





# మధ్య తరగతి మ

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం పదేళ్ల బడ్జెట్ పరిమాణాన్ని మూడు రెట్లు పెంచి.. మరో రికార్డు సృష్టించింది. అప్పటి మన్మోహన్ సింగ్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన చిట్టచివరి (2014-2015) వార్షిక బడ్జెట్ రూ.16 లక్షల కోట్లు కగా, 2025-2026 ఆర్థిక సంవత్సర బడ్జెట్ పరిమాణం రూ.50 లక్షల కోట్లు దాటింది.

అదలాఉంచి, బడ్జెట్ తయారీలో చేయితిరిగిన నిర్మలమ్మ దాని రూప కల్పనలో తమదైన ముద్ర వేశారు. అందుకే, విశ్లేషకులు, విమర్శకులు 'బడ్జెట్‌లో ఇది ఉంది, ఇది లేదు' అని చెప్పేందుకు ఏదీ లేదు అంటున్నారు. వ్యసాయం మొదలు, ప్రధాన మంత్రి 'అస్పిరేషనల్ ఇండియా'గా పేర్కొన్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఎఐ) వరకు అన్నిరంగాలకు సముచిత రీతిలో కేటాయింపులు చేయడంతో పాటుగా సంక్షేమ, ఉపాధి, సేవా రంగాలకు, ప్రాధాన్యం ఇచ్చారు. అన్నిటినీ మించి దేశఆర్థిక ప్రగతిలో మధ్య తరగతికి పెద్ద పీట వేశారు.

**మధ్యతరగతి ప్రజల బడ్జెట్**

సహజంగా బడ్జెట్ స్వరూప, స్వభావాలు, ప్రాధాన్యతలను బట్టి ప్రతి బడ్జెట్'కు ఒక ప్రత్యేకత ఉంటుంది. కొన్ని సందర్భాల్లో ఆ ప్రత్యేకతే, సదరు బడ్జెట్'కు మకుటంగా నిలిచి, అలా గుర్తుండి పోతుంది. ఇందిరాగాంధీ హయాంలో అప్పటి ఆర్థిక మంత్రి వైబీ చవాన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్‌ను 'బ్లాక్ బడ్జెట్'గా పిలుచుకున్నారు. పీవీ నరసింహారావు హయాంలో మన్మోహన్‌సింగ్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు 'ఎపోకల్ బడ్జెట్'గా నామకరణం జరిగింది. కాల గమనంలో యశ్వంత్ సిన్హా, చిదంబరం ప్రవేశపెట్టిన బడ్జెట్లను మిలీనియం బడ్జెట్, డ్రీమ్ బడ్జెట్ అని ముద్దుగా పిలుచుకున్నారు. ఆ క్రమంలో నిర్మలా సీతారామన్ 2021లో ప్రవేశపెట్టిన బడ్జెట్'వన్స్ ఇన్ ఎ సెంచరీ బడ్జెట్' (శతాబ్ది బడ్జెట్)గా పేర్కొంటే, తాజా బడ్జెట్' మధ్యతరగతి మకుటంగా పేరు పొందింది. ఇది నిస్సందేహంగా మధ్య తరగతి 'ప్రజల' బడ్జెట్ అనడంలో సందేహం లేదు. అందు లోనూ, అద్య పన్ను పరిమితిని రూ.12 లక్షల వరకు పెంచడం మాములు విషయం కాదు. నిజానికి, మధ్యతరగతి, వేతనజీవులు కోరుకున్న దానికంటే ఎక్కువగానే ఆదాయ పన్ను భారాన్ని తగ్గించారు. రూ. 7 లక్షలుగా ఉన్న పన్ను పరిమితిని, ఉద్యోగ సంఘాల నాయకులే ఆశ్చర్యపోయేలా ఏకంగా రూ.12.75 లక్షలకు పెంచారు. అంతే కాదు, ప్రతిపాదిత పన్ను రేట్ల ప్రకారం సాధారణ వార్షిక ఆదాయంలో లభించే రూ.12 లక్షల పన్ను రాయితీకి అదనంగా, రూ.75 వేల వరకు ప్రామాణిక తగ్గింపు లభిస్తుంది. దీంతో నెలకు రూ. లక్ష జీతం తీసుకునే మధ్యతరగతి ఉద్యోగులకు, పెద్ద మొత్తాల్లో మిగులుతాయి. ఇంకొంచెం వివరంగా చెప్పాలంటే, రూ. 12 లక్షల వార్షిక ఆదాయం ఉన్న వ్యక్తికి కొత్త పన్ను విధానంలో రూ.80 వేల మేర, అంటే ప్రస్తుత రేట్ల ప్రకారం చెల్లించాల్సిన పన్నులో నూటికి నూరుశాతం. వార్షిక ఆదాయం రూ.18 లక్షలు ఉన్న వ్యక్తికి రూ. 70 వేలు అంటే ప్రస్తుత రేట్ల ప్రకారం చెల్లించాల్సిన పన్నులో 30 శాతం, వార్షిక ఆదాయం రూ.25 లక్షలు ఉన్న వ్యక్తికి రూ. 1,10,000 అంటే, ప్రస్తుత రేట్ల ప్రకారం చెల్లించాల్సిన పన్నులో 25 శాతం ప్రయోజనం లభిస్తుంది. అంటే, మధ్య తరగతికి మాత్రమే కాదు, ఎగువ మధ్య తరగతికి కూడా ఈ మార్పు మేలు చేస్తుంది.



రాజనాల బాలకృష్ణ
సీనియర్ జర్నలిస్ట్

**ఎర్రకుళ్లు విమర్శలు**

అయితే, ఎర్రకుళ్లు మేధావులు, మోదీ ఫోబియాతో బాధపడుతున్న రాజకీయ విశ్లేష వక్రీకరులు అంటున్నట్లుగా, ఆరోపిస్తున్నట్లుగా, ఈ నిర్ణయం, నిన్నటి ఢిల్లీ ఎన్నికల కోసమో, రేపటి బిహార్ ఎన్నికల కోసమో విసిరిన తాయిలం కాదు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నట్లుగా, ఈ ఆరోపణ అసత్యం మాత్రమే కాదు, హాస్యాస్పదం. ఒకటి రెండు రాష్ట్రాల్లో, రాజకీయ లబ్ధి, ఎన్నికల్లో గెలుపు కోసం (ఢిల్లీ రాష్ట్రం కూడా కాదు కేంద్ర పాలిత ప్రాంతం) దేశ ఆర్థిక వ్యవస్థ మొత్తంపై ప్రభావం చూపే నిర్ణయం తీసుకుంటుందా? రాజకీయ ప్రయోజనాల కోసం విదేశీ శక్తులతో చేతులు కలిపే దుష్ట సంస్కృతికి వారసులు, ప్రతినిధులు అలాంటి నిర్ణయం తీసుకుంటారేమో, కానీ, 'దేశం ముందు... రాజకీయ పక్షం తరువాత' (నేషన్ ఫస్ట్, పార్టీ నెక్స్ట్) నినాదంతో




ముందుకు పోతున్న మోదీ ప్రభుత్వం అలాంటి ఆలోచన కుడా చేయదు. చేయలేదు.

ఎర్రకుళ్ల మేధావులే ఆరోపిస్తున్నట్లుగా వ్యతిరేక ప్రభావం చూపే నిర్ణయాన్ని,ఈ ప్రభుత్వం కాదు, ఏ ప్రభుత్వం అయినా తీసుకుంటుందా? అనే, విచక్షణతో ఆలోచిస్తే, ఈ ఆరోపణలోని డొల్లతనం బయట పడుతుంది. ఆర్థిక మంత్రి వివిధ ఇంటర్వ్యూల్లో వివరించినట్లు, ఈ నిర్ణయం హఠాత్తుగా, ఆషామాషీగా తీసుకున్నది కాదు. ఆమె మాటల్లోనే చెప్పాలంటే, గత మూడు నాలుగు సంవత్సరాలుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచే మధ్య తరగతిని సముచిత రీతిలో గౌరవించాలని చేస్తున్న సూచనల పర్యవసానంగా తీసుకున్న నిర్ణయం మాత్రమే. అంతేకాదు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో వస్తున్న పెను మార్పులు దృష్ట్యా కూడా ఆదాయ పన్ను పరిమితిని పెంచడం సముచితం, అవసరమని ఆర్థిక రంగ నిపుణులు పేర్కొంటున్నారు.

**'లఫ్ఫేర్ కర్వ్'**

అంతర్జాతీయ ఆర్థిక నిపుణులు, ఎప్పటి నుంచో సరళీకృత పన్ను విధానం వైపు మొగ్గు చూపుతున్నారు. ఉదాహరణకు,1981లో అప్పటి అమెరికా అధ్యక్షుడు రోనాల్డ్ రీగన్, ప్రభుత్వ పన్నుల విధానంలో భారీ మార్పులు తెచ్చారు. ప్రభుత్వ పన్నుల భారాన్ని భారీగా తగ్గించారు. ఆ సమయంలో ప్రముఖ ఆర్థికవేత్త, 'లఫ్ఫేర్ కర్వ్' సిద్ధాంత కర్త, 'ఆర్థర్ లఫ్ఫేర్', పన్ను విధానం (టాక్స్ పాలసీ) అంటే, 'కేవలం అంకెలకు సంబంధించినది మాత్రమే కాదు. మానవ ప్రవర్తనతో ముడిపడిన / సంబంధించిన విషయం కూడా' అన్నారు. అలాగే, 'పన్నుల కోత ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతుందనే వాదనను పూర్వపక్షం చేస్తూ, 'సరైన సమయంలో సరైన పన్ను కోత' ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టదు సరికదా అభివృద్ధి వేగాన్ని పెంచుతుంది' అన్నారు. ఇక అప్పటి నుంచి, ఆర్థర్ లఫ్ఫేర్ వాదన ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక విశ్లేషణల్లో ప్రముఖంగా చర్చకు వస్తోంది. మన దేశంలోనూ, ప్రతి సంవత్సరం బడ్జెట్ ప్రసంగాలలో, బడ్జెట్




చర్చల్లోనూ పన్నుల సంస్కరణల అంశం చర్చకు వస్తూనే వుంది. మరోవంక, పన్ను రాయితీల వలన కొనుగోలుశక్తి పెరగడంతో పాటుగా పొదుపు, పెట్టుబడులు పెరిగి, ఉత్పత్తి రంగంలో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని ఆర్థికరంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలో గత దశాబ్ది కాలంలో పరుగులు తీస్తున్న ప్రగతిని, ప్రపంచ దేశాలు ఎదుర్కొంటున్న సంక్షోభ పరిస్థితులకు భిన్నంగా మన దేశం ముందడుగు వేస్తున్న వాస్తవాన్ని గమనిస్తే, నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన తాజా బడ్జెట్‌ను కొనసాగింపు బడ్జెట్‌గానే చూడవలసి ఉంటుంది అంటున్నారు. నరేంద్ర మోదీ అన్నట్లుగా, వికసిత్ భారత్ లక్ష్యంగా సాగుతున్న ప్రస్థానంలో ఈ బడ్జెట్ ఒక మైలురాయి... మేలిమలుపు. అందుకే, ఆర్థిక రంగ నిపుణులు నిర్మలమ్మ బడ్జెట్ స్వల్ప కాలిక, దీర్ఘకాలిక లక్ష్యాలను సమతూకంలో మేళవించిన సుస్థిర అభివృద్ధి కరదీపిక' అంటున్నారు. ★


**జాగృతి** కార్టూన్‌ల పోటీ



**జొన్నలగడ్డ లక్ష్మీనారాయణ ఆర్థిక సహకారంతో**

**జాగృతి తెలుగు వారపత్రిక 'కార్టూన్‌ల పోటీ-2025' నిర్వహిస్తున్నది.**

**యువ, కొత్త, సమర్థులైన కార్టూనిస్టులను;**

**సమాజంలో ఆరోగ్యకరమైన హాస్యాన్ని పెంపొందించే కార్టూన్‌లను ప్రోత్సహించడమే ఈ పోటీ ముఖ్య ఉద్దేశం.**

ప్రథమ బహుమతి : రూ.5000/-

ద్వితీయ బహుమతి : రూ.3000/-

తృతీయ బహుమతి : రూ.2000/-

రూ.500 చొప్పున పది ప్రోత్సాహక బహుమతులు

- కార్టూన్‌లు ఎవరినీ, ఏ వర్గాన్నీ, భారతీయ కుటుంబ విలువలు, మహిళ, సంస్కృతీ సంప్రదాయాలను కించపరచేలా ఉండరాదు.
- అందరికీ చక్కని హాస్యాన్ని పంచేవిగా ఉండాలి.
- ఒక కార్టూనిస్టు ఐదు కార్టూన్‌లకు మించి పంపరాదు.
- కార్టూన్‌లు 8(H) × 10(W) సైజులోనే వేసి పంపగలరు.
- కార్టూన్‌లను స్కాన్ చేసి jagriticompetition@gmail.com కు మెయిల్ చేయాలి. లేదా **కార్టూన్‌ల పోటీ, జాగృతి తెలుగు వారపత్రిక, 3-4-228/4/1,** కాచిగూడ, **హైదరాబాద్-500027**కు పోస్టు చేయాలి.

కార్టూన్‌లు చేరవలసిన చివరి తేదీ : **మార్చి 3, 2025.**

తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజలను కన్ఫ్యూజన్‌లో పడేస్తున్నాయి. ప్రజలనే కాదు అధికారులనూ ఉరుకులు, పరుగులు పెట్టిస్తున్నాయి. సర్కారు తీసుకునే నిర్ణయాలపై పూర్తిస్థాయిలో సమీక్షించి, మంచి చెడులు అంచనా వేసుకొని, అనుకూల, ప్రతికూల పరిస్థితులను బేరీజు వేసుకొని, అమలులోకి తీసుకురావాల్సి ఉండగా అలా జరగడం లేదు. ప్రజలకు హామీ ఇచ్చామనో, బహిరంగంగా ప్రకటించామనో, ఆదరాబాదరాగా నిర్ణయాలు అమలు చేయడం, ఆ తర్వాత విమర్శల పాలు కావడం సర్వసాధారణమవుతోంది. అమలు చేయడంలో తలెత్తుతున్న లోపాలు, సాంకేతిక సమస్యలపైనా విపక్షాలు విమర్శించిన తర్వాత సమీక్షించుకుంటున్న పరిస్థితి ఉందన్న చర్చ నడుస్తోంది. సంక్షేమ పథకాలు అమలులోకి తీసుకొస్తున్నామని ఆర్భాటంగా ప్రకటించుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే స్థాయికి వచ్చేసరికి పలు లోపాలు, అంతరాయాలు, సమస్యలు తలెత్తిన తర్వాత, అప్పటికి గానీ సరిదిద్దుకోలేకపోతున్నదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ తరుణంలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలనపై పట్టు కోల్పోతోందా? అన్న చర్చ కూడా నడుస్తోంది.
ఈ పరిణామాలు ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెడుతున్నాయి.



# రేషన్

తెలంగాణలో దశాబ్ద కాలం అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ చేయని ఘనత తాము చేస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్భాటంగా రైతు రుణమాఫీ గురించి ప్రకటించుకుంది. అయితే, ఆ పథకం గురించి చాలా రోజుల పాటు కసరత్తు చేశారు. చివరకు అమలులోకి తీసుకొచ్చారు. అయితే, తీరా ఆ పథకం అమలు మొదలు పెట్టాక సాంకేతిక సమస్యల గురించి, ఇతర సమస్యల గురించి తెలిసింది. అప్పటికే విపక్షాలకు ఈ అంశం ఓ అస్త్రమై కూర్చుంది. విపక్షాలు ముప్పేట దాడి మొదలు పెట్టాక ప్రభుత్వం వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. రైతు రుణమాఫీకి సంబంధించిన మార్గదర్శకాలు, అమలు చేస్తున్న దశలు, అందులో తలెత్తుతున్న సాంకేతిక సమస్యల గురించి తీరిగ్గా వివరణ ఇచ్చుకున్నారు మంత్రులు. సంక్షేమ పథకం ప్రజలకు ముఖ్యంగా రైతులకు లాభసాటిదే అయినా ప్రభుత్వం ఎంతో కసరత్తు చేసి అమలులోకి తెచ్చినా చిన్న నెగెటివ్ పబ్లిసిటీ సర్కారును ఆవరించింది. లోపాలను బట్టబయలు చేసింది.

ఇప్పుడు తాజాగా రేషన్ కార్డులకు సంబంధించిన ప్రభుత్వ నిర్ణయం కూడా బూమరాంగ్ అయ్యింది. రేషన్ కార్డుల లొల్లి మళ్లీ మొదటికొచ్చిందన్న వాదనను తెరపైకి తీసుకొచ్చింది. రైతు రుణమాఫీ మాదిరిగానే రేషన్ కార్డుల అంశం కూడా తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన సమస్యగా ఉంది. ఎప్పుడో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో ఇచ్చిన రేషన్‌కార్డులు, అప్పుడు చేసుకున్న మార్పులు, చేర్పులు మాత్రమే దాదాపు పదకొండు సంవత్సరాలు అమలులో ఉన్నాయి. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నన్ని రోజులు ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదు. ఎలాంటి మార్పులు, చేర్పులు కూడా రేషన్ కార్డుల్లో చేయలేదు. కానీ, ప్రజలను మాత్రం ఎప్పటికప్పుడు ఆశల పల్లకి ఎక్కించింది. చోద్యం చూసింది. ప్రజలు ఎంతగా తాపత్రయపడినా, ఎంతగా మొర పెట్టుకున్నా బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం కొత్త రేషన్ కార్డులను అస్సలు మంజూరు చేయడానికి పూనుకోలేదు. కానీ, ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌పార్టీ తన మేనిఫెస్టోలో చెప్పిన విధంగా రేషన్ కార్డుల జారీ ప్రక్రియను మొదలు పెట్టేందుకు నిర్ణయం తీసుకుంది. ఆ నిర్ణయం అభినందించదగినదే అయినా దానిని అమలు చేసే ప్రక్రియలోనే ఇంకా లోటుపాట్లు బట్టబయలవు తున్నాయి. ప్రజలను మరోసారి ఉరుకులు, పరుగులు పెట్టిస్తున్నాయి. ప్రభుత్వం నిర్వహణ తీరుపై ప్రజల్లో సందేహాలను లేవనెత్తుతున్నాయి.

రేషన్ కార్డులతో పాటు ఇతర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు, లబ్ధిదారులను గుర్తించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలన గ్రామసభలను నిర్వహించింది. ప్రజల నుంచి పెద్దఎత్తున దరఖాస్తులను తీసుకుంది. వాటిని వడపోసింది. కంప్యూటర్లలో డేటాను నిక్షిప్తం చేసింది. దీంతో, ఇక రేషన్ కార్డుల జారీ ప్రక్రియ మొదలవుతుందని అంతా అనుకున్నారు. అంతేకాదు ప్రజాపాలన గ్రామసభల్లో దరఖాస్తులు ఇవ్వలేని వాళ్లకు నిరంతర ప్రక్రియగా మీసేవా కేంద్రాల్లో అవకాశం కల్పిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈ ఆదేశాలను అమలులోకి కూడా తీసుకొస్తున్నట్లు





# పరేషాన్..!

తెలిపింది. ఫలితంగా మీసేవా కేంద్రాల్లో రేషన్ కార్డుల దరఖాస్తుల స్వీకరణ పోర్టల్ ఓపెన్ అయ్యింది. దీంతో, జనం రాష్ట్రవ్యాప్తంగా మీసేవా కేంద్రాలకు క్యూలు కట్టారు. కానీ, కొద్ది గంటల్లోనే ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది. మీసేవా కేంద్రాల్లో ఇచ్చే దరఖాస్తులు పరిగణనలోకి తీసుకునేది లేదని, ప్రజాపాలన దరఖాస్తులనే ప్రాతిపదికగా తీసుకుంటామని రివర్స్ ప్రకటన చేసింది.

రేషన్ కార్డుల కోసం కొత్త దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరించే పరిస్థితి లేదని పౌరసరఫరాల శాఖ అధికారులు తాజాగా వెల్లడించారు. ఆన్‌లైన్ ద్వారా చేసే దరఖాస్తుల పరిశీలనలో జాప్యం జరుగుతోందని, అందుకే కొత్త రేషన్‌కార్డులకు మాన్యువల్‌గానే దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వ అధికారులు స్పష్టం చేశారు. అధికారులు నిర్వహించే వార్డు సభల్లో అప్లై చేసుకోలేని వారు ప్రభుత్వ కార్యాలయాల్లో, రేషనింగ్ ఆఫీసుల్లో దరఖాస్తు చేసుకోవచ్చని చెప్తున్నారు. కానీ దరఖాస్తు చేసుకోని వాళ్ల కోసం మళ్లీ వార్డు సభలు ఎప్పుడు నిర్వహిస్తారో అధికారులు క్లారిటీ ఇవ్వక పోవడంతో దరఖాస్తుదారుల్లో గందరగోళం నెలకొంది.

కొత్త రేషన్ కార్డుల కోసం మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఈ మేరకు మీసేవ కమిషనర్‌కు పౌరసరఫరాల శాఖ లేఖ రాసింది. రేషన్ కార్డుల డేటాబేస్‌ను మీసేవకు అనుసంధానం చేయాలని ఎన్ఐసీని పౌరసరఫరాల శాఖ కోరింది. కొత్త రేషన్ కార్డులతో పాటు కొత్తగా కుటుంబ సభ్యుల పేర్లు చేర్చేందుకు ప్రజల నుంచి చాలా కాలంగా డిమాండ్ ఉంది. అంతేకాదు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 41 లక్షల కొత్త రేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఇటీవలే వెల్లడించారు. గతంలో ప్రజాపాలన సదస్సులతో పాటుగా ఇటీవల జరిగిన గ్రామ, వార్డు సభల్లో భారీగా దరఖాస్తులు అందాయి. హైదరాబాద్ ప్రజాభవన్‌తో పాటు జిల్లాల్లో ప్రజావాణి కార్యక్రమంలోనూ దరఖాస్తులు వస్తున్నాయి. మీసేవ కేంద్రాల్లో దరఖాస్తులు స్వీకరించాలని తద్వారా డుప్లికేట్ లేకుండా అర్హులకు రేషన్ కార్డులు అందేందుకు వీలుంటుందని పౌరసరఫరాల శాఖ ఆదేశించింది.

ఈ ఆదేశానికి లోబడి మీసేవలో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పిస్తున్నట్టు అధికారులు ఫిబ్రవరి 7వ తేదీన ప్రకటించారు. దీంతో, ఒక్కసారిగా ప్రజలు మీసేవా కేంద్రాలకు ఆ మరుసటిరోజు అంటే 8వ తేదీ శనివారం క్యూ కట్టారు. ఎన్నో ఆశలతో వారు తమ దగ్గర ఉన్న అన్ని రకాల ఐడీ కార్డులు, ఫొటోలూ తీసుకొని మీ సేవా కేంద్రాలకు వెళ్తే తొలి రోజే ప్రజలకు షాక్ తగిలింది. మీసేవా కేంద్రాల్లో కొత్త రేషన్ కార్డులకు సంబంధించిన వెబ్‌సైట్ ఓపెన్ కాలేదు. మీసేవా సిబ్బంది ఎంతలా ప్రయత్నించినా, ఎన్నిసార్లు రీఫ్రెష్ కొట్టినా, బ్రౌజర్‌లో క్యాచీ తీసేసి ట్రై చేసినా ఓపెన్ కాలేదు. కానీ అప్పటికే ఆ ఆప్షన్ తొలగించారని తెలియడంతో జనమంతా నిరాశకు గురయ్యారు. దాంతో వచ్చిన దరఖాస్తుదారులందరూ ఉసూరుమంటూ తిరిగి ఇళ్లకు వెళ్లాల్సి వచ్చింది. అసలు ఈ పరిస్థితి ఎందుకు వచ్చింది అంటే ప్రభుత్వం సడెన్‌గా జారీ చేసిన ఆదేశాలే అని తెలుస్తోంది. వాస్తవానికి మీసేవా కేంద్రాల్లో దరఖాస్తులు చేసుకోమని ప్రభుత్వమే చెప్పింది. మరుసటిరోజు ప్రజలు మీసేవా కేంద్రాలకు వెళ్లారు.

> కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులకు, జారీకి బ్రేక్ పడిందన్న ప్రచారం జరిగింది. ఎన్నికల సంఘం ఈ ప్రచారాన్ని ఖండించింది. రేషన్‌కార్డుల వ్యవహారం రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించినది. పైగా ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే నిర్ణయం తీసుకున్నారు. కాబట్టి కొత్త రేషన్ కార్డుల జారీకి తామేమీ బ్రేక్ వేయడం లేదని ఎన్నికల సంఘం స్పష్టంగా ప్రకటించింది. అంటే దరఖాస్తులు చేసుకోవడానికి ఇప్పుడేమీ అడ్డంకులు లేవు.


కానీ ప్రభుత్వం అదేరోజు మళ్లీ కొత్త ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాలు పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారుల నుంచి కింది అధికారులకు వచ్చాయి. కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులను మీసేవా కేంద్రాల నుంచి తీసుకోవద్దు అనేది ఆ ఆదేశాల సారాంశం అని తెలిసింది.

దీనిపై స్పందించిన పౌరసరఫరాల శాఖ అధికారులు సాంకేతిక కారణాల వల్ల కొత్త దరఖాస్తులను తీసుకోలేదని ఆ తర్వాత ప్రకటించారు. అయితే, మార్పులు, చేర్పులు ఉంటే మీసేవలో దరఖాస్తు చేసుకోవచ్చని కూడా ప్రకటించారు. అయితే, కొత్త అప్లికేషన్ల కోసం వార్డు సభలు పెట్టేవరకు ఆగాలని, ఇప్పటికే కొందరు కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్న ప్రజావాణిలోనూ దరఖాస్తు చేసుకున్నారని, వాటిని కూడా పరిగనలోకి తీసుకుంటామంటున్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకునేందుకు లక్షల మంది ఎదురుచూస్తుండగా ప్రభుత్వం, అధికారుల మధ్య సమన్వయ లోపం, తప్పుడు ప్రకటనలతో జనం ఇబ్బందులు పడాల్సి వస్తోంది. అధికారులు ఇలా ఎందుకు చేశారంటే ఇప్పటికే చాలా మంది ప్రజా పాలన, ప్రజావాణిలో దరఖాస్తులు పెట్టుకున్నారు. ప్రస్తుతం ఆ వివరాల్ని కంప్యూటర్లలో ఫీడ్ చెయ్యాల్సి ఉంది. ఆ తర్వాత కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులను ఆహ్వానించాలని అధికారులు భావిస్తున్నారు. తద్వారా రిపీట్ అప్లికేషన్స్ రాకుండా ఉంటాయని భావిస్తున్నట్లు తెలిసింది. ఐతే అధికారులు ఇష్టమొచ్చినట్లు తీసుకుంటున్న నిర్ణయాల వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నట్లవుతోందనే వాదన ఉంది.

మరోవైపు రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల పర్వం నడుస్తోంది. నోటిఫికేషన్ జారీ అయ్యింది. పోలింగ్ కోసం కసరత్తు నడుస్తోంది. అయితే సాధారణంగా ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పుడు సంక్షేమ పథకాలకు గ్యాప్ వస్తుంది. కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులకు, జారీకి బ్రేక్ పడిందన్న ప్రచారం జరిగింది. ఎన్నికల సంఘం ఈ ప్రచారాన్ని ఖండించింది. రేషన్‌కార్డుల వ్యవహారం రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించినది. పైగా ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే నిర్ణయం తీసుకున్నారు. కాబట్టి కొత్త రేషన్ కార్డుల జారీకి తామేమీ బ్రేక్ వేయడం లేదని ఎన్నికల సంఘం స్పష్టంగా ప్రకటించింది. అంటే దరఖాస్తులు చేసుకోవడానికి ఇప్పుడేమీ అడ్డంకులు లేవు. కానీ ఇప్పుడు పరిస్థితి దేవుడు వరమిచ్చినా పూజారి కనికరించ లేదన్నమాదిరిగా తయారయ్యింది. ఎందుకంటే దరఖాస్తులు ఎప్పుడు తీసుకుంటారో, ఎప్పుడు కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారులను ఎంపిక చేస్తారో, ఎప్పుడు కొత్త కార్డుల జారీ ప్రారంభిస్తారో తెలియడం లేదు.

**సుజాత గోపగోని**
సీనియర్ జర్నలిస్ట్, 6302164068

# దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు కేంద్రం




ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర క్యాబినెట్.. విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటుకు లాంఛనంగా ఆమోదం తెలిపింది. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం ప్రకారం కొత్తగా దక్షిణ కోస్తా రైల్వే జోన్‌ను ఏర్పాటు చేయాలని కేబినెట్ నిర్ణయించింది. దీనివల్ల పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలు అభివృద్ధి చెందుతాయి. కొత్త జోన్ వల్ల రైల్వే ఆపరేషన్లలో సమర్థత పెరుగుతుంది. విభజిత వాల్తేరు డివిజన్‌ను ఇకపై విశాఖ డివిజన్‌గా పరిగణిస్తారు. వాల్తేరు డివిజన్‌లోని కొంత భాగం (410 కిలోమీటర్లు) విశాఖపట్నం డివిజన్‌గా దక్షిణ కోస్తా జోన్‌లో ఉంటుంది. వాల్తేరు డివిజన్‌లోని మిగతా భాగం (680 కి.మీ.)తో తూర్పు కోస్తా రైల్వేలో కొత్తగా రాయగడ రైల్వే డివిజన్ ఏర్పడు తుంది. పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం చేసిన వాగ్దానం ఈ నిర్ణయంతో నేరవేర్చినట్టయింది. ప్రధాని మోదీ విశాఖ పర్యటన సందర్భంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్‌ను ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే.

**3 వేల కి.మీ.పరిధి**

విశాఖ కేంద్రంగా ఏర్పడే దక్షిణ కోస్తా రైల్వే జోన్ పరిధి 3 వేల కిలోమీటర్లు ఉండొచ్చనేది అంచనా. ఇందుకు సంబంధించిన సమగ్ర పథక నివేదిక (డీపీఆర్)ను రైల్వే బోర్డుకు సమర్పించినట్లు సమాచారం. కొత్త జోన్‌కు సంబంధించి మార్పులు చేర్పులతో తుది డీపీఆర్ రూపొందించాలని రైల్వే బోర్డు నుంచి జనవరి 10న ఆదేశాలు వచ్చాయి. ఆ తర్వాత మూడు వారాలకే ఆ కసరత్తు పూర్తి చేసి పంపారంటున్నారు. రైల్వే బోర్డు దానిని త్వరితగతిన ఆమోదించాల్సి ఉంది. ఆ తర్వాత డివిజన్‌తో కూడిన జోన్ ఏర్పడినట్లు గెజిట్ విడుదలయ్యాక.. కొత్తది అమల్లోకి వచ్చినట్లవుతుంది. రైల్వే శాఖలో ఈ ప్రక్రియ వేగంగా సాగుతున్నట్లు సమాచారం. విశాఖ జోన్ పరిధిలో మొత్తం రైల్వే రూటు 3,062 కి. మీ., రన్నింగు ట్రాక్ (రైల్వే లైను) 5,037 కిలోమీటర్లు ఉండొచ్చనేది అంచనా.

**ఉద్యోగులదే నిర్ణయం....**

విశాఖ డివిజన్‌గా కొనసాగుతుండడంతో దాదాపు సగానికి పైగా ఉద్యోగులు స్థానికంగానే కొనసాగనున్నారు. రాయగడ డివిజన్ ఏర్పాటుతో వాల్తేరు డివిజన్‌లోని ఉద్యోగుల సర్దుబాటు కీలకంగా మారనుంది. ఉద్యోగులు ఎక్కడ పనిచేయదలచుకున్నది ఎంపిక చేసుకునే ఆప్షన్‌ను వారికే ఇవ్వనున్నారు. దక్షిణ మధ్య రైల్వే జోన్‌లోని విజయవాడ, గుంతకల్లు, గుంటూరు డివిజన్ల నుంచి కొందరు విశాఖకు రానున్నారు. దక్షిణ కోస్తా జోన్‌కు జీఎంతోపాటు 170 మంది అధికారులు, మరో 1200 మంది కీలక ఉద్యోగులు అవసరం. లోకో షెడ్, డీజిల్ షెడ్లు, ఎలక్ట్రికల్, స్టేషన్ మాస్టర్లు, వ్యాగన్ మరమ్మతుల కేంద్రం, ఇతర విధుల్లో పాల్గొనే వారు జోన్‌లో 17 వేల మంది ఉంటారనేది అంచనా.

**కేకే లైను రాయగడ పరిధిలోకి**

గతంలో వాల్తేరు డివిజన్‌లో ఉన్న కొత్తవలస–కిరండూల్ (కేకే) లైనును కొత్త డీపీఆర్ తూర్పు కోస్తా జోన్‌లోని రాయగడ డివిజన్‌కు మార్చారు. 430 కి.మీ. ఈ లైను కొండవాలులో ఉంటుంది. ఈ మార్గంలో విస్తరణ పనులు చేపట్టడం కష్టసాధ్యం. అందుకే దాన్ని సాంకేతిక సమస్యగా తీసుకొని రాయగడ డివిజన్‌కు కేటాయించినట్లు తెలిసింది. ఈ మార్గంలో ఆంధ్రప్రదేశ్ పరిధిలోకి వచ్చే 12 రైల్వే స్టేషన్లు ఉన్నాయి. దీన్ని రాయగడకు అప్పగించడంతో ఇక్కడి ఉద్యోగులు పలు అవసరాల కోసం రాయగడ వెళ్లాల్సి ఉంటుంది. డీపీఆర్‌లో కేకే లైను రాయగడకు అప్పగించినట్లు సూచించినా.. కొత్తవలస స్టేషన్ విశాఖ డివిజన్‌లోనే కొనసాగనుంది. విశాఖలోని జోన్ ప్రధాన కార్యాలయం నిర్మాణానికి రెండు నెలల కిందట తూర్పు కోస్తా జోన్ టెండర్లు ఆహ్వానించగా, 15 మంది గుత్తేదారులు బిడ్లు దాఖలు చేశారు. ఈ నెలాఖరుకి వారి ఎంపిక పూర్తి చేయనున్నారు. “కొత్త కార్యాలయం అందుబాటులోకి వచ్చేసరికి రెండేళ్లకుపైగా సమయం పట్టవచ్చు. ఈలోగా జోన్ కార్యకలాపాలు ప్రారంభించే అవకాశం ఉంది. ముందుగా ఇద్దరు, ముగ్గురు సీనియర్ అధికారులతో కూడిన కమిటీ విశాఖలో పర్యటించనుంది. వారి నిర్ణయం మేరకు తాత్కాలి కంగా ఏ హోదాలో ఎంతమంది అధికారులు అవసరమవుతారో నిర్ణయిస్తారు. వారి నియామకం తర్వాత కొత్త జోన్‌ను అమల్లోకి తెస్తారు.

**ప్రాజెక్టులకు రూ. 9,417 కోట్లు**

కేంద్ర బడ్జెట్ రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టులకు రూ.9,417 కోట్లు కేటాయించారు. 2009-14 మధ్యకాలంలో నాటి యూపీఏ ప్రభుత్వం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు చేసిన సగటు వార్షిక కేటాయింపు రూ.886 కోట్లతో పోలిస్తే, ఇది 11 రెట్లు అధికం.

కేంద్ర రాష్ట్రాల మధ్య మంచి సమన్వయం నెలకొన్నందున ప్రాజెక్టులన్నీ వేగంగా ముందుకు కదులుతున్నాయి. 'ప్రస్తుతం ఏపీలో రూ.80,097 కోట్లతో 43 ప్రాజెక్టులు పురోగతిలో ఉన్నాయి. మొత్తం 5,560 కి.మీ.పొడవున పనులు జరుగుతున్నాయి. ఇప్పటికే మంజూరైన ప్రాజెక్టులకు రూ.84,559 కోట్లు వెచ్చించబోతున్నారు. రూ.2,051 కోట్లతో 73 స్టేషన్లను పూర్తిస్థాయిలో నవీకరిరిస్తున్నారు. కొత్త రైళ్లు, రైల్వే లైన్లు, ప్రాజెక్టులు, ప్రతిపాదనలపై రైల్వేశాఖ వెల్లడించిన కీలకాంశాలు...2014 నుంచి ఏపీలో 1,949 కి.మీ. మేర లైన్లను విద్యుదీకరణ చేసి, 100 శాతం పూర్తి చేశారు. పదేళ్లలో రాష్ట్రంలో



# ఆమోదం

1,560 కి.మీ. మేర కొత్త రైల్వే ట్రాక్ నిర్మించారు. ఇది శ్రీలంకలో ఉన్న మొత్తం రైల్వే నెట్ వర్క్ కంటే ఎక్కువ. 2009–14మధ్యకాలంలో ఏటా సగటున 73 కి.మీ. మేర కొత్త ట్రాక్‌లు నిర్మించగా, 2014–25 మధ్య అది 142 కి.మీ.కు పెరిగింది. ఇదే సమయంలో విద్యుదీకరణ పనులు సగటున 37 కి.మీ. నుంచి 1778. మీ.కు పెరిగాయి. 2014 తర్వాత ఏపీలో 770 ఫ్లైఓవర్లు, అండర్ బ్రిడ్జిలు నిర్మించారు. 65 లిఫ్టు, 34 ఎస్కలేటర్లు, 509 స్టేషన్లలో వైఫై సౌకర్యం అందుబాటులోకి తెచ్చారు. ప్రస్తుతం 15 జిల్లాల నుంచి 8 వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయి. మాల్దా బెంగుళూరు మధ్య నడుస్తున్న ఒక అమృత్ భారత్ ఏపీలోని 9 జిల్లాల నుంచి సాగుతూ, 14 చోట్ల ఆగుతోంది. యూపీఏ హయాంలో కొన్ని ప్రాజెక్టులకు బడ్జెట్‌లో నామమాత్రంగా నిధులు కేటాయించేవారు. దాంతో ఎలాంటి ప్రయోజనమూ ఉండేది కాదు. ప్రస్తుతం తొలుత సర్వే చేసి, అందులో సాధ్యత్వం ఉందని తేలితేనే డీపీఆర్ సిద్ధం చేస్తున్నారు. అందులో ట్రాఫిక్ ఉంటుందని తేలితేనే ఆర్థిక,నీతి ఆయోగ్, వాణిజ్య శాఖల దృష్టికి తీసుకెళ్లి క్యాబినెట్ ముందు పెడుతున్నారు.

గతేడాది జులై నుంచి రూ.40వేల కోట్ల విలువైన కొత్త ప్రాజెక్టులకు ఆమోదం తెలిపారు. ఇందులో ఏపీ రాజధాని అమరావతి లైన్ కూడా ఉంది. ప్రస్తుతం కొత్త ప్రాజెక్టుల ప్రక్రియ ఏడాది పొడవునా సాగుతోంది. ఈ ఏడాది దేశవ్యాప్తంగా 7వేల కి.మీ. మేర పాత ట్రాక్‌ను మార్చి కొత్తది వేయబోతున్నారు. మన రైల్వే నెట్‌వర్క్ వ్యాప్తంగా గంటకు 110 కి.మీ. వేగంతో రైళ్లను పరుగులు పెట్టించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నారు.

**వేగంగా ప్రాజెక్టు పనులు**

రాజధాని అమరావతి మీదుగా ఎర్రుపాలెం–నంబూరు మధ్య కొత్త రైల్వే లైన్ పనులు నాలుగేళ్లలో పూర్తి చేయనున్నారు. 56 కి.మీ. మేర నిర్మించే ఈ ప్రాజెక్టుకు రూ.2,545 కోట్లు వ్యయమవుతుందని అంచనా. గతంలో వివిధ ప్రాజెక్టుల నిర్మాణానికి భూసేకరణలో జాప్యమయ్యేది. ప్రస్తుత ప్రభుత్వం వివిధ శాఖలతో ఏర్పాటు చేసిన టాస్క్‌ఫోర్స్ ద్వారా సమన్వయ సమావేశాలు నిర్వహించి, సమస్యలను పరిష్కరిస్తున్నారు.

- రైలు ప్రమాదాలు నివారించే కవచ్ వ్యవస్థను.. కర్నూలు– గుంతకల్లు మార్గంలోని 122 కి. మీ. మేర అందుబాటులోకి తెచ్చారు.
- బల్హార్ష– విజయవాడ మార్గంలో ఏపీ పరిధిలో 36 కి. మీ., విజయవాడ– గూడూరు మధ్య 293 కి. మీ., నల్వార్– గుంతకల్లు–ఎర్రగుంట్ల– రేణిగుంట మార్గంలో 401 కి.మీ., విజయవాడ– దువ్వాడ మధ్య 330 కి. మీ. పరిధిలో కవచ్ ఏర్పాటు పనులు వివిధ దశల్లో ఉన్నాయి.
- నడికుడి–శ్రీకాళహస్తి మార్గంలో 70 కి. మీ. ట్రాక్ నిర్మాణం పూర్తయ్యింది. కనిగిరి వరకు పూర్తయిన వెంటనే రైళ్లు నడపాలని భావిస్తున్నారు.
- గుంటూరు– సికింద్రాబాద్ మధ్య డబ్లింగ్ పూర్తయితే వందేభారత్ సహా మరిన్ని రైళ్లు నడిపేందుకు వీలుంటుంది.
- కడప– బెంగళూరు మార్గం అలైన్‌మెంట్‌లో మార్పులేదు. రాష్ట్ర ప్రభుత్వ వాటా చెల్లించక పోవడం, భూసేకరణ పూర్తి కాకపోవడంతో ఈ ప్రాజెక్టు పనుల్లో పురోగతి లేదు.


**ప్రధాన స్టేషన్లకు కొత్త కళ**

- విశాఖపట్నం స్టేషన్ అభివృద్ధి పనులను రూ.448 కోట్ల అంచనాలతో చేపట్టినా,గుత్తేదారు పనులను సరిగా చేయనందున టెండర్ రద్దుచేశారు. ఆ కాంట్రాక్టర్ హైకోర్టుకు వెళ్లగా, రైల్వేకు అనుకూలంగా తీర్పువచ్చింది. ఈ తీర్పు కాపీ అంది, న్యాయప్రక్రియ తర్వాత తిరిగి టెండర్లు పిలిచి, పనులు అప్పగిస్తారు.
- నెల్లూరు స్టేషన్‌లో రూ.103 కోట్లతో చేపట్టిన పనులు పురోగతిలో ఉన్నాయి.
- తిరుపతి స్టేషన్‌లో రూ.312 కోట్లతో చేపట్టిన పనులూ వేగంగా జరుగుతున్నాయి. రాజమహేంద్ర వరం రైల్వేస్టేషన్ అభివృద్ధికిరూ. 271.43 కోట్ల వ్యయ అంచనాలతో టెండర్లు సిద్ధం చేస్తున్నారు.


**విజయవాడ డివిజన్‌లో రైళ్ల వేగం**

విజయవాడ డివిజన్‌లో రైళ్ల వేగం మరింత పెరగబోతోంది. ప్రస్తుతం దక్షిణ మధ్య రైల్వే పరిధిలో ఉన్న ఈ డివిజన్‌లో రైల్వే ట్రాక్‌లను వరుసగా అప్ గ్రేడ్ చేస్తూ వస్తున్న అధికారులు మరో మైలురాయిని అధిగమించారు. ఈ డివిజన్ పరిధిలో ఇప్పటి వరకూ 1287.764 ట్రాక్ కిలోమీటర్లను అప్ గ్రేడ్ చేయడం ద్వారా వీటిపై రైళ్లను 130 కిలోమీటర్ల గరిష్ఠ వేగంతో ప్రయాణించేలా చేశారు. డివిజన్ పరిధిలోని రైల్వే ట్రాక్స్‌లో 58 శాతాన్ని అప్ గ్రేడ్ చేశారు. బ్రాంచ్ లైన్‌లో (నిడదవోలు–భీమవరం–నరసపూర్–గుడివాడ–మచిలీపట్నం, కాకినాడ పోర్ట్–సామల్‌కోట్ సెక్షన్‌లలో) 473.4 ట్రాక్ కిలోమీటర్‌లను 110 కిలోమీటర్ల వేగంతో రైళ్లు ప్రయాణించేలా అప్ గ్రేడ్ చేశారు. ఈ లెక్కన చూస్తే విజయవాడ డివిజన్‌లో కనిష్ఠంగా 110 కిలోమీటర్లు, గరిష్ఠంగా 130 కిలోమీటర్ల వేగంతో రైళ్లు ప్రయాణించేందుకు అవకాశం లభించింది.

డివిజన్ పరిధిలో పటిష్టమైన భద్రతా చర్యలు, శాశ్వత వేగ పరిమితులను తొలగించడం, వక్రరేఖల పునర్నిర్మాణం, కఠినమైన ట్రాక్ నిర్వహణ షెడ్యూల్‌లు, డివిజన్ చుట్టూ కదలికను పరిమితం చేసే మౌలిక సదుపాయాల అడ్డంకులను తొలగించడం వల్ల ఈ ఫీట్ సాధ్యమైనట్లు అధికారులు తెలిపారు. విజయవాడ డివిజన్‌లో మొత్తం 1070.83 కి.మీ రూట్ కిమీ, 2228.35 ట్రాక్ కిమీ (ఆర్‌కెఎమ్ – ఒక మార్గంలో ట్రాక్‌ల సంఖ్య) ఉన్నాయి



**తురగా నాగభూషణం**
సీనియర్ జర్నలిస్ట్



## 55 రాధా తత్త్వం – పరిశీలన

‘గోపీజన వల్లభచరణ్యా శరణం ప్రపద్యే’ అనే షోడశార్ణ మంత్రం, ‘నమో గోపీజన వల్లభాభ్యాం’ అనే దశార్ణ మంత్రం రాధాకృష్ణ మంత్రములని ప్రసిద్ధి. ఈ మంత్రమునకు రుషిహరుడు. ఛందస్సు గాయత్రి. పల్లవీ కాంతుడు దేవత. ‘గం’ అనేది బీజము. ఈ మంత్రమును శివుడు నారదునకు ఉపదేశించి నట్లు పద్మపురాణంలో ఉంది. చిదాదులను, మాయాదికములను గోపనము చేసేది గోపి. ఆమే రాధ. హ్లాదిని. లక్ష్మి, దుర్గ, శచి, వాణి, అనీ పేర్లు. అతడే కృష్ణుడు, నారాయణుడు, ధూర్జటి, వజ్రి, చతుర్వదనుడు అని, చిదాచిదాత్మకమగు జగచ్ఛ్రేణి అంతా ఆ ద్వయమే అని మంత్రార్థం వివరిస్తుంది.

గర్గ భాగవతం కృష్ణుని నాయిక రాధగా చెప్పింది. గోలోకాధిపతియైన కృష్ణుని భార్య రాధ. భూభారాన్ని నివారించేందుకు తాను నంద గోకులంలో పుడుతూ, రాధ జననం కోసం బృందావనం, గోవర్ధన శైలం, యమునా నదిని సిద్ధంచేయవలసినదిగా బ్రహ్మను ఆదేశించాడు. వృషభానునకు కళావతికి సహ్యాజానదీతర గృహంలో రాధ జన్మించినది. రమ రకారముగా, ఆది గోపి ఆకారముగ, ధరిత్రి ధ కారముగా విరజానది ఆకారముగను కూడుకొని ‘రాధ’ అయినదట. ఆమెకు, కృష్ణునకు వివాహము రహస్యముగా జరిగింది. ఇది గర్గ భాగవతంలోని కథ. ఇందులోని గోపికాకృష్ణుల, రాధాకృష్ణుల ప్రణయం స్త్రీ పుంసయో గోద్భవం తుచ్ఛ కామప్రేరిత శారీరక సౌఖ్యస్పృహా సాధనమైన నీచ శృంగారం కాదు. అది మోక్ష కామానికి సంబంధించినది, భరతముని నాట్యశాస్త్రంలో

‘ధర్మకామో ర్ధ కామశ్చ మోక్ష కామస్త దైవచ
స్త్రీంపుం సయోస్తు సంయోగో యం
కామః న తు సంస్మృతః”

అని నాలుగు పురుషార్థములకు సంబంధించిన కామంను వర్ణించారు. బ్రహ్మ భావనతో తుల్యము అని చెప్పదగిన ఈ మోక్షరతి స్థాయికమైన శృంగారమే భక్తి శృంగారంలేక ఉజ్వల భక్తియని పేర్కొంది.

వికటకవిగా ప్రఖ్యాతుడైన తెనాలి రామ కృష్ణుడు ఈ భావనను గ్రహించి మనోహరంగా ప్రబంధీకరించాడు. తన కావ్యంలోని స్త్రీ పాత్రల అన్నింటిని ఉదాత్తంగా, ఆదర్శప్రాయంగా సృష్టించి ప్రబంధాలలోని స్త్రీ పాత్రలు శృంగార మయములు మాత్రమే కావని నిరూపించినాడు. ఇతడు రాధకు కృష్ణునకు మేనరికమును కూడ కల్పించాడు. వెన్నుడు జన్మించడానికి ముందుగా భువన మోహినియగు నొక్క శక్తి నందుని మరది శతగోపునకు జన్మించినది. రాధాకృష్ణులు శివపార్వతుల ప్రతిరూపాలుగా ఆయన చెప్పాలనుకున్నట్లు తెలుస్తోంది. తాను చెప్పదలచిన దానిని అన్యాపదేశముగ సూచించుట మహాకవుల లక్షణము కదా! ఇందలో ఎక్కడ ఆ సంగతిన వాచ్యంగా చెప్పడు. కాని రాధావృత్తాంత ప్రారంభం నుండి అది సూచితమవుతోంది. శివపార్వతుల కథలను ప్రథమంగా కావ్యబద్ధం చేసిన కవికుల గురువు కాళిదాసు కుమార సంభవము తలపునకు వచ్చేలా రాశారు. రాధను వర్ణించునపుడు కాళిదాసుని పార్వతి పాఠకులకు గోచరించెను. కాళిదాసు పార్వతీదేవి అంగాంగ వర్ణన చేసినా భక్తిభావనలో మంత్రశాస్త్రానుసారము చేశాడే కానీ, అశ్లీలంగా చేయలేదు. దేవతామూర్తులను ఆపాద మస్తకము వర్ణించు సంప్రదాయము అచట గోచ రించును. అదే ప్రణాళికను అనుసరించి నాడు రామ కృష్ణుడు.

“అభ్యున్నతాఙ్గుష నఖ ప్రభాభి
ర్నిక్షేపణోద్గ్రమి వోద్గిరన్తా
అజహ్రతుస్త చ్చరణౌ పృథివ్యాం
స్థలర విన్ద్రశ్రియ మవ్యవస్థామ్.”

అని కాళిదాసు పార్వతీదేవి వర్ణనను ఆమె పాదాలను ఎర్రని మెట్ట తామరలతో పోల్చసాగాడు.

**– అనంతలక్ష్మి, జాగృతి, 11.08.1978**

ఆధ్యాత్మికం




## పాండిత్య అతీత వినయ సంపన్నుడు ఆరుణి

అరుణ మహర్షికుమారుడు ఆరుణి. ఈయనను ఉద్దాలకుడనీ వ్యవహరిస్తారు. నిత్యాన్నదాత కావడం వల్ల ‘వాజశ్రవసుడు’ అనీ పేరు పొందాడు. ఉపనిషత్ సాహిత్యంలో గురుత్వాన్ని పరమ పవిత్రమైన బాధ్యతగా స్వీకరించిన చరితార్థులలో ఆయన ఒకరు. తెలియని విషయాలను తెలుసుకోవాలనే ఆసక్తి ఎక్కువ. అంతేకాదు, సందేహాలు నివృత్తి కోసం తన వద్దకు వచ్చే వారికి ఏదో చెప్పడం కాకుండా, తనకు అంతగా అవగాహనలేవనుకున్న, అసాధ్యమైనను కున్న విషయాలను ఇతర మహర్షుల నుంచి తెలుసుకొని వివరించేవాడు. అంటే నిత్య విద్యార్థిగా ఉండేందుకు ఇష్టపడేవాడు. ఈ రుషికి అంతర్యామి తత్త్వజ్ఞానం కలిగింది కానీ దాని స్వరూప స్వభావాలు అంతగా బోధపడలేదట. వాటిని తెలుసుకోవాలనే జిజ్ఞాస నానాటికి పెరుగుతోంది.

ఒకనాడు జనక మహారాజు కొలువులో విద్వత్ సభకు వచ్చిన యాజ్ఞవల్క్యుడు ఇతర మేటి మహర్షు లకు బ్రహ్మజ్ఞానం గురించి వివరించడాన్ని గమ నించిన ఆరుణి తన ధర్మ సందేహాలను ఆయన ముందుంచాడు. జగత్ వ్యాపకమైన అంతర్యామి తత్త్వ

# పరీక్షించ వచ్చిన శివయ్య నిజరూప సాక్షాత్కారం

55




శివతత్త్వాన్ని పార్వతీదేవి తల్లిదండ్రులు, రుషులు, మునులు వారిస్తున్నా ఆలకించక, ఘోర తపస్సు ప్రారంభించింది. ఆమెను పరీక్షించేందుకు మారు వేషంలో శంకరుడు ఆమెతో పూజలు అందుకున్నాడు. "దేవీ! ఇంతసేపు మాట్లాడటంవల్ల మన పట్ల మైత్రి ఏర్పడింది. నేను స్నేహభావంతో మాట్లాడుతున్నాను. శివుని పెండ్లాడాలని నీవు సంకల్పించుకుని పెద్ద పొరబాటే చేశావు. బంగారాన్ని విడిచిపెట్టి కంచును కోరేవారుంటారా? మంచి గంధాన్ని త్యజించి దేహానికి బురదను పూసుకునేవారుంటారా? మత్తేభాన్ని విడిచి వృషభం మీదకు మనస్సును పోనిస్తున్నావు. పవిత్ర గంగాజలాలను విడనాడి నూతి నీటిని తాగగోరుతున్నావెందుకు? భాస్కర తేజాన్ని. త్యజించి ఆకాశాన్నీ, పట్టు బట్టను దూరంగా పిసిరి చర్మాన్ని దర్శించగోరుతున్నావేమి? దేవ సాన్నిధ్యాన్ని విడనాడి రాక్షససామీప్యాన్ని కోరేవారిని తల పింప జేస్తున్నదినీ పని. ఉత్తమోత్తములైన అమర శ్రేష్ఠులను కోరక శంకరునిపై అనురాగం కలిగి ఉండడం లోక విరుద్ధం కదా? కొంచెమైనా ఆలోచించావా? సుమ సమ సుకుమారమై త్రిభువన కమనీయమైన నీ దేహ సౌందర్య మెక్కడ? జటాచితాభస్మధారీ శ్మశాన విహారీ, త్రినేత్రుడూ, భూతనాథుడూ అయిన మహా దేవుడెక్కడ? నీఇంట్లోనే ఉండే అమరగణ మెక్కడ? శివ పార్శ్వదులైన భూతప్రేతాదులెక్కడ? శంకరుని తల్లి దండ్రులెవరో?జాతి యేదో తెలియదు కదా! దిగంబరంగాఉంటాడు. పైగా ఎద్దునెక్కి తిరుగుతాడు. పులితోలు కప్పుకుంటాడు. శౌచంకానీ, ఆచారంకానీ, విద్యకానీ అతనిలో ఏమీలేవు. ఏకాకిగా, విరాగిగా తిరిగే శివుని పెండ్లియాడి నీవు పొందే సుఖ మేముంది?" అని ఇంకా మాట్లాడబోయాడు.

అధికంగా శివనింద చేసే ఆ భూసురుని పలుకులు సహించలేక పార్వతి గద్దించి – "చాలు చాలు, ఇక ఆపు నీ ప్రేలాపన. నేను వినజాలను. శివతత్త్వం నీకు ఎంత వరకూ తెలుసో అర్థమవు తోంది. కపట బ్రహ్మచారివై నీవు ఇలా వచ్చి ఉంటావు. వస్తుతః నిర్గుణుడైన శంకరుడు కరుణా వశుడై సగుణుడవుతూంటాడు. సగుణ, నిర్గుణ – ఉభయాత్మకుడైన శివునికి జాతితో పనేముంటుంది? అనాదియైనవానికి మాతాపితరులుండేదెట్లు? ఆతని వయో ప్రమాణ మింతయని చెప్పగలవారెవరు? ఈ చరాచరజగత్తు అంతా ఆతని నుండే ప్రాదుర్భ విస్తూండగా ఆ మహాత్ముని శక్తిని గురించి అభివర్ణించ గలవారెవరు? నిత్య,నిర్వికార, అవినాశ స్వరూపుడూ సర్వశక్తి మంతుడూ, సర్వగుణాధారుడూ, సనా తనుడూ అయిన దేవాదిదేవుడాయనే. మహాదేవుడు విద్యాహీనుడంటున్నావు. ఈ విద్యలన్నీ ఎక్కడి నుండి వచ్చాయయ్యా? వేదమే నిశ్వాసలుగా గల శంకర భగవానునే విద్యాహీనుడంటున్నావే! శివుడు వినా మరే దేవతనైనా వరించవలసిందిగా నీవు సలహావిస్తున్నావు కదూ! అసలు ఈ దేవత లందరికి దివ్య త్వాన్ని ప్రసాదించినవారెవరు? ఇది ఆ కరుణామయుని దయావిశేషం కాదా? ఆ విశ్వనాథుని ద్వారాల దగ్గర నిలబడియే కదా దేవేంద్రాదులందరూ స్తోత్రాలు చేస్తుంటారు!

ఆయన సేవకుల ఆదేశం లేకపోతే అడుగైనా ముందుకు వేయజాలరు. భక్తజన వశంకరుడైన శంకరుడు అమంగళకర వేషధారుడనియే కదా నీ భావం? ఏ మానవుని జిహ్వపై పరమపవిత్రమైన "శివ" నామం తాండవిస్తూంటుందో? అట్టి భక్తుని దర్శనమాత్రం చేతనే ఆ అపవిత్ర వస్తువులన్నీ పవిత్రమవుతాయి. ఇక ఆ దేవదేవుని మంగళ ప్రభావాన్ని గురించి యేమని వర్ణించగలను? నీవు యే చితా భస్మాన్నైతే నిందించుచున్నావో ఆ చితాభస్మమే తాండవానంతరం శివదేహం నుండి రాలగా దానిని దేవాదిదేవతలందరూ కళ్లకద్దుకుని తమ తలపై ఉంచుకుంటారు. ఆ దేవదేవుని తత్త్వంనీకు ఈ షణ్మాత్రం అర్థం కాలేదన్న విషయం స్పష్టమైంది. ఆ మహాత్ముని గహనతత్త్వాన్ని గుర్తించక నిందించే వాడు తాను సముపార్జించిన అనేక జన్మల పుణ్య ఫలాన్ని క్షణకాలంలో పోగొట్టుకుంటాడు. నీ వంటి శివనిందకుని ఆదరించి నేను పాపమే చేశాను. శివద్వేషుని చూచిన మాత్రంచే సచేల స్నానం చెయ్యాలని శాస్త్రాలు ఘోషిస్తున్నాయి. ఇక ఇక్కడ నేనుండ జాలను. ఈ దుష్టుడు శివుని నిందిస్తూ నా శ్రవణేంద్రియాన్ని అపవిత్రం చేయకుండుగాక! శివద్వేషికి పాపం కలుగకమానదు. ఆ నిందా వాక్యాలను ఆలకించేవాడు కూడ పాప భాగస్వామి అవుతాడు" అంటూ పార్వతి అక్కడ నుండి లేచి వెళ్లపోయింది. ఆమె అడుగులు వేయబోతూండగానే కపట వేషధారియైన శంకర భగవానుడు ఆమెను వారించి పార్వతి నిరంతరం ధ్యానించే రూపంలో సాక్షాత్క రించి– "దేవీ నీ నిశ్చల తపోభక్తులకు నేను సంతు ష్టుడ నయ్యాను. అభీష్టవరాన్ని కోరుకో!" అన్నాడు.

– రాధాకృష్ణమూర్తి,జాగృతి, 30.6.1961

స్వరూపం ఏమిటి? ఇహపరాలను, సర్వభూతాలను అనుసంధించే సూత్రం ఏమిటి? అని వినయంగా ప్రశ్నించాడు. 'దిక్కులను శరీరంగా చేసుకొని వాటిని పాలించే తత్త్వం ఆత్మతత్త్వం. అది తేజోమూర్తులు సూర్యచంద్రులతో పాటు నక్షత్ర మండలాన్ని కూడా శాసిస్తుంది. ఆ తత్త్వం సర్వలోకాలలో, సర్వ భూతాలలో వ్యాపించి ఉంటుంది. అది అన్నిటిని చూస్తుంది, వింటుంది. కానీ ఎవరికి కనిపించదు. అదే అంతర్యామి అయిన నీ ఆత్మ. ఇక, ఇహపరాలతో సర్వ భూతాలను బంధించేది వాయువు. వాయుసూత్రంతో భూతగణం బందీగా ఉంటుంది' అని వివరించడంతో ఆరుణి అజ్ఞానం అంతరించింది. జ్ఞాననేత్రం వెలిగింది. మరొకసారి ఇంద్రద్యుమ్నుడు, సత్యయజ్ఞుడు, ప్రాచీనశాలుడు, బుడిలుడు అనేవారు వైశ్వానర విద్య గురించి తెలుసుకునేందుకు ఆరుణి వద్దకు వచ్చారు. ఈ విషయంలో తనకన్నా మిన్నగా కృషిచేసిన వారు కేకయ దేశాధినేత అశ్వపతి అంటూ, వారిని ఆయన వద్దకు తీసుకువెళ్లాడు. వారితో కలిసి తనూ 'వైశ్వానరాత్మ' గురించి విషయ తత్త్వాన్ని తెలుపుకున్నాడు.

'ఎదిగిన కొద్దీ ఒదిగి ఉండాలి' అనే ఆధునిక సూక్తికి స్ఫూర్తి ఆరుణి. తన ఇద్దరు కుమారులు నచికేతుడు, శ్వేతకేతులలో రెండవ వాడికి గురుకులంలో విద్యా భ్యాసం అనంతరం శాస్త్రజ్ఞానం సాధించానన్న దర్పం, గర్వం అధికం కావడాన్ని గ్రహించాడు ఆరుణి, 'సర్వ విజ్ఞానం అవగతం కావడానికి ఏ విజ్ఞానం అవసరం? రాగద్వేష ప్రధానమైన లోకానికి వాస్తవాధిష్ఠానం పరబ్రహ్మం అని తెలిపే జ్ఞానం గురించి అవగాహన ఉందా?' అని కుమారుడిని ప్రశ్నించి, తన శాస్త్రజ్ఞానం అల్పమైనదని గ్రహించిన కుమారుడికి సత్యశోధనం గురించి వివరించాడు.


– రామచంద్ర రామానుజ

## వివేకానంద సూక్తిశతి

**Let him who has courage in his mind and love in his heart come with me, I want none else.**



హృదయమందు ప్రేమ ఉదయించునెవరిలో
చిత్తమందు ధైర్యశ్రీలు పొంగు
అట్టివారె ధరకు ఆదర్శమూర్తులు
వినుడి స్వామి సద్వివేక వాణి!!



బండిరాజుల శంకర్
ఆలేరు,
9948050608



# అమెరికా అప్పగింతలు.. షరా మామూలే అన్న భారత్

**రెండవసారి అమెరికా అధ్యక్షుడైన డోనాల్డ్ ట్రంప్ అక్కడ అక్రమంగా ఉంటున్న వలసదారులను వారి స్వదేశాలకు సాగనంపుతున్నారు. ఈ నేపథ్యంలో వందమందికి పైగా భారతీయులు అమెరికా యుద్ధ విమానంలో చేతులకు బేడీలు, కాళ్లకు సంకెళ్లతో 40 గంటలు ప్రయాణించి ఫిబ్రవరి 5న స్వదేశానికి చేరుకున్నారు. దీనిపై వచ్చిన విమర్శలకు విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్ జైశంకర్ పార్లమెంట్ సాక్షిగా స్పందించారు. అమెరికా విధివిధానాలకు లోబడి గడచిన 15 ఏళ్లుగా ఇలాగే జరుగుతూ వస్తోందని తెలిపారు. ఈ విషయమై అమెరికాకు తెలియపరిచామని, పిల్లలకు, మహిళలకు అలా చేయవద్దని కోరామని మంత్రి చెప్పారు. 2009 నుంచి ఇప్పటి వరకు 15వేల పైచిలుకు భారతీయులు స్వదేశానికి వచ్చారని తెలిపారు.**

టెక్సాస్ నుంచి104 మంది భారతీయులతో భారత్‌కు బయలుదేరిన అమెరికా సైన్యానికి చెందిన సీ-17 విమానం ఫిబ్రవరి 5, బుధవారం మధ్యాహ్నం 1.55 గంటలకు పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో శ్రీ గురు రామ్‌దాస్ జీ అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగింది. అక్రమ వలసదారులుగా స్వదేశానికి తిరిగి వచ్చిన వారిలో పంజాబ్ వాస్తవ్యులు 33 మంది ఉండగా, గుజరాత్, హరియాణా రాష్ట్రాలకు చెందినవారు 33 మంది చొప్పున ఉన్నారు. మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ నుంచి ముగ్గురు చొప్పున ఉండగా, చండీగఢ్‌కు చెందిన ఇద్దరు అక్రమ వలసదారుల్లో ఉన్నారు. స్వదేశానికి తిరిగి వచ్చిన వారిలో నాలుగేళ్ల చిన్నారి సహా 12 మంది మైనర్లు, 25 మంది మహిళలు ఉన్నారు. 25 ఏళ్ల లోపు వయసున్నవారు 48 మంది ఉన్నారు. పంజాబ్‌కు చెందినవారిలో సంగ్రూర్, గురుదాస్‌పూర్, మొహాలీ, అమృత్‌సర్, పటియాలా, తర్న్‌తరణ్, సవాన్ షహర్, జలంధర్ జిల్లాలకు చెందినవారు ఉన్నట్టు అధికారులు తెలిపారు.

మొదటగా ఈ విమానంలో 205 మంది భారతీయులు స్వదేశానికి తిరిగి వస్తున్నట్టు మీడియాలో కథనాలు వచ్చాయి. చివరకు 104 మంది మాత్రమే తిరిగి వచ్చారు. అమెరికాలో అక్రమంగా ఎంతమంది భారతీయులు ఉంటున్నారనే దానిపై ఆ దేశం నుంచి ఓ అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. అయితే రానున్న రోజుల్లో భారత్‌కు అక్రమ వలసదారులతో అనేక విమానాలు వస్తాయని అమెరికా అధికారులు తెలిపారు. అక్కడి హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ డిపార్ట్‌మెంట్ లెక్కల ప్రకారం అమెరికాలో ఉంటున్న 20,407 మంది భారతీయుల దగ్గర సరైన పత్రాలు లేవు. వీరిలో 17,940 మందిని స్వదేశానికి తిరిగి పంపించడానికి ట్రంప్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.



ఎస్. జైశంకర్

**15 ఏళ్లలో 15,756 మంది తిరుగుముఖం**

అమెరికా అధికారులు వారి దేశంలో అక్రమంగా ఉంటున్న భారతీయులను స్వదేశానికి పంపించడమనేది కొత్తగా జరుగుతున్నదేమీ కాదని విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్. జైశంకర్ ఫిబ్రవరి 6న రాజ్యసభలో అన్నారు. అమెరికా గడచిన 15 సంవత్సరాలుగా అంటే 2009 నుంచి మొత్తంగా 15,756 మంది భారతీయులను స్వదేశానికి తరలించిందని తెలిపారు. ఈ దశాబ్దంన్నర కాలంలో 2019లో అత్యధికంగా 2,042 మంది భారత్‌కు తిరిగిరాగా, ఆ తర్వాతి స్థానంలో 1,889 మందితో 2020 సంవత్సరం నిలిచిందని కేంద్రమంత్రి సభకు వెల్లడించారు. అమెరికా అక్రమ వలసదారులను వారి స్వదేశాలకు తరలించే విధానం ఒక దేశానికి మాత్రమే పరిమితం కాదని, అది అన్ని దేశాలకు వర్తిస్తుందని తెలిపారు. భారతీయుల తరలింపు సందర్భంగా వారి పట్ల అత్యంత అమానవీయంగా అమెరికా వ్యవహరించిందంటూ వచ్చిన విమర్శలపై జైశంకర్ స్పందించారు. ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ - ఐసీఈ అమెరికా నుంచి అక్రమ వలసదారుల ను వారి స్వదేశాలకు తరలించే కార్యక్రమాన్ని చేపడుతుందని తెలిపారు. "ఐసీఈ 2012 నుంచి కూడా అక్రమ వలసదారులను

## విదేశీయుల తరలిం

విదేశీయులుగా గుర్తించినవారిని వారి స్వదేశాలకు సాగనంపడంలో అస్సాం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాన్ని సుప్రీంకోర్టు ఫిబ్రవరి 4న తీవ్రంగా విమర్శించింది. ఆ పని చేయడం కోసమని మంచి ముహూర్తం కోసం వేచి చూస్తున్నారా? అని ప్రశ్నించింది. జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ఉజ్జ్వల్ భూయాన్ లతో కూడిన ధర్మాసనం జాతీయ పౌర పట్టిక - ఎన్ఆర్‌సీ సవరణ సందర్భంగా విదేశీయులుగా గుర్తించి, ప్రస్తుతం నిర్బంధ కేంద్రాల్లో ఉంచిన 63 మంది వ్యక్తులను వారి స్వదేశాలకు పంపించాలని అస్సాం ప్రభుత్వాన్ని ఆదేశించింది.



విమానంలో తరలించే ప్రామాణిక నిర్వహణా విధానాన్ని – ఎస్‌ఓపీ అనుసరిస్తోంది. అప్పటి నుంచే తరలింపు సందర్భంగా వలసదారులపై నిర్బంధాలు (చేతులకు బేడీలు, కాళ్లకు గొలుసులు) కొనసాగుతూ వస్తున్నాయి.

అయితే మహిళలు, పిల్లలకు అలా చేయవద్దని ఐసీఈ కి తెలియపరిచాం. అంతేకాకుండా తరలింపునకు నోచుకుంటున్నవారికి విమానంలో ఆహారం, తదితర నిత్యావసరాలను అందించాలని, అత్యవసర సమయాల్లో వారికి వైద్య సేవలు అందేలా చూడాలని కోరాం. అయితే కాలకృత్యాలు తీర్చుకోవాల్సి వచ్చినప్పుడు మాత్రం వారిపై ఎలాంటి నిర్బంధాలు విధించడంలేదు'' అని మంత్రి వివరించారు.

**కల్ల అయిన కలల లోకం**

అమెరికా దేశానికి బయలుదేరే భారతీయుల్లో అనేక మంది అక్కడ ఆర్థికంగా మెరుగైన అవకాశాలను వెదుక్కుంటూ వెళతారు. స్వర్గధామం లాంటి అమెరికా తమకు ఓ మంచి జీవితాన్ని ప్రసాదిస్తుందని నమ్ముతారు. ఆ దేశంలో ఓ మహానగరంలోకి అడుగుపెడితే చాలు నిలకడైన, భద్రమైన ఉద్యోగం సంపాదించుకొని జీవన స్థితిగతులను బాగు చేసుకోవచ్చుననే భావనలో వారు ఉంటారు. ట్రంప్ రెండసారి అమెరికా అధ్యక్షుడిగా పదవీప్రమాణం చేయడానికి ముందు కూడా అంటే బైడెన్ హయాంలో అక్రమ వలసదారులుగా అమెరికాలో ముద్రవేయించుకొని భారత్‌కు తిరిగి వచ్చినవారున్నారు. అలా తిరిగి వచ్చినవారిలో ఒక్కొక్కరిని అమెరికా పంపించడానికి తాము రూ. 30 లక్షలు నుంచి రూ. 50 లక్షలు ఖర్చు చేసినట్టు పంజాబ్‌లో కొన్ని కుటుంబాలు తెలిపాయి.

అమెరికాకు అక్రమ మార్గాల్లో వెళ్లి తిరిగివచ్చిన 104 మందిలో కొందరి అనుభవాలు అత్యంత దయనీయంగా ఉన్నాయి. అమెరికా వెళుతున్నప్పుడు మార్గమధ్యంలో మృత్యువును అత్యంత దగ్గరగా చూసిన భయానక క్షణాలు, ట్రావెల్ ఏజెంట్లు చేసిన మోసాలు, పదుల లక్షల రూపాయాల్లో పెట్టిన ఖర్చులను కళ్లకు కట్టినట్టుగా చెప్పుకొచ్చారు.

**నెల రోజులకే తిరుగుటపాలో..!**

దలేర్‌సింగ్ అమృత్‌సర్ జిల్లాలో సలేమ్‌పూర్ గ్రామానికి చెందినవాడు. అతడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. భారత్‌లో ఉన్నప్పుడు బస్ డ్రైవర్‌గా పనిచేసేవాడు. అతడ్ని అమెరికా పంపించడం కోసమని అతడి కుటుంబం రూ. 30 లక్షలు ముట్టచెప్పింది. 30 రోజుల క్రితమే అమెరికాలో అడుగుపెట్టిన దలేర్ సింగ్ ఫిబ్రవరి5న అక్రమ వలసదారుగా స్వదేశానికి తిరిగివచ్చాడు.

| యూఎస్ తరలించిన భారతీయుల సంఖ్య (సంవత్సరంవారీగా): | |
|---|---|
| 2009: 734 | 2017: 1,024 |
| 2010: 799 | 2018: 1,180 |
| 2011: 597 | 2019: 2,042 |
| 2012: 530 | 2020: 1,889 |
| 2013: 515 | 2021: 805 |
| 2014: 591 | 2022: 862 |
| 2015: 708 | 2023: 617 |
| 2016: 1,303 | 2024: 1,368 |
| 2025 (ఫిబ్రవరి 5నాటికి): 104 | |

**విమానమని చెప్పి నడిపించారు**

స్వస్థలానికి చేరుకున్న జస్పేల్ తనను సక్రమ మార్గంలో అమెరికా చేరుస్తానని హామీ ఇచ్చిన ట్రావెల్ ఏజెంట్ మోసగించాడని ఆరోపించాడు. సరైన వీసాతో తనను పంపించమని బతిమిలాడుకున్నా కానీ ట్రావెల్ ఏజెంట్ అతడ్ని తప్పుదారి పట్టించాడు. మొత్తానికి రూ. 30 లక్షలతో అమెరికా చేర్చేందుకు ఓ ఒప్పందం కుదిరింది. జస్పాల్ గతేడాది జులైలో విమానంలో బ్రెజిల్ చేరుకున్నాడు. అమెరికా చేరే దాకా విమానంలో ప్రయాణం ఉంటుందని అక్కడివారు అతడికి మాట ఇచ్చారు. బ్రెజిల్‌లో ఆరు నెలలు ఉన్న తర్వాత జస్పాల్‌ను ఏజెంట్ మోసగించాడు. విమాన ప్రయాణానికి బదులుగా చాలావరకు నడకతో అక్రమంగా సరిహద్దులు దాటేలా ఏజెంట్ అతడిపై ఒత్తిడి తెచ్చాడు. కానీ అతడు అమెరికాలోకి అడుగు పెడుతుండగానే సరిహద్దు గస్తీ దళాలు అదుపులోకి తీసుకున్నాయి. తాను స్వదేశానికి తిరిగి రావడానికి ముందు 11 రోజులు పోలీసుల కస్టడీలో ఉన్నట్టు జస్పాల్ చెప్పాడు. తనను స్వదేశానికి

# పునకు ముహూర్తం చూస్తున్నారా?: సుప్రీంకోర్టు

అయితే నిర్బంధంలో ఉన్న వ్యక్తుల స్వదేశీ చిరునామాలు తెలియని కారణంగానే వారిని తరలించలేకపోయామని అస్సాం ప్రభుత్వం వాదించింది. కోర్టు ఈ వాదనను తోసిపుచ్చింది. విదేశీయులను వారి దేశ రాజధాని నగరాలకు తరలించాలని పేర్కొంది. జస్టిస్ ఓకా వాస్తవాలను అణచివేస్తున్నారంటూ అస్సాం ప్రభుత్వాన్ని తప్పు పట్టారు. "మీకు పర్జ్యూరీ నోటీసు జారీ చేస్తాం. బదులుగా మీరు నిష్కళంకంగా బైటపడాలి" అని అన్నారు.

జస్టిస్ భూయాన్ ఒక వ్యక్తిని విదేశీయుడని ప్రకటించిన తర్వాత తీసుకున్న చర్యపై అస్సాం ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎవరినైనా నిరవధికంగా నిర్బంధంలో ఉంచడం రాజ్యాంగంలోని 21వ అధికరణం ఉల్లంఘన కిందకు వస్తుందని తెలిపారు. ఇప్పటివరకు నిర్బంధంలో ఉన్న ఎంతమందిని వారి స్వదేశాలకు తరలించారని జస్టిస్ భూయాన్ ప్రశ్నించారు. జస్టిస్ ఓకా ఈ విషయంలో విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రమేయం లేకపోవడంపై రాష్ట్ర ప్రభుత్వానికి చీవాట్లు వేశారు. "సాయం కోరుతూ మీరెందుకు ఓ ప్రతిపాదనను (విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు) సమర్పించలేదు?" అని ప్రశ్నించారు. విదేశీయులను వెంటనే వారి స్వదేశాలకు తరలించాలని ధర్మాసనం



స్పష్టం చేసింది. దీనికి సంబంధించిన నివేదికను రెండు వారాల్లో సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. కేసు తదుపరి విచారణను ఫిబ్రవరి 25కు వాయిదా వేసింది. ★

తిరిగి పంపిస్తున్న సంగతి తనకేమాత్రం తెలియదని తెలిపాడు. "మా చేతులకు బేడీలు వేశారు. కాళ్లను గొలుసులతో కట్టేశారు. అమృత్‌సర్ విమానాశ్రయానికి చేరుకున్న తర్వాతనే వాటిని తొలగించారు" అని జస్పల్ వాపోయాడు.

**సముద్రంలో బోటు బోల్తా!**

పంజాబ్‌లో హోషియార్‌పూర్ జిల్లా, తహ్లీ గ్రామానికి చెల్లిన హర్విందర్ సింగ్ గతేడాది ఆగస్టులో అమెరికా పయనమయ్యాడు. ఖతార్, బ్రెజిల్, పెరూ, కొలంబియా, పనామా, నికరాగ్వా మీదుగా మెక్సికో చేరుకున్నాడు. ట్రావెల్ ఏజెంట్ హర్విందర్‌తో పాటు మరికొందర్ని సరిహద్దు మీదుగా అమెరికాలోకి తీసుకెళ్లాడు. అందులో భాగంగా సముద్రంలో వారు ప్రయాణిస్తున్న బోటు దాదాపుగా మునిగిపోయినంతపనైంది. అయినా కానీ వారంతా సురక్షితంగా ఒడ్డుకు చేరుకున్నారు. మెక్సికో వెళ్లే ముందు ఐరోపా తీసుకెళతానని సింగ్‌కు అతడి ట్రావెల్ ఏజెంట్ మాట ఇచ్చాడు. సింగ్ తన ప్రయాణం కోసమని రూ.42 లక్షలు ఖర్చు చేశాడు.

**అమెరికా చేరడానికి 17 కొండలు దాటారు..!**

పంజాబ్‌కు తిరిగొచ్చిన ఒకానొక అక్రమ వలసదారు అమెరికా చేరుకోవడానికి వాడే 'డాంకీ రూటు' ను వివరించాడు. దారిలో రూ.50 వేలు విలువచేసే దుస్తులు, తదితర వస్తువులు చోరీ అయ్యాయి. అతడు చెప్పినదాన్ని బట్టి ముందుగా అతడితో పాటుగా మిగిలినవారిని ఇటలీ తీసుకెళ్లారు. అక్కడి నుంచి లాటిన్ అమెరికాకు తరలించారు. ఆ ప్రయాణంలో 15 గంటలసేపు బోటులో వెళ్లారు. 40 నుంచి 45 కి.మీ.ల దూరం నడిచారు. తాము 17 నుంచి 18 కొండలు దాటినట్టు అతడు చెప్పాడు. ఎవరైనా జారిపడితే బతికి బట్టకట్టే అవకాశం లేదు. అలా పడిపోయినవారిని చాలా మందిని తాము





చూసినట్టు తెలిపాడు. ఎవరైనా గాయపడితే వాళ్లను మృత్యువుకు వదిలేసి తాము ముందు వెళ్లినట్టు చెప్పాడు. దారిలో మృతదేహాలు కనిపించాయని తెలిపాడు.

**డాంకీ రూటు అంటే?!**

భారతీయుల్లో అనేక మంది అమెరికా కలను నిజం చేసుకోవడానికి డంకీ రూటు పడతారు. దీన్నే ఇంగ్లీషులో డాంకీ రూట్ అంటారు. ఇది డంకీ అనే పంజాబీ పదం నుంచి వచ్చింది. డంకీ అంటే ఓ చోటు నుంచి మరో చోటుకు గెంతడమని అర్థం. ఈ పద్ధతిలో అనేక దేశాల గుండా ప్రయాణించాల్సి ఉంటుంది. అలా ప్రయాణించేవారు తరచుగా మధ్య అమెరికా దేశాలైన పనామా, కోస్టారికా, ఎల్ సాల్వడార్, గ్వాటెమాల లాంటి దేశాల్లో ఆగుతుంటారు. అక్కడి నుంచి వలసదారులు ఏజెంట్లు, మానవ స్మగ్లర్ల సాయంతో అమెరికాలోకి చొరబడేందుకు ప్రయత్నిస్తారు.

**యూఎస్-కెనడా బోర్డర్‌లో పట్టుబడుతున్న ఇండియన్లు**

ఇటీవలి సంవత్సరాల్లో అమెరికా, కెనడా సరిహద్దు గుండా అమెరికాలోకి ప్రవేశించడానికి ప్రయత్నిస్తున్న భారతీయుల సంఖ్య విపరీతంగా పెరిగిపోయింది. గతేడాది సెప్టెంబర్ 30 నాటికి అమెరికా సరిహద్దు గస్తీ దళం ఈ సరిహద్దు వెంబడి 14 వేల మందికిపైగా భారతీయులను అరెస్టు చేసింది. ఇది మొత్తం అరెస్టుల్లో 60 శాతంగా ఉంది.

– జాగృతి డెస్క్

## భారత్‌లో అరెస్టయిన చొరబాటుదారులు



**జనవరి 30, 2025**

మహారాష్ట్రలో థానే అక్రమ మానవ రవాణా నిరోధక విభాగం పోలీసులు పశ్చిమ థానేలోని మనోర్ పడా ప్రాంతంలో బాంగ్లాదేశ్‌కు చెందిన నలుగురు మహిళలను అరెస్టు చేశారు. అరెస్టయిన వారిని షాజిదా ఖటూన్ (38), రత్నా ఖటూన్(40), షలీనా ముల్లా (50), రేష్మా ధలీ(40)గా గుర్తించారు.

**జనవరి 28**

రాజస్థాన్‌లోని జైపూర్‌లో 500 మంది చొరబాటుదారులను అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో 394 మంది రొహింగ్యాలు కాగా మిగిలినవారు బాంగ్లాదేశీయులు.

**జనవరి 25**

గ్రేటర్ నోయిడాలో నిర్మాణంలో ఉన్న ఓ మొబైల్ ఫోన్ కంపెనీలో పనిచేస్తున్న ముగ్గురు చైనీయులను అరెస్టు చేశారు.

**జనవరి 20**

ముంబైలో నటుడు సైఫ్ అలీ ఖాన్‌పై దాడి కేసులో అరెస్టయిన షారిఫుల్ ఇస్లామ్ ముహమ్మద్ రొహెల్లా అమిన్ ఫకీర్‌ను బాంగ్లాదేశీయుడిగా గుర్తించారు.

**జనవరి 04**

పశ్చిమ ఢిల్లీలోని ఉత్తమ్ నగర్‌లో ఐదుగురు బాంగ్లాదేశీయులను పోలీసులు అరెస్టు చేశారు.

ఢిల్లీ శాసనసభ ఎన్నికల ఫలితాలు అనేక కోణాల నుంచి ప్రాముఖ్యం సంతరించుకున్నాయి. అది చిన్న రాష్ట్రం. కానీ దేశ రాజధాని. అయినా ముఖ్యమంత్రికీ, అసెంబ్లీకీ కూడా మిగిలిన అసెంబ్లీలూ, ముఖ్యమంత్రులకూ ఉండేటంత అధికారాలూ లేవు. అయినా అక్కడ వచ్చిన ఫలితాలు రాజకీయ విశ్లేషకులనూ, దేశ ప్రజలనూ విశేషంగా ఆకర్షించాయి. ఆమ్‌ఆద్మీ పార్టీ వంటి ప్రతికూల శక్తిని ఓడించడం ఎంత అవసరమో సరైన సమయంలో ఓటర్లు నిర్ణయం తీసుకున్నందుకు ఆ ఎన్నికల ఫలితాలు అందరి దృష్టినీ ఆకర్షించాయి. మొదటిసారి అవతలివారు మోసపోవచ్చు. రెండోసారి ఇవతలి వారు మోసం చేయవచ్చు. మూడోసారి ఎవరూ ఎవరినీ మోసం చేయలేరు. ఆమ్ ఆద్మీ పార్టీ, దాని కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ జమిలిగా ఓటమి పాలు గావడం నిజంగా చరిత్ర. ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించినట్టు 'ఆప్'ద నుంచి ఢిల్లీ ప్రజలు బయటపడ్డారు. ఫిబ్రవరి 5న జరిగిన ఢిల్లీ శాసనసభ ఎన్నికల ఫలితాలు 8వ తేదీన వెలువడినాయి. బీజేపీ 48 స్థానాలు, ఆప్ 22 స్థానాలు గెలిచాయి. మూడింట రెండువంతుల మెజారిటీతో బీజేపీ అధికారాన్ని కైవసం చేసుకుంది. దీనితో ప్రస్తుతం బీజేపీ పాలిస్తున్న రాష్ట్రాల సంఖ్య 21కి పెరిగింది.



హస్తినకు వందనం..
విజయోత్సవంలో ప్రధాని నరేంద్రమోదీ

# ఢిల్లీపై కాషాయ పతాకం

'ఢిల్లీలో తనను ఓడించాలంటే నరేంద్ర మోదీ మరొక జన్మ ఎత్తవలసిందే, ఈ జన్మలో మాత్రం సాధ్యం కాదు'(2023) అంటూ గతంలో కేజ్రీవాల్ వేసిన వెర్రి రంకెలతో కూడిన వీడియో తాజా ఫలితాల తరువాత ఒక్కసారిగా దేశం మీదకు వచ్చింది. ఢిల్లీకి తానే శాశ్వత సుల్తాన్‌నీ అంటూ అసెంబ్లీలో అదే కేజ్రీవాల్ గొంతు చించుకున్న నాటి మరొక వీడియో కూడా ఇప్పుడు దేశ ప్రజల దృష్టికి వచ్చింది. కేవలం ఎనిమిది స్థానాలు ఉన్న బీజేపీ ప్రభుత్వాన్ని కూల్చడానికి ఎలా కుట్ర చేయగలదు? ఈ మాత్రం దేశ ప్రజలు ఆలోచించకుండా, తాను ఏది మాట్లాడినా చప్పట్లు కొడతారని కేజ్రీ భావించాడు. అది తప్పని రుజువైంది. అసలు అలాంటి మాటలు ప్రజా ఉద్యమాల నుంచి వచ్చినవారి నోటి నుంచి రావు. బీజేపీ, మోదీలకి వ్యతిరేకంగా అంతర్జాతీయంగా సాగుతున్న కుట్రలో కిరాయి పుచ్చుకుని భారత్‌లో ఆడుతున్న స్వయం ప్రకటిత మేధావుల నోటి నుంచి మాత్రమే వస్తాయి. అంతర్జాతీయ కుట్రదారుల చేతిలో కీలుబొమ్మలుగా మారిన వాళ్ల గొంతు నుంచి మాత్రమే వెలువడతాయి. కేజ్రీవాల్ ముమ్మాటికీ అదే. అవినీతికి వ్యతిరేక ఉద్యమంతో ప్రజాజీవనంలోకి వచ్చిన వాడు చివరికి అవినీతి కేసులతోనే జైలుకు వెళ్లి వచ్చాడు. ఆ వీడియో చూసిన నెటిజన్‌ల స్పందన అద్భుతం. 'కేజ్రీ! ఈ జీవితంలో ఇక నీవు జైలు నుంచి బయటకు రాగలవా?' అరవింద్ కేజ్రీవాల్, డిప్యూటీ ముఖ్య మంత్రి మనీశ్ సిసోదియా కూడా మట్టి కరిచారు. ఆప్ ప్రముఖులు సౌరభ్ భరద్వాజ్, సతేంద్ర జైన్ కూడా ఓడిపోయారు. కేజ్రీవాల్ కుర్చీలో కూర్చోకుండా వేరే కుర్చీ వేయించుకుని కూర్చుని పాలించినందుకు కాబోలు ఆతిశీ మార్లినా కనాకష్టంగా నెగ్గారు. తొలిసారి ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి ఆప్‌కి చేయూతనిచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు దేశంలో అంత అవినీతిపరుడైన ముఖ్యమంత్రే ఉండడని వ్యాఖ్యా నిస్తున్నది. అందుకే ఆయన దారుణంగా ఓడిపోయాడని కూడా ఆ పార్టీ విశ్లేషిస్తున్నది. అవినీతి ముఖ్యమంత్రుల గురించి మాట్లాడే హక్కు కాంగ్రెస్‌కు కనీసం ఉండదు. అందుకే ఒక్క సీటు కూడా ఢిల్లీ ఓటర్లు కాంగ్రెస్‌కు విదల్చలేదు. మొత్తం 70 స్థానాలకు పోటీచేసిన కాంగ్రెస్ 60 చోట్ల ధరావత్తు కోల్పోయింది. షీలా దీక్షిత్ నాయకత్వంలో మూడు సార్లు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పరిస్థితి ఇవాళ ఇది. అటు ఆప్, ఇటు కాంగ్రెస్ రెండింటివి స్వయంకృతాలే.

ఢిల్లీ లిక్కర్ స్కామ్, శీష్ మహల్ ప్రధానంగా ఆప్ ఓటమికి దోహదం చేశాయి. ప్రభుత్వ భవనం శీష్ మహల్‌ను రూ. 33.66 కోట్లతో మరమ్మతు చేయించి అందులో దిగాడు కేజ్రీవాల్. ఒక ఎమ్మెల్యేకి లేదా ముఖ్యమంత్రికి డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు చాలు అని చెప్పిన కేజ్రీవాల్ శీష్ మహల్‌లో నివసించడం పెద్ద వివాదానికే దారి తీసింది. 6,ఫ్లాగ్‌స్టాఫ్ రోడ్‌లోని ఈ బంగ్లాలో భవిష్యత్తులో ఏ బీజేపీ ముఖ్య మంత్రి నివసించరని ఢిల్లీ శాఖ అధ్యక్షుడు వీరేంద్ర సచదేవ్ ప్రకటించడం ఆరోగ్యకర పరిణామం. కేజ్రీవాల్‌ను నేల కరిపించిన శీష్‌మహల్ ప్రస్తుతం ప్రజాపనుల శాఖ అధీనంలో ఉంది. కేజ్రీవాల్ వారసురాలు ఆతీశీ వద్ద నుంచి ఈ భవంతిని స్వాధీనం చేసుకున్న తరువాత లోపల చేయించిన మరమ్మతులపై పీడబ్ల్యుడీ శాఖ ఆడిట్ నిర్వహిం చింది. ఈ ఆడిట్‌లోనే అవినీతి వ్యతిరేక ఉద్యమ నేత కేజ్రీవాల్ బండారం బయటపడింది. ఆ ఖర్చులు, దుబారా చూసి దేశం నివ్వెరపోయింది. దీనినే బీజేపీ ఎన్నికల ప్రచారంలో విరివిగా ఉపయోగించుకుంది. కాంగ్రెస్ కూడా సమయాను కూలంగా కేజ్రీవాల్‌ను అవినీతిపరునిగా చూపించింది. శీష్ మహల్ నమూనాలను తయారు చేయించి,

వాటిని వ్యాన్‌ల మీద ఉంచి ఢిల్లీ అంతటా ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ తిప్పింది. ఈ వ్యూహం కమలం పార్టీకి బాగా ఉపయోగ పడింది. ఒకప్పుడు వీఐపీ సంస్కృతిని ఎడాపెడా విమర్శించిన కేజ్రీ అసలు రంగును ఢిల్లీ ఓటర్లు సరిగా గ్రహించడానికి కూడా ఇది ఉపయోగపడింది. 2013లో మొదటిసారి రామ్‌లీలా మైదానంలో ప్రజలందరి సమక్షంలో ప్రమాణస్వీకారం చేసిన కేజ్రీవాల్ తరువాత ఒక దురహంకారిగా మారిపోయిన సంగతి తెలిసిందే. ఆ ఉత్సవాన్ని తిలకించడానికి దేశంలోని ఇతర ప్రాంతాల నుంచి కూడా జనం వెల్లారంటే కేజ్రీవాల్‌కు ఉన్న ఆకర్షణను అంచనా వేయవచ్చు. కానీ అతడు దగా చేశాడు. ఆ విషయం ఇప్పుడు ప్రతి పౌరుడు అంగీకరిస్తున్నాడు. విపక్షాలే కాదు, మిత్రపక్షాలు కూడా మౌనంగానే అయినా అంగీకరిస్తున్నాయి. పైగా మూడుసార్లు ముఖ్యమంత్రి పదవిని అలంకరించిన షీలా దీక్షిత్‌ను ఓడించి మరీ ముఖ్యమంత్రి కావడం అదనపు ఆకర్షణగా మారింది.

కేజ్రీవాల్ పెద్ద దగా కోరు. 2011-12లలో గాంధేయవాది అన్నా హజారే ప్రారంభించిన అవినీతి వ్యతిరేకోద్యమంతో ఆయన వెలుగులోకి వచ్చాడు. ఇతడు మెగసెసె అవార్డు గ్రహీత. ఆ ఉద్యమంలో ఆశ్చర్యంగా కిరణ్ బేడీ వంటి వారు ఉన్నారు. అయితే కేవలం బీజేపీ వ్యతిరేకతతోనే మనుగడ సాగిస్తున్న ప్రశాంత భూషణ్ వంటి సుప్రీంకోర్టు న్యాయవాది వంటి వారు కూడా చేరారు. అయితే అనతి కాలం లోనే వారందరినీ కేజ్రీవాల్ దూరం పెట్టాడు. ఇలాగే మొదట ఆప్ కోసం అహర్నిశలు పని చేసినవారిలో జర్నలిస్ట్ అశుతోష్ ఒకరు. ఒక లోతైన విశ్లేషణ ఆయన దేశం ముందు ఉంచారు. "రెండు అంశాలు కేజ్రీవాల్‌ను మట్టి కరిపించాయి. ఒకటి 2022 నాటి ఢిల్లీ లిక్కర్ స్కామ్. రెండు శీష్ మహల్. మంత్రులు కావచ్చు, ముఖ్యమంత్రి కూడా కావచ్చు, ఎవరైనా రెండు పడకగదుల ఇంటిలో ఉండవలసిందే అని చెప్పిన కేజ్రీ, ముఖ్యమంత్రి నివాసం పేరుతో శీష్ మహల్‌కు రూ.40 కోట్లతో (ప్రజాపనుల శాఖ ప్రకారం రూ.33.66 కోట్లు) మరమ్మతులు చేయించడం ప్రజలు మెచ్చేది కాదు. రాజకీయాలను మారుస్తానంటూ కేజ్రీ వచ్చారు. కానీ ఆయననే రాజకీయాలు మార్చేశాయి' 'అన్నారు అశుతోష్. వందల కోట్ల లిక్కర్ స్కామ్‌లోనే కేజ్రీ ఐదు మాసాలు జైలులో ఉన్నారు. ఈ స్కామ్ మరక ఒక్క కేజ్రీకే పరిమితం కాలేదు.

ఇంతకీ ఢిల్లీ లిక్కర్ స్కామ్ గురించి మొదట పోలీసులకు ఫిర్యాదు చేసినవారు కాంగ్రెస్ కార్యకర్త కావడమే విశేషం. ఆప్ ప్రభుత్వం రూపొందించిన ఎక్సైజ్ విధానంలో అవకతవకలు జరిగాయని 2022లో నాటి ఢిల్లీ కాంగ్రెస్ అధ్యక్షుడు చౌధురి అనిల్‌కుమార్ ఫిర్యాదు చేయడంతోనే డొంకంతా కదిలింది. దీనినే ఢిల్లీ శాసనసభలో బీజేపీ నేత రామ్‌వీర్ సింగ్ బిధూరి అందుకుని అసెంబ్లీలో గందరగోళం సృష్టించారు. దీనితోనే విస్తృత ప్రచారం వచ్చింది. తమ పార్టీ అసెంబ్లీలో రచ్చ రచ్చ చేసిన తరువాత బీజేపీ నాటి ఢిల్లీ శాఖ అధ్యక్షుడు ఆదేశ్ గుప్తా దీని మీద వీధి ప్రదర్శనలు నిర్వహించారు. దీనితోనే మహిళలలో సగం మంది ఆప్‌కు సలాం కొట్టారన్న అభిప్రాయం ఉంది. ఈ వివాదంలో మొదట ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోదియా, తరువాత కేజ్రీవాల్ తిహార్ జైలుకు వెళ్లారు. వీరి కంటే ముందు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత కూడా ఇదే స్కామ్‌లో జైలుకు వెళ్లారు.

ఇంత ఉదారవాద రాజకీయ సిద్ధాంతంతో నిర్మించిన పార్టీగా అందరూ భావించిన ఆప్‌లో, కేజ్రీ వారసురాలు ఆతిశీ ఆయన కుర్చీలో కూడా కూర్చోలేదు. ప్రమాణం చేసినా కూడా కేజ్రీ కుర్చీ అంటే, ముఖ్యమంత్రి స్థానంలో కూర్చోలేదు. తన నేత కేజ్రీవాల్ పట్ల ఉన్న గౌరవాన్ని ఆ విధంగా ప్రకటించుకోదలిచారు ఆతిశీ. కానీ ఆమె చర్య దేశంలో ఆప్‌ను నవ్వులపాలు చేసింది. ఆప్ అంటే ఉన్నత భావాలు కలిగిన పార్టీ కాదని, బానిసత్వ బుద్ధితోనే ఉందని జనానికి నమ్మకం వచ్చింది. ఉద్యమ పార్టీగా అవతరించి, ప్రభుత్వం స్థాపించింది ఆప్. కానీ త్వరలోనే ఉద్యమం లక్ష్యాన్ని అది వదిలేసింది అన్నదే దాని మీద ప్రస్తుతం మేధావులకు ఉన్న అభిప్రాయం.

ఉచిత విద్యుత్ (200 యూనిట్లు), ఉచిత నీరు (20 కిలో లీటర్లు), ప్రభుత్వ పాఠశాలలకు వైభవం, ప్రభుత్వ ఆసుపత్రులను మెరుగు పరచడం, ఉచితంగా మందులు... ఇవన్నీ కేజ్రీ కురిపించిన వాగ్దానాలు. ఇది స్వల్ప ఆదాయ వర్గాలను బాగానే ఆకట్టుకున్నాయి. కానీ ఇందులో ఏదీ సక్రమంగా జరగలేదు. మహిళలకి ఉచిత బస్ సౌకర్యం కల్పించారు. కానీ అధ్వానంగా మారిన ఢిల్లీ రోడ్లను పట్టించుకోలేదు. పెరుగుతున్న కాలుష్యం గురించి పట్టించుకోలేదు. ఏదైనా కేంద్రం మీదకు తోసెయ్యడమే పని. కేంద్రం అందించే ఆరోగ్య పథకాలను స్వీకరించడానికి ఇతడు నిరాకరించి, తిరిగి మళ్లీ కేంద్రం మీదే విమర్శలు గుప్పించిన ఘనుడు. కరోనా సమయంలో ఢిల్లీ ప్రజలకు ఆక్సిజన్ కోసం ఇతడు సుప్రీంకోర్టును ఆశ్రయించడం, లేని అవసరానికి ఆక్సిజన్ నిల్వ చేయడం కూడా బయటపడింది.

ఇంతకీ ఈ ఓటమికి కేజ్రీ రాజకీయ గురువు అన్నా హజారే ఏమన్నారు? ఆయన సరిగానే స్పందించారు. కేజ్రీ పరాజయం స్వయంకృతమని అన్నారాయన. ఆప్ నేతలు మద్యం విధానం, అక్రమార్జనలతోనే అపకీర్తి పాలై ఓటమిని కొని తెచ్చుకున్నారని ఆ సామాజిక కార్యకర్త వ్యాఖ్యానించారు. మద్యం వివాదం కేజ్రీవాల్‌కు మచ్చ తెచ్చిందని ఆయన నిర్ద్వంద్వంగా వెల్లడించారు. అభ్యర్థుల ఎంపికలో జాగ్రత్తగా ఉండాలని తాను చిరకాలంగా హెచ్చరిస్తున్నా ఆయన పట్టించుకోలేదని ఆయన అన్నారు.

## మిల్కీపూర్‌లో ప్రతీకారం తీర్చుకున్న కమలం




అయోధ్యలోనే బీజేపీ ఓడిపోయిందంటూ విపక్షాలు దేశం మీదకు వదిలిన వక్రభాష్యానికి అత్యంత కఠినంగా కమలం పార్టీ జవాబిచ్చింది. అయోధ్య పరిధిలోని మిల్కీపూర్ అసెంబ్లీ నియోజక వర్గానికి (ఉత్తరప్రదేశ్) ఇప్పుడు జరిగిన ఉప ఎన్నికలో అక్కడ బీజేపీ అభ్యర్థి 61,000 మెజారిటీతో గెలిచారు. ఇంతకు ఆ స్థానం నుంచి పోటీ చేసి గెలిచిన సమాజ్‌వాదీ పార్టీ అభ్యర్థి అవధేశ్ ప్రసాద్, 2024 లోక్‌సభ ఎన్నికలలో ఫైజాబాద్ నుంచి గెలిచారు. దీనితో మిల్కీపూర్‌కు ఉప ఎన్నిక అవసరమైంది. ఇప్పుడు జరిగిన ఈ ఎన్నికలో బీజేపీ అభ్యర్థి చంద్రభాను పశ్వాన్ అత్యధిక మెజారిటీతో గెలిచారు. ఆయన మీద పోటీ చేసిన సమాజ్‌వాదీ అభ్యర్థి అజిత్ ప్రసాద్‌ను ఓడించారు. అజిత్ ప్రసాద్ అవధేశ్ ప్రసాద్ కుమారుడే. పోలింగ్‌కు రెండుమూడు రోజుల ముందు అయోధ్యలో ఒక బాలిక మీద అత్యాచారం జరిగింది. ఉప ఎన్నికలలో గెలుపుకోసం అవధేశ్ దీనిని ఉపయోగించుకుందామని చూశారు. ఓ నా దళిత బాలికా! అంటూ విలేకరుల సమావేశంలో అక్షరాలా గుక్క పట్టి ఏడ్చారు. అయినా ఓటర్లు కనికరించలేదు. ఈ గెలుపుతో విపక్షాల నోళ్లకు తాళం పడినట్టే.

బీజేపీనీ, నరేంద్ర మోదీనీ అధికారం నుంచి దించడం కేజ్రీవాల్ ఆశయాలలో ఒకటి. దీని వెనుక పెద్ద ఆశయాలే ఉన్నాయని తరువాత బయటపడింది. ఖలిస్తానీ ముఠాలలో కొన్నింటికి కేజ్రీ కొమ్ముకాస్తున్న సంగతి ఏనాడో బయటపడింది. అది ఎన్నికల ప్రచారంలో చోటు చేసుకోలేదు. ఇప్పుడు కూడా ఇంకా దాని గురించి చర్చ జరగడం లేదు. పంజాబ్‌లో ఎన్నికల ప్రచారం చేస్తున్నప్పుడు కేజ్రీవాల్ మోగా అనే చోట సిక్కు ఉగ్రవాది గురీందర్ సింగ్/జస్వీందర్ సింగ్ ఇంటిలో బస చేశాడని, ఈ అంశం మీద దర్యాప్తు చేయించాలని అకాలీదళ్ అధ్యక్షుడు సుఖ్‌భీర్ సింగ్ బాదల్ జనవరి 31, 2017న భారత ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసిన సంగతి గుర్తు చేసుకోవాలి. గురీందర్ సింగ్ ఖలిస్తానీ కమాండో ఫోర్స్ నాయకుడు. ఒక కరుడగట్టిన ఉగ్రవాది ఇంటిలో తాను ఎందుకు బస చేసినదీ పంజాబీలకు కేజ్రీ వివరణ ఇవ్వాలని కూడా బాదల్ అప్పుడు కోరారు కూడా. ఖలిస్తానీ కమాండో ఫోర్స్ నాయకుడి ఇంటిలో బస చేయడమే కాదు, కొందరు రాడికల్స్‌తో సమావేశాలు కూడా జరిపాడని, విదేశాలలో ఉన్నవారితో కూడా ఫోన్‌లో మాట్లాడాడని బాదల్ ఆరోపించారు. అంతకు ముందు కేజ్రీ బబ్బర్ ఖాల్సా సంస్థ సభ్యులను కూడా కలుసుకున్నాడని అందుకు కూడా వివరణ ఇవ్వాలని బాదల్ కోరారు.

రైతుల పేరుతో ఢిల్లీలో అల్లర్లకు దిగిన ఖలిస్తానీ శక్తులకు కేజ్రీవాల్ మద్దతు కూడా బహిరంగ రహస్యమే. అప్పుడు కాంగ్రెస్, కమ్యూనిస్టులు, టీఎంసీ కూడా ఖలిస్తానీ శక్తులకు మద్దతు ఇచ్చాయి. కానీ వీరందరికంటే ఎక్కువ మద్దతు ఇచ్చిన వాడు కేజ్రీ. ఎందుకంటే ఆయనకు ఆ శక్తులతో ఉన్న బంధం కూడా లోతైనది. 2015 నాటి ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఖర్చు కోసం పాశ్చాత్య దేశాలలో ఉన్న ఖలిస్తానీ ముఠాలు ఆప్‌కు 16 మిలియన్ అమెరికన్ డాలర్లు విరాళంగా ఇచ్చాయని సిక్స్ ఫర్ జస్టిస్ వ్యవస్థాపకుడు గురు పత్వంత్ సింగ్ పన్నున్ కొద్దికాలం క్రితమే ఒక వీడియోను వైరల్ చేసిన సంగతి తెలిసినదే. ఇప్పుడు ఇతడిని భారత్‌కు రప్పించాలని ప్రయత్నాలు జరుగుతున్నాయి. న్యూయార్క్‌లోని రిచ్‌మండ్ హిల్ మీది గురుద్వారాలో తాను, కేజ్రీవాల్ కలసి తీయించుకున్న ఫోటోను కూడా పన్నున్ విడుదల చేశారు. డిసెంబర్ 7,2014న కేజ్రీవాల్ అమెరికా వచ్చాడని పూర్తి వివరాలు కూడా పన్నున్ ఇచ్చాడు. అప్పుడే కాంగ్రెస్ కూడా కేజ్రీని ఖలిస్తానీ మద్దతుదారుడిగా చిత్రించింది. కేజ్రీ పంజాబ్‌లో ఖలిస్తానీ శక్తులకు మద్దతు ఇస్తూ జాతి వ్యతిరేకతకు పాల్పడుతున్నారని కాంగ్రెస్ నాయకుడు అజయ్ మాకెన్ ఆరోపించారు.

2020లో ఈశాన్య ఢిల్లీ అల్లర్లలో ఆప్ నాయకులు ఉన్నారు. అందులో తాహిర్ హుస్సేన్ ఒకడు. ఆ పార్టీ కార్పొరేటర్. అంకిత్ శర్మ అనే ఇంటెలిజెన్స్ బ్యూరో అధికారిని దారుణంగా చంపిన కేసులో ఇతడు నిందితుడు. తరువాత సాక్షాత్తు ముఖ్యమంత్రి నివాసంలోనే ఆప్‌కు చెందిన రాజ్యసభ సభ్యురాలు స్వాతి మలేవాల్ మీద భౌతిక దాడి కూడా జరిగింది.




కేజ్రీవాల్

పదేళ్ల ప్రభుత్వ వ్యతిరేకత, కేజ్రీవాల్, ఆయన మంత్రివర్గ సహచరుల అవినీతి తాజాగా ఆప్ ఓటమికి కారణాలుగా విశ్లేషకులు చెబుతున్నా, కొన్ని వాస్తవాలు కూడా ఉన్నాయి. కేజ్రీ అహంకారమే అతడిని పదవికి దూరం చేసింది. ఢిల్లీలో తిరుగు లేదన్న అహంభావవే అతడిని మట్టికరిపించింది. అధికారం మత్తులో కేజ్రీ కూరుకుపోయాడు. ఎంత బుజ్జగింపు ధోరణికి పాల్పడి తన అధికారానికే ముప్పు తెచ్చుకున్నా, ఈసారి ముస్లింలలో కొందరు బీజేపీకి ఓటేశారని తేలింది. ముస్లింలు అధికంగా ఉండే ఏడు నియోజకవర్గాలలో ఆరు చోట్ల బీజేపీయే విజయం సాధించింది. ధనికులు ఉండే ప్రాంతాలు, గుడిసెవాసులు ఉండే ప్రాంతాలు కూడా బీజేపీకే ఓటేశాయి. ఇందుకు బలమైన కారణాలు ఉన్నాయి. అది గుర్తించాలి.

కేజ్రీవాల్ వంటి ప్రమాదకర రాజకీయవేత్త ఢిల్లీని పరిపాలించడం దేశానికే అవమానం. ఇంతటి నేర మనస్తత్త్వం ఉన్నవాడు దేశానికి ప్రధాని కావాలని ఆశించడం మరొక ప్రమాద సంకేతం. వీటిని ఢిల్లీ ఓటర్లు గ్రహించడం శుభ పరిణామం. ఉచితాల ఉచ్చులో బిగుసుకుపోతున్న ఎన్నికల వ్యవస్థను బయటకు తీయడం, అందుకు ముల్లును ముల్లుతోనే తీయాలన్న వ్యూహంతోనే ఇంతటి విధ్వంసకారుడిని ప్రజలు ఓడించారు. బీజేపీని గెలిపించారు. ఆప్ ఓటమి ఖాయమని తేలిని తరువాత సచివాలయానికి తాళాలు వేయవలసిందిగా, ఒక్క ఫైల్ కూడా కదలకుండా చూడవలసిందిగా లెఫ్టినెంట్ గవర్నర్ సక్సేనా ఆదేశాలు జారీ చేయడం ఈ పరిస్థితులలో అవసరమే. కేజ్రీవాల్ మీద ఉన్న ఆర్థిక నేరాలకు మాత్రమే దర్యాప్తు పరిమితం కాకూడదు. అతడికి ఖలిస్తానీ శక్తులతో ఉన్న సంబంధం కూడా బయటకు రావాలి. ఇందుకు బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని, న్యాయపరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని భావిద్దాం.

**– జాగృతి డెస్క్**



# తూర్పు పడమర



14



రానురాను అమెరికా జీవితానికి నేను అలవాటుపడ్డాను. ఇక్కడ యూనివర్సిటీలో చదువుకు మాత్రం రెండు నెలల దాకా ఎడ్జస్ట్ కాలేకపోయాను. ఇక్కడ బోధించే పద్ధతులు మన దేశ చదువులు భిన్నాభిన్నంగా ఉండటమే దీనికి కారణం... మొదట్లో పాఠాలు అర్థం కాక ఇండియాకు వచ్చేద్దామనుకున్నాను... కానీ మా ఫ్రెండ్స్ ప్రోత్సాహంతో ఆ సమస్యని అధిగమించాను.

నేనిక్కడ చేరిన ఆరేడు నెలల తరువాత మా నాన్నగారు నాకు పెళ్లి సంబంధం చూసారు. ఆ అబ్బాయి పేరు శ్రీధర్. ఇక్కడే సిలికాన్ వేలీలో పనిచేస్తున్నాడు. అతను ఇక్కడే ఎమ్మెఎస్ చదివి ఉద్యోగంలో చేరాడట. వాళ్లది హైదరాబాదు. అతని తండ్రి రాష్ట్రప్రభుత్వ ఉద్యోగిట. ఎమ్మెస్ అయితే గానీ పెళ్లి చేసుకోననీ నేను మా నాన్నతో చెప్పడంతో ఊరుకున్నారు. కానీ నా చదువు ఇంకో ఆరు నెలల్లో పూర్తవుతుందనగా మళ్లీ నాన్నగారు ఆ సంబంధం గురించి చెప్పి ఆ అబ్బాయి వివరాలు పంపించారు.

నాన్నగారు ఆ వివరాలు పంపిన రెండు రోజుల తరువాత ఆ అబ్బాయి నన్ను కలవడానికి మా ఆఫీసుకి వచ్చాడు. అతని పేరు రవితేజ. అతను వర్జీనియాలో ఎమ్మెస్ చదివానని, సిలికాన్ వేలిలో పనిచేస్తున్నానని వివరాలన్నీ చెప్పాడు. మా స్టాఫ్ అందరి ముందు అతనితో మాట్లాడటం నాకు ఇబ్బంది అనిపించింది.. అందుకే అతన్ని ఇదే కాంటీన్‌కు తీసుకువచ్చాను.

అతను టిఫిన్ తింటూ నా వివరాలన్నీ అడగటం మొదలు పెట్టాడు. నాకు ఎవరైనా బోయ్‌ఫ్రెండ్స్ ఉన్నారా? అనీ అడిగాడు. నేను లేరనీ చెబితే ఉన్నా తనకేమీ అభ్యంతరంలేదనీ చెప్పాడు. ఈ కాలంలో బోయ్‌ఫ్రెండ్స్, గర్‌ఫ్రెండ్స్ కామన్ అనీ చెప్పాడు. ఇక్కడ మనుషులు కేరేపిన్‌గా ఉంటారనీ, జీవితాన్ని బాగా ఎంజాయ్ చేస్తారనీ, తను కూడా జీవితాన్ని ఎంజాయ్ చెయ్యడానికే ప్రాధాన్యత ఇస్తాననీ చెప్పాడు. పెళ్లి చేసుకున్న తరువాత ఇండియా తిరిగి వెళ్లటం జరగదనీ, ఇక్కడే తాను సెటిలవుతాననీ తనకు సెంటిమెంట్లు తక్కువనీ చెప్పాడు. మా ఇంటి వివరాలు, ఆస్తుల వివరాలు అడిగితే నేను ముక్తసరిగా సమాధానాలు చెప్పాను. ఆ తరువాత అమెరికా గురించి చాలా విషయాలు చెప్పి వెళ్లిపోయాడు.

రెండు రోజుల తరువాత అతను మళ్లీ ఆఫీసుకి వచ్చాడు. తన కార్డు ఇచ్చి అవసరం



గన్నవరపు నరసింహమూర్తి



అయితే తన ఆఫీసుకి రమ్మన్నాడు. నేను మళ్లీ అతన్ని కాంటిన్‌కు తీసుకొచ్చి, తరచూ ఆఫీసుకి రావడం బాగుండదనీ, కొలీగ్స్ రకరకాలుగా చెప్పుకుంటారనీ, అర్థం చేసుకొమ్మనీ అతనికి చెప్పాను.

అతను పెళ్లి విషయం మళ్లీ కదిపి తనని పెళ్లి చేసుకోవడం ఇష్టమేనా?అనీ అడిగాడు. నేను నాకు కొంత సమయం కావాలనీ చెప్పి తప్పించుకున్నాను. రెండు రోజుల తరువాత మళ్లీ నాకు ఫోన్ చేసి నా ఇంటి అడ్రస్ అడిగాడు. నేను ఇంటికి రావద్దనీ, అక్కడ తెలుగువాళ్లు ఎక్కువగా ఉన్నారనీ, వాళ్లేమైనా అనుకుంటారనీ చెప్పాను.



కానీ ఆశ్చర్యంగా రెండు రోజుల తరువాత నా ఎడ్రస్ ఎవరి ద్వారానో కనుక్కొని రాత్రి సమయంలో నా ఫ్లాట్‌కు వచ్చాడు. నేను అతన్ని లోపలికి రానీయకుండా రేపు ఆఫీసులో కలుస్తాననీ చెప్పాను. ఆ మర్నాడు అతను మళ్లీ నా ఆఫీసుకి వచ్చినపుడు ఆఫీసుకి రావద్దనీ, పెళ్లి విషయంలో నా నిర్ణయం త్వరలో చెబుతాననీ చెప్పి అతన్ని పంపించి వేసాను.

ఆరోజు నుంచి ఫోన్లో మాట్లాడటం మొదలు పెట్టాడు. నేను ముక్తసరిగా నాలుగు మాటలు మాట్లాడి ఫోన్ పెట్టేసినా వెంట వెంటనే ఫోన్ చేస్తూ ఇబ్బంది పెట్టసాగాడు. మాట్లాడినప్పుడు కూడా ద్వంద్వార్థాల మాటలు, సెక్స్ జోకులు చెబుతుండటంతో నేను ఎంబరాసింగ్‌గా ఫీలై ఫోన్ ఎత్తడం మానివేసాను. ఆ మర్నాడు మళ్లీ ఆఫీసుకి వచ్చి సారీ చెప్పి మళ్లీ ఆఫీసుకి రావడం మొదలు పెట్టాడు.

నాన్నగారికి అతను నా ఆఫీసుకి తరచు వస్తూ ఇబ్బంది పెడుతున్నాడనీ చెబితే త్వరలో పెళ్లి చేసుకోబోతున్న వ్యక్తి ఆఫీసుకి వస్తే తప్పేమిటనీ ప్రశ్నించడంతో ఇంక అతనికి చెప్పడం మానేసేను. వాడి నుంచి ఎలా తప్పించుకోవాలో అర్థం కాక ఒకరోజు అతను ఆఫీసుకి వస్తే ఇప్పట్లో పెళ్లి చేసుకోవడం నాకిష్టం లేదని, కాబట్టి ఆఫీసుకి రావద్దని చెప్పేసాను. అయినా సరే తన కోసం ఆగుతాననీ, ఆరు నెలల తరువాత పెళ్లి చేసుకుందామనీ చెప్పి వెంటబడుతున్నాడు."

చెబుతూ సమీర కొద్దిసేపు మౌనం వహించింది.

"ఇదీ నా సమస్య వంశీ... ఏం చెయ్యాలో అర్థం కాక నీకు ఫోన్ చేద్దామనీ అనుకున్నా నువ్వు ఇండియాలో ఉండి ఏం చెయ్యగలవనీ ఊరుకున్నాను. కానీ అదృష్టవశాత్తూ మొన్న శ్రీరామ్ ఫోన్ చేసి నువ్వు ఏదో సెమినార్ పనిమీద మిసెచూసెట్‌కు వచ్చావనీ చెప్పడంతో నీకు ఫోను చేసాను. నిజంగా నువ్విక్కడికి రావడం నా అదృష్టం. నా సమస్యని ఎవ్వరికీ చెప్పుకోలేక రోజూ నాలో నేనే కుమిలిపోతున్నాను. మా నాన్నకి చెబితే వినడు. పైగా వాళ్లది మంచి కుటుంబమనీ, ఆ అబ్బాయి మంచివాడని, మంచి ఉద్యోగం చేస్తున్నాడనీ చెబుతూ నన్ను ఒప్పించటానికి ప్రయత్నం చేస్తున్నారు. నాకే సమస్య వచ్చినా మనస్ఫూర్తిగా నీకే చెప్పగలను. అది చిన్నప్పట్నుంచి మనం కలిసి పెరగడంవల్లో, నువ్విచ్చిన చనువువల్లో తెలియదు"... అనీ తన సమస్య చెప్పింది సమీర.

"ఆ అబ్బాయి ప్రవర్తించిన తీరుని మీ నాన్నగారికి చెప్పలేకపోయావా? అన్నింటికి భయపడితే ఎలా సమీరా? నువ్వేం చిన్నదానివి కాదు. చిన్నప్పుడు అంటే తల్లితండ్రుల మాట వినక తప్పదు కానీ పెళ్లి వంటి విషయంలో మనమే నిర్ణయం తీసుకోవాలి. ఇందులో ఎవ్వరి ప్రమేయం ఉండరాదు. ఆ అబ్బాయిని నువ్వు నిశితంగా గమనించావు కాబట్టి అతని ప్రవర్తన మీద నీకొక అంచనా ఉండే ఉంటుంది. నా కిష్టంలేదనీ కచ్చితంగా చెప్పెయ్. ఇంక నీ వెంట పడడు. పడితే పోలీసులకి కంప్లైంట్ చేస్తానని బెదిరించు" అనీ చెప్పాను...

"ఇది చాలా సెన్సిటివ్ ఇష్యూ వంశీ... నాన్నగారు వినరు. అతను మంచివాడు కాదనీ తన ప్రవర్తన చూస్తే తెలుస్తోంది. తన గురించి తెలుసుకుంటే అప్పుడు నాన్నగారికి చెప్పవచ్చు. అందుకనీ నేను వివరాలు నీకిస్తాను . నువ్వు హైదరాబాద్ వెళ్లినపుడు తనగురించి కనుక్కో. తనను పెళ్లి చేసుకోవడం అయితే జరగని పని కానీ మా నాన్న బాధ పడకుండా చెప్పాలి..." అంటూ అతని వివరాలున్న కాగితాన్ని

**'జాగృతి' నిర్వహించిన స్వర్గీయ కొండపాక కిషన్‌రావు స్మారక నవలల పోటీలో ద్వితీయ బహుమతి పొందిన రచన**

నాకిచ్చింది.

"సమీరా! నువ్విక్కడే ఉండిపోతావా?" ఆమెను అడిగాను;

"ఈ దేశం, ప్రజలూ, నాగరికత, అభివృద్ధి, డబ్బు అన్నీ బాగున్నాయి. కానీ మన జన్మభూమికి వేల మైళ్ల దూరంలో, మన కావలసిన వాళ్లకి దూరంగా ఉండటం నాకెందుకో ఇష్టం లేదు. కొన్ని రోజుల తరువాత వచ్చేస్తాను. నాకు నువ్వు ఈ సహాయం చెయ్యి" అనీ చెప్పింది.

"తప్పకుండా సమీరా! నిన్న శ్రీరామ్ వచ్చి.. అతని భార్య గృహహింస కేసు పెట్టిందనీ చెప్పాడు. అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు బాగుంటాయి కానీ చాలా మంది పెళ్లి విషయంలో ఫెయిలవుతున్నారు. అమెరికాలో ఉండాలన్న కోరికతో తమకు అనుకూలమైన సంబంధాలు కాకుండా ఇక్కడ ఉండేందుకు అనువైన వాళ్లని పెళ్లి చేసుకోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దానికి తోడు ఈ తరం తల్లితండ్రులు కూడా పిల్లలకు నైతిక విలువలు నేర్పటం లేదు. పెళ్లి అయిన తరువాత అత్త మామలు శత్రుత్వం నూరిపోస్తున్నారు. తమ కొడుకు తమతో ఉండొచ్చు కానీ కూతురి అత్తమామలు ఆమెతో ఉండకూడదనీ చెబుతునారు. భర్త ఎదురు తిరిగితే గృహహింస కేసులు పెట్టమనీ తల్లితండ్రులే ఆడపిల్లల్ని ప్రోత్సహిస్తున్నారు. ఒకసారి గృహహింస కేసు పెడితే అది విడాకులకు దారి తీస్తుంది. 30 ఏళ్లకు విడాకులు తీసుకుంటే ఇంక భావి జీవితం ఎలా అన్న వివేకం ఆడపిల్లలు కోల్పోతున్నారు. స్త్రీకి స్వేచ్ఛ ముఖ్యమైనా దాన్ని తెగే దాకా లాగకూడదన్న స్పృహ కోల్పోతునారు"

"ఒకవేళ అబ్బాయి చెడ్డవాడైతే విడాకులు తప్పు కాదు. కానీ సర్దుబాటు చేసుకునేటంతటి చిన్న సమస్యలకు కూడా విడాకులే పరిష్కారం అన్న ఆలోచన మంచిది కాదు..." అనీ చెప్పాను.

"శ్రీరామ్ నాకు కూడా ఫోన్ చేసి జరిగిన విషయాలన్నీ చెప్పాడు. అతని భార్య పెళ్లయిన సంవత్సరానికే అతని మీద గృహహింస కేసు పెట్టిందని, తన తల్లితండ్రులు ఆ కేసువల్ల చాలా ఇబ్బందులు పడ్డారని చెప్పాడు" అంది సమీర.

(సశేషం)


భూమిక

ప్రాణం అనేది దీపం. దానిని వెలిగించడమే దైవత్వం. ప్రాణదానం అంటే అవయవదానం కూడా! కన్ను తెరిస్తే జననం, మూస్తే మరణం. ఈ మధ్యలోనిదే జీవితం. జీవితాన్ని శాశ్వతం చేసుకోవడం కొందరికే సొంతం. వారి అభిమతం ఇతరుల హితం! మానవత గుబాళించాలన్నా, దేవతత్వం ప్రత్యక్షం కావాలన్నా వారే. అలాంటి వనితామూర్తులెందరో! వారంతా మరణంలోనూ ప్రాణప్రదాతలు. ప్రాణదీపాల్ని వెలిగించిన ధన్యచరితులు. ఎనిమిదేళ్ల క్రితం సరిగ్గా ఫిబ్రవరిలోనే ఒకనాడు... దాదాపు పాతికేళ్ల యువ వాహన చోదకుడు ప్రమాదవశాత్తు పెద్ద భారీవాహనం టైర్ల కింద పడడంతో శరీరం రెండు ముక్కలుగా విడివడింది! శిరస్త్రాణంవల్ల తలఛిద్రం కాలేదు. తను బతికింది అతికొద్దిసేపే. 'నా దేహంలో పనికొచ్చే అవయవాలన్నిటిని ప్రాణాప్రాయంలో ఉన్నవారికి దానంగా అందజేయండి'... అన్నది ఆతని చివరి కోరిక. ఇటువంటి సందర్భమే ఈ మధ్య మరొకటి. పాతికేళ్లలోపు వయసు గల అమ్మాయి... పేరు భూమిక. ఆంధ్రప్రదేశ్‌లోని సత్యసాయి జిల్లాకు చెందిన ఆమె తెలంగాణ రాజధాని భాగ్యనగరిలో వైద్యురాలు. ఇతరుల ప్రాణాలను కాపాడటమే వృత్తిగా జీవించిన ఆమె ఒకరోజు తన వాహనం అదుపు తప్పి, ప్రమాదం పాలై చికిత్స పొందుతూ, తిరిగి రాని/రాలేని లోకానికి తరలి వెళ్లింది. 'అవయవ దానం అన్నిటికన్నా మిన్న' అని ఆమె అమ్మానాన్నలకు, మిత్రులకీ చెప్పుండేది. ఆ ప్రకారమే... ఆమె గుండె, కాలేయం, మూత్రపిండాలు, ఊపిరితిత్తుల దానంతో ఐదుగురు పునర్జన్మ పొందారు.

# అవయవ దానంలోనూ

ఒక దీపం ఎన్నో దీపాన్ని వెలిగిస్తుంది. ఒకరు చేసే అవయవదానం ఆర్తులకు ప్రాణప్రదానం అవుతుంది. అవయవమార్పిడి వైద్యవిధానం మన దేశంలో రూపురేఖలు సంతరించుకుని నాలుగు దశాబ్దాలు దాటింది. మనం 'స్వస్థ సమాజం' అంటుంటాం. ఆరోగ్యభారతం గురించి చదువుతాం, రాస్తాం, వింటాం, మాట్లాడుతాం.

'కొన ఊపిరులకు ఊపిరులూదడం' అంటాం కదా! అవయవదానం అంటే సరిగ్గా అదే. అందుకే 'జీవన్‌దాన్' సంస్థ కార్యకలాపాలు విస్తరిస్తూ వస్తోంది. ఆన్‌లైన్ వ్యవస్థతో అనేకానేక వైద్యశాలల అనుసంధానం. అందులో భాగంగా ప్రత్యేకించి రెండు తెలుగు రాష్ట్రాల నుంచి బాధిత ఆప్తుల సమ్మతితో అవయవ సమీకరణ జరుగుతోంది.

గతాన్ని పరిశీలిస్తే – శ్రీకాకుళంలోని సచివాలయ ప్రాంతంలో 23 ఏళ్ల అమ్మాయికి ఓనాడు రోడ్డు ప్రమాదంలో 'బ్రెయిన్ డెడ్'అయింది. రైతు కుటుంబంలో పుట్టిందామె. చక్కగా చదివి, ప్రతిభతో పరీక్షల్లో మంచి ర్యాంకు సాధించింది. రెవిన్యూ అధికారిగా బాధ్యతలు నిర్వహించింది. ప్రమాదవశాత్తు తీవ్రగాయాలకు లోనై మరణించే తరుణంలోనూ మరో ఐదుగిరికి అవయవ దానశీలిగా వెలిగింది.

ఆ తల్లిదండ్రులకు ఇద్దరూ అమ్మాయిలే. పెద్దమ్మాయి మౌనిక– ఒకరోజు విధి నిర్వహణకు వెళ్తూ ప్రమాదం పాలైంది. బ్రెయిన్‌డెడ్ పరిస్థితి దాపురించింది. పుట్టెడు దుఃఖంలోనూ అమ్మా, నాన్నా ఆమె అవయవ దానానికి సమ్మతించారు. గుండె, మూత్రపిండాలు, కళ్లను సేకరించిన వైద్యనిపుణులు రోడ్డు, వాయు మార్గాల ద్వారా తరలించి అవసరార్థులకు అమర్చారు. 'మా అమ్మాయి – చనిపోలేదు. బతికే ఉంది.'...ఇవి ఆ తల్లిదండ్రులు నోట వెలువడిన దుఃఖంతో కూడిన సంతృప్తికర మాటలు.

దేశ రాజధాని నగరంలోని ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎయిమ్స్) చరిత్రలో చిరస్థాయిలో నిలిచిన సందర్భం ఒకటుంది. రోల్ అన్ ఆరేళ్ల బాలికపై దుర్మార్గులు కాల్పులు జరిపారు. ఒక తూటా ఆమె తలలోకి దూసుకెళ్లింది! బాలిక కోమాలోకి వెళ్లిపోయింది. మెదడు పూర్తిగా దెబ్బతింది! బ్రెయిన్ డెడ్ (జీవచ్ఛవ) దుస్థితి.

ఏం చేయాలి? ఎలా వ్యవహరించాలి?

వైద్యులు ముందుకొచ్చారు. పాప కుటుంబికులతో మాట్లాడారు. అవయవ దానానికి ఒప్పించగలిగారు. సీనియర్ న్యూరో సర్జన్లు కీలక భూమిక వహించారు. ఫలితంగా– ఆ బాలిక గుండె కవాటం, లివర్, కిడ్నీలు, కార్నియాలు దానక్రియలోకి చేరాయి. అంత చిన్నపిల్ల – అవయవదాత చరిత్రలో ఇంకెవరు ఉంటారు?

'ఆరేళ్ల నా కూతురు నాకు లేకుండాపోయింది. తిరిగి తీసుకురాలేం. కానీ అవయవాల్ని దానం చేయడంవల్ల... ఇతరుల్లో జీవించి ఉందని తండ్రిగా అనుకుంటాను' హరానారాయణ్ అంటున్నప్పుడు ఆయన కళ్ల నుంచి నీళ్లు జలజలరాలాయి. 'నువ్వు పోయి ఇంతమందిని బతికించావా అమ్మా' అంటున్నప్పుడూ ఆయనలో దైవత్వం ప్రతిఫలించింది.

ప్రమాదాలు ఎప్పుడు ఏ రూపాన కబళిస్తాయో ఎవరికీ తెలియదు. రెప్పపాటులోనే మృత్యుకాట్లు కొన్ని. వైద్యశాలల్లో చికిత్సలు జరిగినా దక్కని ప్రాణాలు మరికొన్ని.

మూత్రపిండాలకు రక్తమార్పిడి చికిత్సలతో లక్షల మంది ఇప్పటికీ వైద్యశాలల్లో ఉంటున్నారు. సకాలంలో ఆదుకునే ప్రాణదాతలు బయట ఏ కొద్దిమందో! బాధితుల్లో వేలాది మందికి అత్యవసర



మోనిక



రోలీ

# అతివలే ముందంజ

> ఆజాదీకా అమృత మహోత్సవ్ (భారత స్వాతంత్ర్య 75వ వార్షికోత్సవ వైభవం) తరుణంలో అవయవదానం ప్రక్రియను 'ప్రజా ఉద్యమం'గా ప్రాచుర్యాన్ని తెచ్చారు. ఆ ప్రచార, ఆచరణ సందర్భాల్లో విరివిగా పాల్గొన్నదీ అతివలే! మధ్యప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం ఆ మధ్య ముఖ్య నిర్ణయం ప్రకటించింది. 'సజీవ అవయవ దానానికి జీవిత భాగస్వామి అనుమతి తప్పనిసరిగా ఉండాలా' అంటే ఉండనవసరం లేదని ప్రకటించింది. నాడు దాతగా ముందుకు వచ్చిన మహిళను భోపాల్ ఆస్పత్రి అధికార కమిటీ నివారించింది. ఆమె భర్త నుంచి అనుమతి పత్రం పొందాల్సిందేనని పట్టుబట్టింది ఆశిస్తున్న అవగాహన స్థాయి పల్లెలకు ఇంకా చేరనే లేదు!

చికిత్సలు, వైద్యం అంది తీరాల్సిన ఆగత్యమున్నా, అవయవమార్పిడి అనేది వందల్లోనే సాధ్యమవుతోంది.

జీవచ్ఛవ స్థితిలో ఉన్న కొందరి శరీర అవయవాల దానాన్ని వారి కుటుంబ సభ్యులు అనుమతించడం ప్రాణదాన పరిణామక్రమమే! అటువంటి దాతల సంఖ్య పెరుగుతున్నా, జరిగింది కొంతే, జరగాల్సింది ఇంకా ఎంతో ఉంది. అవయవ, కణజాలదాతల కొరతవల్లనే ఏటా వేలమంది మరణిస్తున్నారు. అంతే సంఖ్యలో నరకయాతన అనుభవిస్తున్నారు.

ఒకదాత ఎనిమిది మంది ప్రాణాలను కాపాడే అవకాశముంది. జీవితాశను కోల్పోయినవారికి అదొక పునర్జన్మ. అవయవ దాతృత్వంపై అవగాహన పెంచేందుకు ప్రభుత్వంతోపాటు స్వచ్ఛంద సేవా సంస్థలు ఎంత కృషి సాగిస్తున్నా ఆ అవగాహన ఆశించిన స్థాయి పల్లెలకు చేరడం లేదు! ప్రయోజనం కొంతవరకే ఉంటుంది. మరణభయం మనిషిని ప్రతినిమిషం చంపేస్తుంది! మరణం గురించిన అవగాహన మాత్రమే ఆ వ్యక్తిని జీవించేలా చేయగలుగుతుంది.

మరణ దశకు చేరినవారి నుంచి అవయవాలు తీసి అవసరమైన వారికి అమర్చే పూర్తిస్థాయి సాంకేతికత చాలా వైద్యశాలలకు లేదు. ఇదొక జీవితకాల సమస్య. దీనికితోడు చికిత్స నిపుణుల కొరత, కొన్నిసార్లు మధ్య దళారుల బెడద, వైద్య, వైద్యపత్రాల తారుమారు వంటి తీవ్రస్థాయి ఇబ్బందులు ఉండనే ఉన్నాయి. ఇంతేకాకుండా....

1. అవయవదాతగా నేను ఎందుకు మారాలి?
2. అసలు బ్రెయిన్‌డెడ్ అనేది ఎవరు ఎలా నిర్ధారిస్తారు?
3. వైద్యుల మాటలనే పరిపూర్ణంగా నమ్మడమెలా?
4. మెడికో లీగల్ కేసుల మాటేమిటి?


ఇలా ఎన్నెన్నో ప్రశ్నలు, సందేహాలు, అనుమానాల పరంపరం!

ఏవి ఏ విధంగా ఉన్నా, జీవనదానం వెల్లివిరుస్తూనే ఉంది. ఉంటోంది. అవయవదాన క్రియలో 2023లో మహిళల సంఖ్య ఎక్కువ. తుదిదశలో అవయవ వైఫల్యంతో వ్యథ చెందేవారికి నూతన జీవితాన్ని ప్రసాదించింది. దాతల్లో అధికులు స్త్రీలేనని భారత ప్రభుత్వ ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ గణాంకాల నివేదికను బట్టి తెలుస్తోంది.

ఆజాదీకా అమృత మహోత్సవ్ (భారత స్వాతంత్ర్య 75వ వార్షికోత్సవ వైభవం) తరుణంలో అవయవదానం ప్రక్రియను 'ప్రజా ఉద్యమం'గా ప్రాచుర్యాన్ని తెచ్చారు. ఆ ప్రచార, ఆచరణ సందర్భాల్లో విరివిగా పాల్గొన్నదీ అతివలే! మధ్యప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం ఆ మధ్య ముఖ్య నిర్ణయం ప్రకటించింది. 'సజీవ అవయవ దానానికి జీవిత భాగస్వామి అనుమతి తప్పనిసరిగా ఉండాలా' అంటే ఉండనవసరం లేదని ప్రకటించింది. నాడు దాతగా ముందుకు వచ్చిన మహిళను భోపాల్ ఆస్పత్రి అధికార కమిటీ నివారించింది. ఆమె భర్త నుంచి అనుమతి పత్రం పొందాల్సిందేనని పట్టుబట్టింది (ఇంతకీ ఆమె తన కిడ్నీని దానం చేస్తానంది. తన సోదరుడికే). మానవ అవయవాల, కణజాలల్లో మార్పిడి చట్టాన్ని 1994లో రూపొందించారు. ఆ ప్రకారం చూస్తే జీవిత భాగస్వామి అనుమతి తప్పనిసరి అనే నిబంధన ఏదీ లేదన్న మాట. అయితే, సమయ సందర్భాలను అనుసరించి మార్పు చేర్పులు చోటు చేసుకుంటున్నాయి.

సమస్తాన్నీ గుట్టలుగా కుమ్మరించినా, పోయిన ప్రాణం తిరిగి రాదు. మరి అవయవదానంలో ప్రాణం పోయగలిగిన శక్తి మనిషికే ఉంది. మహిళా దాతలు అధిక సంఖ్యలో ముందడుగు వేయడమే స్ఫూర్తిమంతం, మంత్రం. దాతలుగా పురుషులు, మహిళలు సమానులే. మహిళలే ఈ సామాజిక మానవీయ మహోద్యమానికి ముందు వరసన నిలవడం చారిత్రక సత్యం.

వనితాశక్తి అన్నది అందుకే! దాతృత్వం అంటే వారిదే!



**జంధ్యాల శరత్‌బాబు**
సీనియర్ జర్నలిస్ట్

# అమ్మ భాషకు

**అంతర్జాతీయ మాతృభాషాదినోత్సవానికి ఇది రజతోత్సవం. ప్రపంచంలోని స్థానిక, దేశీయ భాషల పరిరక్షణ కోసం ఐక్యరాజ్యసమితి విద్యా విజ్ఞాన సాంస్కృతిక సంస్థ (యునెస్కో) ఫిబ్రవరి 21, 2000 నుంచి ఈ దినోత్సవాన్ని అమలు చేస్తోంది. నేటి బాంగ్లాదేశ్, నాటి తూర్పు పాకిస్తాన్‌వాసులు బెంగాలీని (బంగ్లాను) తమ మాతృభాషగా గుర్తించాలని చేసిన విన్నపాన్ని ఆ ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. దాంతో ఫిబ్రవరి 21,1952న ఢాకాలో నిరసన ప్రదర్శన నిర్వహించిన విశ్వవిద్యాలయం విద్యార్థులపై ఆ ప్రభుత్వం కాల్పులకు తెగబడింది. ఆరుగురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. అమరుల స్మృతిగా మాతృభాషా దినోత్సవం ప్రకటించా లని ప్రత్యేక దేశంగా ఆవిర్భవించినప్పటి నుంచి బాంగ్లాదేశ్ వినతులను కొనసాగిస్తూనే వచ్చింది. నవంబర్ 17,1999న పారిస్‌లో జరిగిన యునెస్కో సాధారణ సమావేశంలో మరోసారి ప్రతిపాదించింది. యునెస్కో ఫిబ్రవరి 21వ తేదీని అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవంగా ప్రకటించింది, 2000వ సంవత్సరం నుంచి అమలు చేస్తోంది.**




ప్రపంచవ్యాప్తంగా భాషా వైవిధ్యాన్ని కాపాడడం, స్థానిక భాషలు, సంస్కృతుల పరిరక్షణ,వాటికి ప్రోత్సాహం, మాతృభాషలో విద్యాభివృద్ధికి చర్యలు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ ప్రధాన ఉద్దేశ్యం. అది ఏ మేరకు నెరవేరుతోందనే అంశాన్ని విహంగ వీక్షణంగా విశ్లేషించుకుంటే... ప్రాథమిక విద్యా బోధన మాతృభాషలోనే సాగాలని, అదే శాస్త్రీయ విధానమని అనేక సంఘాలు (కమిషన్‌లు) చేసిన సూచనలు అమలుపై ఆత్మవిమర్శలు అవసరం. ప్రతి నాగరిక జాతికి మాతృభాష ఉంది. ఆ భాషా జాతులు పరస్పర ఆధారితాలు. జాతి ఉన్నతికి భాష కారణమైతే, భాషకు జాతి వల్ల గుర్తింపు లభిస్తుంది. తెలియని విషయాలను అవగతం చేసేది విద్య. అదీ మాతృభాషలో ఉండడం శాస్త్రీయత. అందుకు భిన్నంగా వ్యవహరిస్తూ మాతృభాషను నిర్లక్ష్యం చేయడం జీవ విధ్వంసం కిందికే వస్తుందని భాషావేత్తలు అంటారు. విద్యా విధానంలో మాతృభాషకు అవకాశం లేనప్పుడు సంబంధిత భాషతో పాటు ఆ జాతి సంస్కృతి కూడా అస్తిత్వం కోల్పోయే ప్రమాదం ఉంది. 'మాతృభాష అమ్మ పాల వంటిది. శైశవ దశలో అమ్మపాలలాంటి పుష్టికరమైన ఆహారం లేనట్లే, అభిప్రాయ వ్యక్తీకరణకు మాతృ భాషకు మించిన సాధనం లేదు. ఇతర భాషల్లో ప్రవేశం ఉన్నప్పటికీ, సొంత భాషల్లో మాదిరిగా సంపూర్ణ భావవ్యక్తీకరణ సాధ్యం కాదు' లాంటివి విశ్లేషణలకు, ప్రకటనలకే పరిమితమవుతున్నాయి.



**డా॥ ఆరవల్లి జగన్నాథస్వామి**
సీనియర్ జర్నలిస్

ఒక పరభాషను నేర్చుకోవడానికీ, ప్రాథమిక విద్య దశలోనే దానిని మాతృభాష స్థానంలో బోధనా మాధ్యమంగా ప్రవేశ పెట్టడానికి తేడా ఉంది. జపాన్, జర్మనీ, చైనా, కొరియా, కొన్ని ఐరోపా దేశాల్లో బోధన, పాలనా వ్యవహారాలు మాతృభాషలలోనే నిర్వహిస్తూ, ఏదో ఒక విదేశీ భాషను ఒక అంశం (సబ్జెక్టు)గా బోధిస్తారు. అక్కడ సొంతభాష వినియోగం వల్ల ప్రగతికి ప్రతిబంధకాలు ఏర్పడినట్లు దాఖలాలు లేవు. మనదేశంలో, అందునా ఇతర రాష్ట్రాలతో పోల్చి చూస్తే తెలుగు రాష్ట్రాలలో అందుకు భిన్నమైన పరిస్థితి. అక్షరాభ్యాసం నుంచే ఆంగ్లంలో బోధనకు అధిక ప్రాధాన్యం ఇస్తున్న సంగతిని ప్రత్యేకంగా ప్రస్తావించనవసరం లేదు. ప్రాథమిక విద్య మాతృభాష మాధ్యమంలో సాగాలన్న నూతన విద్యా విధానం నిబంధన చాలా రాష్ట్రాల్లో పూర్తి స్థాయిలో అమలు కావడం లేదు. అసలు అలాంటి ఒక విధానం, నిబంధన ఉందన్న విషయమే తెలియనట్టుగా ఉంది.

విద్య, పాలన, న్యాయస్థానాలు, సమాచార రంగం తదితర అన్ని వ్యవస్థల్లోనూ మాతృభాష వ్యవహార భాషగా ఉండటం సమాజాభివృద్ధికి, భాషా వికాసానికి ఉపకరిస్తుంది. ఇటీవలి కాలంలో న్యాయ స్థానాలు మాతృభాషల్లో తీర్పులు వెలువరించడం శుభపరిణామం.

మరోవంక ప్రపంచీకరణ ప్రభావం అమ్మ భాష ఉనికికి అశనిపాతమవుతోంది. ముఖ్యంగా అది తెలుగు భాషా సంస్కృతుల పట్ల తీవ్ర ప్రభావం చూపుతోంది. ఉద్యోగ, ఉపాధులకు ఆంగ్ల భాషే శరణ్యమన్న భ్రమలో, మానసిక స్థితిలోకి అత్యధికులు వెళుతున్నారు. ఆర్థికాంశాలు, చాలీచాలని సంపాదన లాంటి అంశాలతో నిమిత్తం లేకుండా పిల్లలను ఆంగ్ల మాధ్యమంలో, కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదివించాలన్న ఆరాటం కన్నవారిని పరుగులు తీయిస్తోంది. సంపన్న, ఎగువ మధ్య తరగతుల పిల్లలు ఆంగ్ల మాధ్యమ ప్రైవేటు బడులలో చదువుతుంటే, సగటు (దిగువ) కుటుంబాలు, పేదలు చిన్నారులు తెలుగు మాధ్యమంలోనే ఎందుకు చదవాలనే ప్రశ్న ఇటీవలి కాలంలో ఎదురవు తోంది. అన్ని రకాల విద్యా సంస్థలలో ప్రాథమిక విద్యా మాధ్యమంగా మాతృభాష ఉంటే ఈ ప్రశ్నకు ఆస్కారమే ఉండదు. అదీగాక, తెలుగు మాధ్యమంలో,

# ఆదరణ ఎంత?

వీధి బడులలో చదివిన వారిలో నాటి, నేటి తరంలోనూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అత్యున్నత హోదాలు, పదవులు పొందారు, పొందుతున్నారనే అంశం పట్టకపోవడం శోచనీయం.

ఆంగ్ల మాధ్యమం విద్యార్థులు/అభ్యర్థులు తాము కోరుకుంటే స్థానిక భాషల్లో పరీక్షలు రాసేందుకు యూజీసీ ఆమోదం తెలిపింది. కానీ ఆంగ్లంపై మోజు కొద్దీ విద్యా ర్థులు, తల్లిదండ్రులు ఆ అంశాలను సరిగా ఉపయోగించు కోవడం లేదని అధ్యయనాలు చెబుతున్నాయి. తరగతి గదులలో తెలుగు మాట్లాడిన చిన్నారులను దండించిన ఉదాహరణలు ఉన్నాయి. మా పిల్లలకు తెలుగు మాట్లాడడం, చదవడం, రాయడం రాదు' సగర్వంగా చెప్పుకొనే వారికీ కొదవలేదు ఈ పరిస్థితులలో మాతృభాష అస్తిత్వంపై సందేహాలు కలగడం సహజం.

ప్రపంచంలోని ఆరువేల భాషల్లో ఇప్పటికే మూడువేలు 'మృతు' లైనట్లు, మరికొన్ని భాషలు ఆ బాటలోనే ఉన్నాయని యునెస్కో పేర్కొంది. తెలుగుభాష కూడా ప్రమాదపు అంచున ఉందని హెచ్చరించింది. పరభాషా పలుకుల ప్రభావంతో తల్లి భాషలో సంభాషించడం, చదవడం, రాయడం ప్రక్రియలు తీసికట్టుగా మారితే నాగరిక భాషలుగా చలామణిలో ఉన్నవీ కాలక్రమంలో కనుమరుగయ్యే ప్రమాదం ఉంది. యునెస్కో ప్రకారం, ఒక భాషా సమాజంలోని జనసంఖ్యలో ఆ భాషా వ్యవహర్తల, చదువరులు, రాసేవారి సంఖ్య 30 శాతానికి తక్కువగా ఉంటే దానిని మృతభాషగా పరిగణిస్తారు. తెలుగుభాషనే తీసుకుంటే ఇప్పటికిప్పుడు ప్రమాదం లేదని సరిపుచ్చుకుంటున్నా యునెస్కో హెచ్చరిక కొట్టివేయవలసింది కాదు. ఒకప్పుడు తెలుగు భాష జాతీయ స్థాయిలో రెండవ స్థానంలో, అంతర్జాతీయంగా 15వ స్థానంలో ఉండేది. ప్రస్తుతం జాతీయంగా 4వ స్థానంలో ఉంది. రెండో స్థానంలో బెంగాలీ, మూడోస్థానంలో మరాఠా భాషలునట్లు అధ్యయనాలు చెబుతున్నాయి. భాషా పరిరక్షణ కోసం రెండున్నర దశాబ్దాలుగా పెద్ద ఎత్తున ఉద్యమాలు సాగుతున్నా, యువతరంలో, పిల్లల్లో తెలుగు భాషా వ్యవహారం తగ్గడం భాషావేత్తలు, భాషాభిమానులు, మేధావులలో ఆందోళన కలిగిస్తోంది.

మాతృభాష పరిరక్షణ/ఉద్ధరణ అంటే స్వభాషను ప్రేమించి, పరభాషలను గౌరవిస్తూ, వీలైతే వాటినీ అభ్యసించాలన్న భావమే తప్పు... వాటిని రద్దు చేయాలనో, బహిష్కరించాలనో కాదు. మాతృభాషను ప్రోత్సహించినంత మాత్రాన ఇతర భాషలను కించపరచాలనో, విజ్ఞానాభివృద్ధిని అడ్డగించాలనో కూడా కాదు. అన్ని భాషలు విజ్ఞాన సముపార్జిత కారకాలు. ఆంగ్లం ఒకప్పుడు సామాజిక హోదా, మోజు అయితే వర్తమానంలో 'అనుసంధాన' భాషగా అవసరం అనడం నిర్వివాదాంశం. రాష్ట్రే తర, దేశేతర వ్యవహారాల్లో అనుసంధాన భాషలు అనివార్యం. మాతృభాష(ల)కు ఇబ్బంది కలగనంత వరకు ఆంగ్లం సహా ఇతర భాషలను ఆదరించవచ్చు. మాతృభాష అస్థిత్వం ప్రశ్నార్థకం కారాదని, వృత్తి, ఉపాధి అవకాశాల కోసం ఆంగ్లం తదితర భాషలను అభ్యసించినా తల్లి భాషను తక్కువ చేసి చూడడం సరికాదన్నది భాషాభిమానుల, భాషావేత్తల, భాషావాదుల నిశ్చితాభిప్రాయం. పైగా మాతృభాషపై పట్టు ఉన్న వారికి అన్యభాషలేవైనా సులువుగా అబ్బుతాయని భాషాశాస్త్రం నిరూపించింది. 'మాతృభాష మాధ్యమలో బోధన అన్నం పెట్టదు. ఆంగ్లమే సర్వరోగ నివారిణి' అనే భ్రమను వీడి అమ్మభాష అమలును కోరే దినోత్సవం కాకుండా, అమ్మభాషను అమలు చేశాం అంటూ వేడుకలులు జరుపుకునే తరుణం రావాలి. కదా? అందుకే అనే భ్రమ నుంచి అందరూ బయటపడాలి. ★


**జాగృతి ఆధ్వర్యంలో ఏపీయూఎస్ వ్యవస్థాపక కార్యదర్శి**

**స్వర్గీయ కొండపాక కిషన్‌రావు స్మారక**

**'నవలల పోటీ- 2025'కి రచయితలను ఆహ్వానిస్తున్నాం..**



1936-2022

**ప్రథమ బహుమతి రూ. 25,000**

**ద్వితీయ బహుమతి రూ. 20,000**

సూచనలు :

➺ ఇతివృత్తం భారతీయ జీవన విధానానికి, విలువలకు అద్దం పట్టేదిగా ఉండాలి. సామాజిక, చారిత్రక, పౌరాణిక అంశాలను స్వీకరించవచ్చు. వ్యావహారిక భాషలోనే ఉండాలి. ➺ నవల 125-150 (ఎ4, 15 పాయింట్) పేజీలకు మించరాదు. ➺ సాధ్యమైనంతవరకు డీటీపీ చేయించిన రచనలనే, పోస్ట్ ద్వారా మాత్రమే పంపాలి. వ్రాతప్రతులైతే చక్కని దస్తూరితో, ఒక్క కొట్టివేత కూడా ఉండరాదు. ➺ నవల మీద రచయిత పేరు ఉండరాదు. విడిగా హామీపత్రంలో పూర్తి చిరునామా మొబైల్ నంబర్‌తో సహా రాయాలి. రచన తమ సొంతమని, అనువాదం, అనుసరణ కాదని, ఎక్కడా ప్రచురితం, ప్రసారం కాలేదని హామీ ఇవ్వాలి. ➺ ఎంపిక విషయంలో తుది నిర్ణయం న్యాయనిర్ణేతలదే. ఉత్తర, ప్రత్యుత్తరాలకు తావు లేదు.

➺ నవలలు పంపవలసిన చిరునామా : 3-4-228/4/1, జాగృతిభవన్, లింగంపల్లి, కాచిగూడ, హైదరాబాద్- 500027.

**నవలలు మాకు చేరవలసిన ఆఖరి తేదీ : 08 ఏప్రిల్, 2025**



# మురుగన్ కొండ ఇస్లామీకరణకు చెక్

ద్రవిడనాట వెల్లువెత్తిన హిందూ సునామీలో అధికార డీఎంకే సహా హిందూ వ్యతిరేకశక్తులన్నీ దాదాపు గల్లంతు అయ్యినంత పనైంది. ఫిబ్రవరి 4న తమిళనాడులోని మదురైలో హిందూ బంధువులందరూ ఏకమయ్యారు. ప్రవాహంలా పోటెత్తారు. కాఠిన్యానికి ఖాకీ దుస్తులు తొడిగినట్టుగా అవతారమెత్తిన పోలీసుల దాష్టీకాన్ని బేఖాతరు చేశారు. హిందుత్వాన్ని అణిచివేయాలని చూస్తున్న అన్ని రాజకీయ పక్షాలకు చుక్కలు చూపించారు. మదురైలో తిరుపరన్‌కుండ్రమ్ కొండ ఇస్లామీకరణ కాకుండా అడ్డుకున్నారు. మురుగన్ (సుబ్రహ్మణ్య స్వామి) కొలువైన ఆరు పర్వతాల్లో తిరుపరన్‌కుండ్రమ్ ఒకటి.

**అధికార డీఎంకే కుటిలత్వం**

ఫిబ్రవరి 4న హిందూ మున్నని, బీజేపీ, ఆర్ఎస్ఎస్ నుంచి స్ఫూర్తి పొందిన హిందూసంఘాలు, కుల సంఘాలు తిరుపరన్‌కుండ్రమ్ కొండ వద్ద గుమిగూడకుండా ఉండటానికి పనికొచ్చే అన్ని రకాల కపటోపాయాలను ప్రయోగించడానికి డీఎంకే ప్రభుత్వం ప్రయత్నించింది. సోషల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎస్‌డీపీఐ) ఇతర మతోన్మాద ముస్లిం మూకలు ప్రశాంతంగా ఉండే మదురైలో విద్వేషాగ్నిని రగిలించాయి. కొండపైన మేకలను, కోళ్లను చంపి, సికిందర్ దర్గా అని చెప్పుకునే చోట బిర్యానీ వండుకొని తింటామని, నమాజ్ చేస్తామని ఈ మూకలు ప్రకటించాయి. అంతకుమునుపు రామనాథపురం నుంచి ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (ఐయూఎంఎల్) పార్టీ తరపున లోక్‌సభకు ఎన్నికైన నవాజ్ కనీ అనే తుచ్ఛుడు మురుగన్ కొలువైన పవిత్రమైన కొండపైన బిర్యానీ తిన్నాడు. డీఎంకే,తన తోడు పార్టీలైన వీఎస్‌కే, వామపక్షాలు, ఎండీఎంకే, సినిమా నటుడు విజయ్‌కు చెందిన టీవీకే, సీమన్ నేతృత్వంలోని ఎన్‌టీకే, అన్నాడీఎంకే పార్టీలు ముస్లిం మూకలకు వంత పాడాయి. ముస్లిం మూకలను దర్గా వద్ద మేకలు, కోళ్లను చంపి వండుకొని తినడానికి, నమాజ్ చేయడానికి అనుమతించాలంటూ వితండ వాదం చేశాయి.

**మదురైలో నిరసనకు హిందూ మున్నని**

హిందూ మున్నని దృష్టిలో జరుగుతున్నదంతా హిందువుల నుంచి కొండను లాగేసుకోవడానికి జరుగుతున్న ఓ కుట్ర. ఆ కుట్ర కూడా గతంలో మొఘలాయి దురాక్రమణదారుల దురాగతాలకు దగ్గరగా ఉంది. కొండపైన భగవాన్ మురుగన్ దేవాలయంతో పాటుగా ఓ డజను హిందూ దేవాలయాలు ఉన్నాయి. ముస్లిం మూకల కుట్రను అడ్డుకోవడానికి ఫిబ్రవరి 4న భారీ ఎత్తున సామూహిక నిరసన కార్యక్రమం చేపడతామని హిందూ మున్నని ప్రకటించింది. ఇందుకు పోలీసుల అనుమతి కోరింది. అయితే ఈ విషయంలో పోలీసుల తీరు దారుణాతిదారుణం. హైకోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ చివరి నిమిషం వరకు ఫైల్స్‌ను పెండింగ్‌లో ఉంచారు. ఆ తర్వాత నగరంలో రెండు రోజుల పాటు 144 సెక్షన్ విధించారు. మదురైలో అడుగుపెట్టడానికి ప్రయత్నించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రైవేటు వాహనాల యజమానులను బెదిరించారు. నిరసన కార్యక్రమం కోసమని మదురైలోకి వాహనాల్లో ప్రజలను తరలించుకొని వస్తే పర్మిట్లను రద్దు చేస్తామని భయపెట్టారు. హిందూ మున్నని, బీజేపీ, తదితర సంఘాల నేతలను గృహనిర్బంధంలో ఉంచారు. అయితే పోలీసుల నిర్బంధ చర్యలకు దీటుగా నిరసన కార్యక్రమానికి నేతలు పిలుపునిచ్చారు. ఆర్టీసీ బస్సుల్లో, రైళ్లలో మదురై చేరుకోవాలంటూ కార్యకర్తలు, సాధారణ ప్రజలకు పిలుపునిచ్చారు.

**మురుగన్ భక్తుల అరెస్టు**

కావడి, శూలాలు, తదితర పూజా వస్తువులతో భగవాన్ మురుగన్ దర్శనార్థం తిరుపరన్‌కుండ్రమ్ కొండ దగ్గరకు వచ్చిన భక్తులను ఊహించినట్టుగానే పోలీసులు అడ్డుకొని, అరెస్టు చేశారు. తమిళనాడులో వేర్వేరు నగరాలు, పట్టణాలు, పల్లెల నుంచి కొండకు బయలుదేరిన భక్తులను అక్కడి పోలీసులు అడ్డుకున్నారు. దీంతో మదురై మినహా అన్ని జిల్లా ప్రధాన కేంద్రాలు, ముఖ్యమైన పట్టణాల్లో 'తిరుపరన్‌కుండ్రమ్ దేవస్థానాన్ని కాపాడుకుందాం' అని రాసి ఉన్న పతాకం నీడన నిరసన కార్యక్రమాలకు హిందూ మున్నని, బీజేపీ పిలుపునిచ్చాయి.

సరిగ్గా ఇక్కడే వివాదం పతాక స్థాయికి చేరుకుంది. మదురైలో నిషేధాజ్ఞలు అమల్లో ఉన్నప్పటికీ మాజీ సీఎం అన్నాదురై జయంతిని పురస్కరించుకొని అధికార డీఎంకే ఊరేగింపు జరిపింది. దీనిపై హిందూ మున్నని హైకోర్టును ఆశ్రయించింది. తాము తలపెట్టిన ధార్మిక నిరసన కార్యక్రమానికి అనుమతి నిరాకరించినవారు డీఎంకే ఊరేగింపునకు ఎలా అనుమతించారని నిలదీసింది.

**1923 నుంచి గుడిపై హక్కు కోసం హిందువుల పోరాటం**

దేవాలయ సందర్శన, భగవాన్ మురుగన్ దర్శనం చేసుకోవడం తమ ప్రాథమిక హక్కు అని హిందూ మున్నని పేర్కొంది. కొండపై గల దేవాలయంపై హక్కులు తమవిగా 1923 నుంచి హిందువులు చెబుతున్నారు. అనేక కేసులు న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్నాయి. కొన్ని కేసుల్లో కోర్టులు హిందువుల వాదనను సమర్థించాయి. కొండపైన గుడి మురుగన్ భక్తులదని నిర్ధారించాయి. సికిందర్ దర్గా మదురై నగరంలోని గోరిపాలయంలో ఉందని కడకు తమిళనాడు ప్రభుత్వ పర్యాటక సాహిత్యం కూడా పేర్కొంది.

**నిరసనకు హైకోర్టు అనుమతి.. మదురై భక్త జనసంద్రం**

ప్రస్తుతానికి వస్తే.. హైకోర్టు డివిజన్ బెంచ్, ఫిబ్రవరి 4న సాయంత్రం 5 నుంచి 6 గంటలవరకు నిరసన కార్యక్రమం జరుపుకోవడానికి అనుమతి ఇచ్చింది. శాంతియుతంగా జరిగే నిరసనలో పాల్గొనడం కోసం నగరమంతటా అదుపులోకి తీసుకున్న వారందరిని వెంటనే విడుదల చేయాలని పోలీసులను ఆదేశించింది. కోర్టు అనుమతి ఆయుధంగా లక్షలాదిగా హిందువులు మదురై నగరంలో ఒక్క చోటుకు చేరుకున్నారు. 'కొండపై కొలువైన భగవాన్ మురుగన్ గుడి మాది' అని ముక్తకంఠంతో ఎలుగెత్తి చాటారు. ఆ కొండ ఇస్లామీకరణకు జరుగుతున్న ప్రయత్నాలను అడ్డుకున్నారు. కార్యక్రమానికి వేదిక అయిన పళంగానాథమ్ భక్తజనసంద్రంగా మారింది. 'వెట్రివేల్.. వీరవేల్', 'కందనక్కు అరోహరా' అనే మురుగన్ నామస్మరణతో ఆ ప్రాంత మంతా ప్రతిధ్వనించింది. ఈ నిరసన కార్యక్రమం హిందువుల ఐక్యతను మరోమారు ప్రదర్శించింది. భగవాన్ మురుగన్ కొలువైన పర్వతం చెన్నిమలైపై హక్కులను కాజేసేందుకు రెండేళ్ల క్రితం కొన్ని క్రైస్తవ సంఘాలు చేసిన ప్రయత్నాన్ని హిందూ బంధువులు విజయవంతంగా అడ్డుకున్నారు.

– జాగృతి డెస్క్

పశ్చిమ బెంగాల్ భారతదేశంలో భాగమేనా? భాగమే అయితే అక్కడ అమలు జరుగుతున్నది భారత రాజ్యాంగమేనా? లేక మధ్యయుగాల నాటి అల్లావుద్దీన్ ఖిల్జీ, ఔరంగజేబ్ వంటి వాళ్ల పాలన కొనసాగుతున్నదా? ఇటీవల ఆ రాష్ట్రంలోని యోగేశ్‌చంద్ర న్యాయ కళాశాలలో జరిగిన పరిణామాలు ఇలాంటి ప్రశ్నలు వేసుకోక తప్పని పరిస్థితిని కల్పిస్తున్నాయి. ఒక మహిళ పాలిస్తున్న ఆ రాష్ట్రంలో, ఒక కళాశాలలో, అది కూడా న్యాయశాస్త్రం చెప్పే కళాశాలలో సరస్వతీ అమ్మవారి పూజ చేస్తే లైంగిక అత్యాచారం చేసి చంపేస్తామని బహిరంగంగా బెదిరించిన సంగతి గమనిస్తే ఇలాంటి ప్రశ్నలే వేసుకోవాలి. రాష్ట్ర రాజధాని కోల్‌కతాలోనే ఇదంతా జరిగింది. ఆ మహిళా ముఖ్యమంత్రితో పాటు, ఈ దేశంలో ఉన్న ఉదారవాదులు, సెక్యులరిస్టులు సిగ్గుతో (అది ఉంటే) తల దించుకోవాలి. అన్నట్టు మీడియా కూడా అదే పని చేయాలి.

# కోల్‌కతాలో సరస్వతీ పూజ రగడ




వసంత పంచమి పశ్చిమ బెంగాల్‌లో జరిగే ముఖ్యమైన ఉత్సవాలలో ఒకటి. ఆ రోజు దాదాపు అన్ని విద్యా సంస్థలలోను సరస్వతి అమ్మవారిని విద్యార్థులు పూజిస్తారు. అదే విధంగా ఈ సంవత్సరం కూడా యోగేశ్‌చంద్ర న్యాయ కళాశాలలో (ఈ కళాశాలలో విద్యార్థినులే ఎక్కువ) అమ్మవారి పూజకు జనవరి 29 నుంచి ఏర్పాట్లు జరుగుతున్న సమయంలో 30న అదే కళాశాలకు చెందిన ముస్లిం విద్యార్థులు సరస్వతి పూజ నిర్వహిస్తే పరిస్థితులు దారుణంగా ఉంటాయని హెచ్చరిస్తూ బెదిరింపు సందేశాలు పంపారు. ఇదే వివాదానికి ఆరంభం. కానీ హైకోర్టు జోక్యంతో ఫిబ్రవరి 2న సరస్వతి పూజ అక్కడ యథావిధిగా జరిగింది. బీఏ ఎల్‌ఎల్‌బీ విద్యార్థి దేశ్మ ఘోష్, ఇంకొందరు విద్యార్థులు జనవరి 31న హైకోర్టుకు వెళ్లడంతో ఇది సాధ్యమైంది. కానీ కళాశాల ప్రాంగణంలోకి ప్రవేశించదలచిన విద్యార్థులు గుర్తింపు కార్డులు చూపించాలని పోలీసులు ఆదేశించడం ఉద్రిక్తతలకు దారి తీసింది.

మొదట వచ్చిన వార్తల ప్రకారం లైంగిక అత్యాచారం, హత్య బెదిరింపులలో ఉన్నాయి. తరువాత అనూహ్యంగా పూజను అడ్డుకుంటామని చెప్పినవారు బయటి గూండాలని వాదన కొత్త రూపు సంతరించుకుంది. నిజానికి మహమ్మద్ షబ్బీర్ అలీ అనే వ్యక్తి బెదిరింపుల వెనుక ఉన్నాడని బయట పడింది. ఇతడి నాయకత్వంలో ఇలాంటి నీచమైన బెదిరింపులకు పాల్పడినవారు ఎవరో కాదు, తృణమూల్ కాంగ్రెస్ ఛాత్ర పరిషత్. అంటే అధికార తృణమూల్ కాంగ్రెస్ విద్యార్థి విభాగమే. వినడానికి వికృతంగా ఉన్నా, మరొక సంగతి చెప్పుకోవాలి. ఇంత వివాదానికి కారణమై, తన మతోన్మాదాన్ని బయటపెట్టుకున్న షబ్బీర్ అలీ తృణమూల్ కాంగ్రెస్ పార్టీ క్రమ శిక్షణ సంఘంలో సభ్యుడు. యోగేశ్‌చంద్ర కళాశాల పాత విద్యార్థి కూడా. అమ్మవారిని ప్రతిష్ఠిస్తే లైంగిక అత్యాచారం చేసి గుణపాఠం చెబుతామని టీఎంపీ విద్యార్థి విభాగం ఇతడి నాయకత్వంలోనే హెచ్చరించింది. ఈ సంగతి టైమ్స్ ఆఫ్ ఇండియా కూడా పేర్కొన్నది.

కొందరు బయటివారు తరచు కళాశాల ప్రాంగణంలోకి చొరబడి అసభ్య పదజాలంతో విద్యార్థులను దూషిస్తున్నారని, దీని గురించి యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లినా ప్రయోజనం లేకపోయిందని దేశ్మ చెప్పారు. ప్రతి ఏటా ఈ కళాశాల ప్రాంగణంలో సరస్వతి అమ్మవారి పూజ జరుగడం ఆనవాయితీయేనని, ఈ ఏడాది కూడా జరుపుతామని, అది తమ హక్కు అని దేశ్మ కోర్టు ఆదేశాల నేపథ్యంలో ఘంటాపథంగా చెప్పారు. ఈ అంశం మీదనే రాష్ట్ర హైకోర్టు, అసెంబ్లీ స్పీకర్ కూడా స్పందించవలసి వచ్చింది. తాము పూజ కోసం ఏర్పాటు చేసుకున్న పందిరిని కూడా అవతలి వర్గం కబ్జా చేసిందని హిందూ విద్యార్థులు ఆరోపించారు. ఈ పరిణామానికి నిరసనగా ఏబీవీపీ కళాశాల ద్వారం దగ్గర ప్రదర్శన నిర్వహించింది. సరస్వతి పూజను నిలువరించడానికి ఎవరు ప్రయత్నించినా పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని అసెంబ్లీ స్పీకర్ బిమన్ బెనర్జీ హెచ్చరించారు. ఆయన కూడా న్యాయవాదే. గతంలో మాదిరిగానే ఈ సంవత్సరం కూడా అమ్మవారి పూజకు అనుమతించాలని ఆయన సూచించారు.

యోగేశ్ చంద్ర న్యాయకళాశాలలో తలెత్తిన సరస్వతి పూజ వివాదం ఫిబ్రవరి 2 తేదీన కొత్త మలుపు తీసుకుంది. కొన్ని పండుగల సమయాలలో సంప్రదాయబద్ధ వాతావరణంతో కనిపించే ఆ కళాశాల ప్రాంగణం ఆరోజు నినాదాలతో, ఉద్రిక్తతలతో, పోలీసు బలగాలతో నిండిపోయి కనిపించింది. ఇందుకు కారణం ఆ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బ్రత్య బసు అక్కడి రావడమే. మంత్రి రాకతో విద్యార్థి లోకం భగ్గుమంది. తాను సైతం పూజలో పాల్గొంటానంటూ మంత్రి తయారైనప్పటికీ విద్యార్థుల ఆగ్రహం చల్లారలేదు. చిత్రం ఏమిటంటే, కళాశాలలో శాంతియుత వాతావరణం కల్పించాలని సాక్షాత్తు హైకోర్టు ఆదేశించినప్పటికీ, కళాశాల ప్రాంగణంలోనికి వచ్చే విద్యార్థుల మీద ఆంక్షలు పెట్టినప్పటికీ మంత్రి అంతా ప్రశాంతం అని ప్రకటించడం పరిస్థితిని మరింత వేడెక్కించింది. సరస్వతి పూజ నిర్వహించాలని హైకోర్టు ఆదేశించిన మీదటే తాను, ఎంపీ, ఆ

కళాశాల పాలక మండలి అధ్యక్షులు మాలా రాయ్ వచ్చామని, పూజలో పాల్గొని వెళ్లిపోతామని కూడా మంత్రి చెప్పవలసి వచ్చింది. తరువాత కూడా మీడియాతో మాట్లాడుతూ మంత్రి చెప్పిన మాటలు వింటే అసలు ఇతడు సభ్య సమాజంలో బతికేందుకు అర్హత ఉన్నవాడేనా అనిపిస్తుంది. అసలు ఈ విద్యార్థులతో మాట్లాడాలనే నేను అనుకోవడం లేదు. వీళ్లకి ఎంతసేపూ మీడియా దృష్టిలో పడాలన్న యావ తప్ప మరొకటి లేదని వాగాడు. ఇది విద్యార్థులను మరింత రెచ్చగొట్టింది. పెద్ద ఉత్సవం కళాశాల కొత్త భవనంలో దేశ్మ తదితరులు నిర్వహించారు. పాత భవనంలో కళాశాల ప్రిన్సిపాల్ పంకజ్ కుమార్ రాయ్ మరొక విగ్రహం ప్రతిష్ఠించారు. సమీపంలోనే స్థానిక టీఎంసీ ఎమ్మెల్యే అరూప్ బిశ్వాస్ మరొక విగ్రహం ప్రతిష్ఠించారు.

రాష్ట్రంలో ఎక్కడా కూడా అమ్మవారి పూజలకు జిహాదీ శక్తులు అడ్డుపడకుండా రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకోవాలని ఆర్ఎస్ఎస్ విజ్ఞప్తి చేసింది. రాష్ట్రంలో కొన్నిచోట్ల సరస్వతి పూజలకు కొందరు అడ్డుపడినట్టు వచ్చిన వార్తల గురించి మీడియా ప్రస్తావించినప్పుడు ఆర్ఎస్ఎస్ రాష్ట్ర నాయకుడు జిష్ణు బసు ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. పక్కనే ఉన్న బాంగ్లాదేశ్‌లో మాదిరిగానే ఇక్కడ కూడా అమ్మవారి ఆరాధనను అడ్డుకునేందుకు జిహాదీ శక్తులు ప్రయత్నిస్తున్నాయని అలాంటి శక్తులను రాష్ట్ర ప్రభుత్వం నిరోధించాలని ఆయన సూచించారు. ఆర్ఎస్ఎస్ సర్‌సంఘచాలక్ డా. మోహన్ భాగవత్ బెంగాల్ పర్యటన నేపథ్యంలో జిష్ణు బసు ఈ వ్యాఖ్యలు

షబ్బీర్ అలీ వాదన వింటే హతోస్మి అనిపిస్తుంది. కళాశాల పక్కనే ఉన్న సందులో తాము కూడా సరస్వతి పూజకు ఏర్పాటు చేశామని, పాత విద్యార్థిగా ఇక్కడకు వచ్చే సర్వ హక్కులు తనకు ఉన్నాయని, బెదిరింపులు శుద్ధ అబద్ధమని చెప్పాడు. అంటే ఎలాంటి ఆధారాలు చూపకుండానే హైకోర్టు గుడ్డిగా రక్షణ కల్పించమని ఆదేశాలు ఇచ్చిందని షబ్బీర్ అలీ ఉద్దేశం కాబోలు.

చేశారు. సరస్వతి అమ్మవారి పూజలు కూడా పోలీసు నిఘాలో జరుపుకోవలసి వస్తున్నదంటే పశ్చిమ బెంగాల్ కూడా బాంగ్లాదేశ్‌లా మారిపోతున్నదని అర్థమని బీజేపీ నాయకుడు సువేందు అధికారి వ్యాఖ్యానించారు. తృణమూల్ కాంగ్రెస్ అండతో ఇస్లామిస్టు ఉగ్రవాదులు పన్నుతున్న ఈ కుట్రల నుంచి బయటపడాలంటే హిందువులంతా ఐక్యంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

షబ్బీర్ అలీ వాదన వింటే హతోస్మి అనిపిస్తుంది. కళాశాల పక్కనే ఉన్న సందులో తాము కూడా సరస్వతి పూజకు ఏర్పాటు చేశామని, పాత విద్యార్థిగా ఇక్కడకు వచ్చే సర్వ హక్కులు తనకు ఉన్నాయని, బెదిరింపులు శుద్ధ అబద్ధమని చెప్పాడు. అంటే ఎలాంటి ఆధారాలు చూపకుండనే హైకోర్టు గుడ్డిగా రక్షణ కల్పించమని ఆదేశాలు ఇచ్చిందని షబ్బీర్ అలీ ఉద్దేశం కాబోలు.

ఈ అంశంలో జాతీయ మీడియా చూపుతున్న 'సంయమనం' అద్భుతం కదా! టీఎంసీ క్రమశిక్షణ సంఘంలో సభ్యుడైనప్పటికీ అతడి పార్టీ పేరును ప్రస్తావించలేదు. సరస్వతి పూజ జరగనివ్వబోమని చెప్పినా అతడి మతోన్మాదం గురించి చెప్పరు. కానీ ప్రజలకు తెలుసు. ఇది తృణమూల్ కాంగ్రెస్‌కీ, అందులోని ముస్లిం మతోన్మాదులకీ; జాతీయవాదులకీ, హిందువులకీ మధ్య జరిగిన ఘర్షణ. దీని గురించి ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కూడా 'సంయమనమే' పాటిస్తున్నారు. తన పార్టీ క్రమశిక్షణ సభ్యుడి గూండాయిజం గురించి పల్లెత్తు మాట కూడా అనలేదు. ఇది పశ్చిమ బెంగాల్‌లోని హిందువుల పరిస్థితి. అక్కడి ముస్లిం మతోన్మాదులు బాంగ్లాలోని తమ సాటి మతోన్మాదులను ఆదర్శంగా తీసుకున్నట్టే ఉంది. సరస్వతీ పూజకు పశ్చిమ బెంగాల్ పోలీసు బందోబస్తు అవసరమైంది.

– జాగృతి డెస్క్



# మహాత్మా గాంధీ

**నేను మహాత్మాగాంధీ లేదా బాపూజీ అని పిలుచుకునేది స్వయానా మా తాతగారినే. నాకు 19 ఏళ్లు వచ్చేవరకు నేను ఆయనతో ఉన్నాను. ఈ ఏడాదితో నాకు 96 ఏళ్లు వచ్చాయి. దాంతో ప్రధాని మోదీ, గాంధీజీ గురించి నా ఆలోచనలను వెంటనే కాగితం మీద పెట్టాలనే భావన నాకు కలిగింది. రానున్న తరాలు ఒక వయోజనురాలు, ఉభయుల గురించి బాగా తెలిసిన గాంధీజీ కుటుంబ సభ్యురాలి అభిప్రాయాలను తెలుసుకోవాలని కోరుకోవచ్చు.**

నరేంద్రభాయ్ మోదీతో నా పరిచయం పెను సవాళ్లతో కూడిన ఎమర్జెన్సీ కాలంలో జరిగింది. నరేంద్రభాయ్ అప్పట్లో ఓ చురుకైన, యువ ఆర్ఎస్ఎస్ ప్రచారక్. 1970ల్లో సాంఘిక దురభిమానం జాతి సామరస్యాన్ని చిన్నాభిన్నం చేయసాగింది. గుజరాత్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న ఒక రాజ్యసభ సభ్యురాలిగా పాకిస్తాన్ నుంచి పెద్ద ఎత్తున జరుగుతున్న చొరబాట్ల కారణంగా సరిహద్దు జిల్లాల్లో చోటు చేసుకుంటున్న భౌగోళిక మార్పు గురించి ఆందోళన చెందుతుండే దానిని. అస్సాంలో అంతకుమించిన చొరబాట్లు చోటు చేసుకునేవి.


మా కాంగ్రెస్ పార్టీలో ఏ ఒక్కరూ కూడా ఈ విషయాన్ని పెద్దగా పట్టించుకున్న పాపాన పోలేదు. కానీ నరేంద్రభాయ్ అంత చిన్న వయసులో కూడా అలాంటి విషయాలను ఎంతలా పట్టించుకున్నదీ నాకు ఇప్పటికీ స్పష్టంగా గుర్తుంది. ఆయన జాతీయ అంశాలకు ఎలాంటి తొట్రుపాటు లేకుండా కట్టుబడి ఉండేవారు. ఈ విషయంలో అప్పటి రాజకీయాలు ఆయన్ను ఏ మాత్రం ప్రభావితం చేయలేకపోయాయి.

ఆయన ఆ రోజుల్లో కూడా వ్యక్తిగత పరిశుభ్రత, స్వచ్ఛమైన తాగు నీరుతోపాటు, సహ కుటుంబాలకు ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ లాంటి అంశాల్లో గ్రామీణ మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడానికి అంకితమైపోయారు. ప్రధానమంత్రి పదవిని చేపట్టిన అనంతరం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతిని ఉద్దేశించి చేసిన ప్రసంగంలో దేశమంతటా పరి శుభ్రత ఆవశ్యకతను వివరించారు. ఆయన ఆరంభించిన స్వచ్ఛభారత్ కార్యక్రమం పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచింది. దేశవ్యాప్తంగా మహిళలకు గౌరవాన్ని, భద్రతను అందించింది.

మా తాతగారు ప్రజా ఉద్యమం ఒక నిలకడైన సామాజిక మార్పునకు ప్రాతిపదికగా ఉంటుందని నమ్మేవారు. నరేంద్రభాయ్ అచంచలంగా దృష్టి పెట్టిన సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్ నినాదంలో సబ్ కా అనే పదం, వికసిత్ భారత్ ఆ కోవకు చెందినవే. అవి కేవలం ఆయన్ను ఉగ్రూతలూగించే పదాలు కావు. ఆయన్ను ముందుగా నడిపించే చోదక శక్తులు.

కొవిడ్ మహమ్మారి కాలంలో మానవత్వానికి పెద్దపీట వేస్తూ ఆయన నెరపిన నాయకత్వం మన సరిహద్దులతోనే ఆగిపోలేదు. దానిని యావత్ ప్రపంచం అనుసరించింది. ఆర్టికల్ 370 గురించి మాట్లాడాలంటేనే గొంతు పెగలని మనకు ఆ ఇబ్బంది లేకుండా ఆయన ఏటికి ఎదురీదారు. దేశానికి స్వరాజ్యం సిద్ధించిన వెంటనే పూర్తి చేయాల్సిన అజెండాను ఆయన ఒక పద్ధతి ప్రకారం పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. సీఏఏ కూడా అందులోనిదే.

# ఆదర్శాలకు ప్రతిబింబం ప్రధాని మోదీ



ఢిల్లీ రాజ్‌ఘాట్‌లో మహాత్మాగాంధి సమాధి వద్ద ప్రధాని మోదీ నివాళులు

సనాతన ధర్మానికి ఆలవాలమై, ఘనత వహించిన ఈ నేలపై షిరిడీ సాయినాథుడు, రమణ మహర్షి లాంటి అనేకమంది గురువుల ఆధ్యాత్మిక శక్తి పుణ్యమాని రాజకీయ స్వేచ్ఛ సిద్ధించింది. దీనిని విస్తరింపజేయడంలో గాంధీజీ ఓ సాధనంగా మారారు. దశాబ్దాల తర్వాత నరేంద్రభాయ్ మనల్ని వలసవాద మనస్తత్వం నుంచి విముక్తం చేయడానికి ఓ సాధనంగా అవతరించారు. ఇదేదో కాకతాళీయంగా జరిగింది కాదు. ఇది రెండవ స్వరాజ్య పోరాటం.

మా తాతగారు ఎప్పుడూ కూడా ప్రపంచం నుంచి ఏ మార్పునైతే ఆశిస్తున్నావో అది నీ నుంచే రావాలి అంటుండేవారు. ఓ ఆర్‌ఎస్‌ఎస్ ప్రచారక్ నుంచి భారత్ ప్రధాని దాకా నరేంద్రభాయ్ ప్రస్థానాన్ని చాలా దగ్గర నుంచి చూస్తున్న నేను మన ప్రియమైన భారతదేశంలో ఏ మార్పు కోసమైతే చాలా కాలంగా ఎదురుచూస్తున్నామో ఆ మార్పునకు మూర్తీభవించిన ముమ్మూర్తులా ఆయన ఆవిర్భవించారని నిస్సందేహంగా చెప్పగలను.

బాపూజీ, నరేంద్రభాయ్ మధ్య కొట్టొచ్చినట్టు కనిపించే సారూప్యత గురించి చెప్పాలంటే ఉభయుల ప్రజా జీవితాలూ కూడా సనాతన ధర్మపు ఆధ్యాత్మిక కేంద్రంలో వేళ్లూనుకొని ఉన్నాయి. ఇద్దరూ కూడా స్థితప్రజ్ఞులు. పుష్పగుచ్ఛాలనైనా ఇటుక రాళ్లనైనా ఒకే తీరుగా స్వీకరిస్తారు. ఏ మాత్రం చలించరు. అలాంటి ఓ వ్యక్తికి ఎప్పటికైనా సత్యం వెలుగులోకి వస్తుందని తెలుసు. అందుకని అది జరగడం కోసమని ఓపిగ్గా ఎదురుచూస్తుంటారు. ఇది రాజకీయ ప్రత్యర్థులు ఎడతెరిపిలేకుండా దుమ్మెత్తిపోస్తుంటే నరేంద్రభాయ్ అవలంబించే మౌనాన్ని వివరిస్తుంది. ఆయన్ను రాజర్షి అనడానికి ఇది ఓ సంకేతం.


మన పురాణేతిహాసాల ప్రకారం చూస్తే ఎప్పుడూ కూడా ధర్మ పునరుద్ధరణకు ముందు మథనం జరుగుతుంది. అందులో నుంచి మొదటగా హాలాహలాన్ని తలపించే చెడు పుట్టుకొస్తుంది. ఇలా పుట్టుకొచ్చిన దుష్టశక్తులు సత్యాన్ని వ్యతిరేకిస్తాయి. అవి రాజకీయ ప్రయోజనాల కోసమని దేశ ప్రయోజనాలను సైతం పణంగా పెడతాయి. అలాంటి పరిస్థితుల్లో అధికారం పట్ల ఏ మాత్రం ఆసక్తి లేకుండా, అవినీతి మకిలి అంటకుండా, పేదలు, జాతి ప్రయోజనాలను అన్నిటికి మించిన అత్యున్నత స్థానంలో ఉంచే వ్యక్తిని ధర్మం ఎంచుకుంటుంది.

ఇదంతా ఎందుగ్గానీ ఎలాంటి జంకూ గొంకూ లేకుండా నేనోమాట చెబుతున్నాను. బాపూజీ కనుక నేడు మన మధ్య ఉండి ఉంటే నరేంద్రభాయ్‌కు అత్యంత గొప్ప మద్దతుదారుగా ఆయన మెలిగేవారు. ఎవరైతే తన పేరును అమాంతం స్వాహా చేశారో, ఎవరైతే ఆ పేరును దుర్వినియోగం చేయడమే జీవితాంతం పనిగా పెట్టుకొని వారి రాజకీయ ప్రయోజనాల కోసం మనల్ని విడదీస్తారో అలాంటి వారి గురించి హెచ్చరించే వారిలో బాపూజీ మొదటి వ్యక్తి అవుతారు.

మా తాతగారిని చిన్నచూపు చూసేవారు ఇప్పుడు జరుగుతున్నది చూసి విస్తుపోతుంటారు. అదే నరేంద్రభాయ్ గాంధీజీ ఆదర్శాలకు కొత్త ఊపిరి పోయడం. ఆయన వాటిని మిళితం చేసి నవభారత అభివృద్ధికి అజెండాను రూపొందించారు. దేశ విధానానికి చెందిన ఆదేశక సూత్రాలు దేశ విధానంగా మారిపోయాయి. ఆయన అలా చేయడం ద్వారా గాంధీజీ వారసత్వం నిరంతరాయంగా మన జాతి గుణగణాల్లో నరనరాన ఇంకిపోయేలా చూశారు.

నరేంద్రభాయ్ కూడా మా తాతగారి లాగానే ప్రజా జీవనంలో శల్యపరీక్షను చవిచూశారు. కానీ శ్రీకృష్ణ భగవానుడు అర్జునుడితో చెప్పినట్టుగా ఏదెలాగున్నా నీ కర్తవ్యాన్ని నువ్వు చెయ్యి ఫలితాన్ని సత్యానికి విడిచిపెట్టు, అదే ఏదో ఒకనాటికి వెలుగులోకి వస్తుంది. చరిత్ర దయతో బాపూజీ, నరేంద్రభాయ్ ఉభయులపైన తుది తీర్పు ఇస్తుందనే నమ్మకం నాకుంది.

**సుమిత్రా గాంధీ కులకర్ణి,**
**మహాత్మా గాంధీ మనవరాలు**






# చిరస్మరణీయం త్రివేణి సంగమస్నానం:

**77** దేశాలకు చెందిన రాయబారులతో పాటుగా 118 మంది సభ్యులతో కూడిన విదేశీ ప్రతినిధుల బృందం ఫిబ్రవరి 1న త్రివేణి సంగమంలో పవిత్ర స్నానాలు ఆచరించారు. అమెరికా, జపాన్, జర్మనీ, నెదర్లాండ్, కామెరూన్, కెనడా, స్విట్జర్లాండ్, స్వీడన్, పోలండ్, బొలీవియా, రష్యా, ఉక్రెయిన్, తదితర దేశాలకు చెందిన రాయబారులు వారి కుటుంబ సభ్యులతో పాటుగా మొట్టమొదటిసారిగా కుంభమేళాకు వచ్చారు. సతీసమేతంగా పుణ్యస్నాన మాచరించారు. భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మికతను వారు కొనియాడారు. అతిపెద్ద ధార్మిక కార్యక్రమానికి చేసిన ఏర్పాట్లు బాగున్నాయన్నారు. తాము ఈ పవిత్ర స్థలానికి చేరుకొని, ఓ దివ్యానుభూతిని పొందడానికి కారణమైన కేంద్ర ప్రభుత్వం, యూపీ ప్రభుత్వానికి వారు ధన్యవాదాలు తెలిపారు. విదేశీ ప్రతినిధుల బృందంలో పలువురు సభ్యులు ఈ చరిత్రాత్మక కుంభమేళాను దగ్గరుండి చూడటం ద్వారా భారతీయ సంస్కృతిని అవగతం చేసుకొన్నారు.

కొలంబియా రాయబారి విక్టర్ చవెరి మాట్లాడుతూ “నా జీవితంలో ఇది ఓ అద్భుతమైన అనుభవం. మహాకుంభమేళాలో ప్రజల భక్తి ప్రపత్తులు, ఆధ్యాత్మికతను అనుభూతించడానికి ఇదొక మంచి అవకాశం. భారతీయ సంస్కృతి సుసంపన్నమైనది. ఈ పవిత్ర ప్రాంతం శాంతి, మానవత్వాన్ని అనుసరించాలనే సందేశాన్ని ఇస్తోంది. దివ్య నదులైన గంగా, యమున, సరస్వతి సంగమ స్థలిలో కోట్లాదిగా ప్రజలు ఆధ్యాత్మికతలో పుణ్య స్నానం ఆచరిస్తుంటే ఎవరికైనా సరే ఓ మహత్తరమైన శక్తిని పొందిన అనుభూతి కలుగుతుంది” అని తెలిపారు.

రష్యా రాయబారి నతీమణి డయానా

# పాకిస్తానీయుల పవిత్ర స్నానం!




**పా**కిస్తాన్‌లోని సింధ్, పంజాబ్ ప్రావిన్సులకు చెందిన 68 మంది హిందువులు ప్రయాగరాజ్‌కు వచ్చారు. వారి పూర్వీకుల చితాభస్మాన్ని పవిత్ర నదీ జలాల్లో కలపడానికని ప్రత్యేక వీసా తీసుకొని మరీ పాకిస్తాన్ నుంచి ఇక్కడకు చేరుకున్నారు.

త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు చేశారు. మహంత్ రామ్‌నాథ్‌జీ ఆధ్వర్యంలో సంబంధిత క్రతువును పూర్తి చేసిన అనంతరం వారి పూర్వీకుల చితాభస్మాన్ని పవిత్ర నదీ జలాల్లో కలిపారు. పూర్వీకుల ఆత్మలకు మోక్షం సిద్ధించడం కోసమని ప్రత్యేక పూజలు చేశారు.

సనాతన ధర్మంతో అనాదిగా పెనవేసుకున్న తమ మూలాలను వెల్లడించారు. మహాకుంభమేళా నుంచి వినిపించిన ఆధ్యాత్మిక పిలుపు ఈ పవిత్రమైన నేలకు తమను రప్పించిందని చెప్పారు. మహా కుంభమేళాలో పాల్గొని, ఇక్కడ స్నానం చేయాలని ఎప్పటి నుంచో అనుకుంటున్నామని, అది ఇప్పటికి నెరవేరిందని పాక్ హిందువులు తెలిపారు. ఇక్కడి పవిత్ర జలాలను తమ కూడా స్వస్థలాలకు తీసుకెళతామని చెప్పారు. ఇది కేవలం తమ ఒక్కరి ఆకాంక్ష మాత్రమే కాదని తమ పూర్వీకులు కూడా ఇదే కోరుకున్నారని తెలిపారు. మహా కుంభమేళాలో పాల్గొనే అవకాశాన్ని తమకు ఇచ్చిన భారత ప్రభుత్వానికి, యూపీలో సీఎం యోగి ప్రభుత్వానికి వారు ధన్యవాదాలు తెలుపుకున్నారు.

ప్రయాగరాజ్‌లో ఏర్పాట్లను వారు మెచ్చుకున్నారు. ఇక్కడి వాతావరణం, ఆహారం, పరిశుభ్రత బాగున్నా యని అన్నారు. పాకిస్తాన్‌లో తమ అనుభవాలను పంచుకుంటూ అక్కడ తమను దేవస్థానాలకు వెళ్లడానికి అనుమతించేవారు కాదని వారు తెలిపారు. ఇక్కడికి రావడంతో తమకు మాత్రమే కాకుండా తమకు జన్మను ఇచ్చిన తల్లిదండ్రులకు, పూర్వీకులకు భగవదనుగ్రహం లభించినట్టయిందని ఆనంద పడుతూ చెప్పారు. చిన్నప్పటి నుంచి కూడా ప్రయాగరాజ్ గురించి, త్రివేణి సంగమం గురించి



# ప్రయాగరాజ్‌లో ప్రధాని మోదీ

**ప్ర**ధానమంత్రి నరేంద్రమోదీ ఫిబ్రవరి 5 న త్రివేణి సంగమంలో పవిత్ర స్నానం చేశారు. ఈ సందర్భంగా కాషాయ వస్త్రాలు, రుద్రాక్ష మాలను ధరించిన ప్రధాని సూర్యభగవానుడికి అర్ఘ్యమిచ్చారు. పుణ్య నదుల సంగమ స్థలిలో పాలు, పుష్పాలు, నీటిని సమర్పించారు. అనంతరం హారతి ఇచ్చారు. అంతకుమునుపు మోదీ మొదటగా ప్రయాగరాజ్ విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆ తర్వాత అరైల్ ఘాట్‌కు వెళ్లారు.

అక్కడి నుంచి యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌తో కలిసి బోటులో కుంభమేళా జరుగుతున్న చోటుకు చేరుకున్నారు. మార్గమధ్యంలో ఘాట్ల వద్ద నిలుచున్న భక్తులకు బోటు నుంచి అభివాదం

## 77 దేశాల రాయబారులు

మాట్లాడుతూ "ఈ పవిత్రమైన కార్యక్రమంలో పాల్గొనే అవకాశాన్ని నాకు కల్పించిన భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. నేను ఇక్కడ స్నానం చేసిన తర్వాత గొప్ప ఆధ్యాత్మిక శాంతిని పొందాను. ఇక్కడి భద్రత, నిర్వహణ, పరిశుభ్రమైన నీరు నాకెంతో నచ్చాయి. భారతీయ సంస్కృతి అత్యంత వైవిధ్యమైనది, ఎంతో లోతైన మూలాలను కలిగి ఉన్నది. ఇక్కడి ప్రజలు ఓ వైపు భారతీయ సంస్కృతిని పరిరక్షించుకుంటూనే మరోవైపు దానిని అనుసరించడం చాలా గొప్ప విషయం" అని కొనియాడారు.

స్లొవాకియా రాయబారి రాబర్ట్ మాట్లాడుతూ "ఈ అనుభవం మరపురానిది. ఇక్కడి ఆధ్యాత్మిక శక్తి, శాంతి నాపై గాఢమైన ముద్ర వేశాయి. ఈ పవిత్రమైన వేడుక ఇస్తున్న ప్రధాన సందేశం శాంతి, ఐక్యత. ఈ సందేశం యావత్ ప్రపంచానికి చేరుకోవాలి. ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న భారత ప్రభుత్వాన్ని, యూపీ ప్రభుత్వాన్ని, ప్రజలను అభినందిస్తున్నాను" అని అన్నారు.

"ఈ ధార్మిక కార్యక్రమం చూడటానికి రెండు కళ్లు చాలడంలేదు. నిజంగా అద్భుతంగా ఉంది. లక్షలాదిగా ప్రజలు ఈ ధార్మిక కార్యక్రమంలో భాగం పంచుకున్నారు. ఇంతటి సుసంపన్నమైన, లోతైన భారతీయ సంస్కృతిని చూసే భాగ్యం దక్కినందుకు గర్వపడుతున్నాను. ఈ పవిత్రమైన వేడుకలో పాలుపంచుకునే అవకాశాన్ని దక్కించుకున్న మేము ఎంతో అదృష్టవంతులం" అని క్యూబా రాయబారి జువాన్ కార్లోస్ మార్జాన్ పొంగిపోయారు.

ఈక్వెడార్ రాయబారి ఫెర్నాండో మాట్లాడుతూ "నాకు చిన్నప్పటి నుంచి కూడా ఏదో ఒక రోజున పవిత్ర గంగా నదిలో పుణ్యస్నానం చేయాలనే కల ఉంది. నేడు ఆ కల నిజమైంది. నావరకు ఇదొక అద్భుతమైన ఆధ్యాత్మిక అనుభవం. నేను భారతీయ సంస్కృతిలో భాగమైన యోగా, ఆయుర్వేదం, ధ్యానం గురించి ఎంతో నేర్చుకుంటున్నాను. ఇక్కడి వాతావరణం ఎంతో ప్రశాంతంగా ఉంది. ఇక్కడ ఉన్నందుకు నాకెంతో సంతోషంగా ఉంది" అని అన్నారు.

లిథువేనియా రాయబారి డయానా మికెవిసీన్ మాట్లాడుతూ తనకు భారత్‌తో ఎన్నో ఏళ్లుగా అనుబంధం ఉందని అన్నారు. అయితే కుంభమేళాలో పాల్గొనే అవకాశం తనకెప్పుడూ రాలేదని, ఇప్పుడు ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి హాజరు కావడంతో ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఉత్తరప్రదేశ్ మంత్రి ఏకే శర్మ మాట్లాడుతూ ఇక్కడికి వచ్చిన అనేక దేశాల రాయబారులు భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మికతను అందిపుచ్చుకోవాలని ఆకాంక్షిస్తున్నారని తెలిపారు.

వారు ఇక్కడి త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలను ఆచరించారని చెప్పారు. ఫిబ్రవరి 1నాటికి దేశ విదేశాల నుంచి 30 కోట్ల మందికి పైగా భక్తులు మహాకుంభమేళాను దర్శించుకొని పవిత్ర స్నానమాచరించారని మంత్రి చెప్పారు. మొదట్లో కుంభమేళాకు మొత్తంగా 45 కోట్ల నుంచి 50 కోట్ల మంది యాత్రీకులు వస్తారని అంచనా వేశామని, ప్రస్తుతం ఈ భక్త జన సందోహాన్ని చూస్తుంటే తమ అంచనా ఏ మాత్రం తప్పదని అనిపిస్తోందని చెప్పారు. ★



కథలు కథలుగా వింటుండే వారమని తెలిపారు. త్రివేణి సంగమంలో స్నానం చేయడంతో తమ జీవితాలు ధన్యమయ్యాయని వారు చెప్పారు. పాకిస్తాన్ నుంచి వచ్చిన ఈ హిందువులు ప్రయాగ రాజ్ రావడానికి ముందు హరిద్వార్‌కు వెళ్లారు. 480 మంది పూర్వీకుల చితా భస్మాన్ని అక్కడి పవిత్ర గంగా నదీ జలాల్లో కలిపారు. ★

చేశారు. ప్రయాగరాజ్ చేరుకోవడంతో తాను పరమానందం చెందినట్టు ప్రధాని తెలిపారు. భగవదనుగ్రహంతోనే తాను కుంభమేళాను సందర్శించినట్టు ఎక్స్‌లో పోస్టు చేశారు. పుణ్య స్నానమాచరిస్తున్న సమయంలో తాను దైవికమైన అనుభూతిని పొందినట్టు తెలిపారు. ప్రయాగరాజ్‌కు వచ్చే కోట్లాది భక్తుల తరహాలోనే తాను కూడా ఆధ్మాత్మిక పారవశ్యంలో అలౌకిక ఆనందాన్ని పొందినట్టు చెప్పారు. దేశ ప్రజలందరికీ శాంతి, సుఖం, జ్ఞానం, ఆరోగ్యం, సామరస్యాన్ని అనుగ్రహించాలని గంగామాతను తాను ప్రార్థించినట్టు ప్రధాని తెలిపారు. ★

## కుంభమేళాలో కుర్రాళ్లోయ్ కుర్రాళ్లు!

**కుం**భమేళాకు వస్తున్న వారిలో 30 ఏళ్ల లోపున్నవారు 50 శాతానికి పైగా ఉన్నారని మహామండలేశ్వర్ సంపూర్ణానంద్ మహరాజ్ తెలిపారు. సనాతన సంస్కృతికి చెందిన జాతరలో యువతరం పెద్ద ఎత్తున పాలుపంచుకోవడం ఓ ఆహ్వానించదగిన పరిణామం అని ఆయన అన్నారు. ఈ పరిణామం వెనుక ప్రధాని నరేంద్రమోదీ, యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కృషి ఎంతో ఉందని తెలిపారు. ఉభయులూ కూడా వెనుకబడిన సనాతన ధర్మాన్ని ముందుకు తీసుకురావడంలో ఓ కీలకమైన పాత్ర పోషించారని మహామండలేశ్వర్ కొనియాడారు. యువతరం కుంభమేళాలో పెద్ద సంఖ్యలో పాల్గొనడం వారిలో సాంస్కృతిక జాగృతికి సంకేతమని చెప్పారు. ఇలా వస్తున్న యువతీయువకులు సత్సంగం, కీర్తన, రామ కథ, భాగవత ప్రవచనాలు లాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారని ఆయన చెప్పారు. అలాగే యువతీయువకులు వారి వారసత్వపు సంపద, సంస్కృతి, జీవన సారం, తదితర విషయాల్లో సాధువుల సలహాలు, సూచనలు తీసుకుంటున్నారు. మహామండలేశ్వర్ చెప్పినదాన్ని బట్టి ఇప్పుడిది ఎంత దాకా వెళ్లిందంటే.. సనాతన ధర్మం, ఆధ్యాత్మికతలను నెటిజన్లు ఆన్‌లైన్‌లో ఎక్కువగా సెర్చ్ చేసేవాటిలో చోటు దక్కించుకున్నాయి.



# బౌద్ధం, సనాతనం సంగమించిన వేళ..!



త్రివేణి సంగమానికి సమీపంలో బౌద్ధం, సనాతన ధర్మం సంగమించిన ఓ చరిత్రాత్మక ఘట్టానికి ప్రయాగరాజ్ వేదిక అయ్యింది. అంతటి మహత్తరమైన కార్యక్రమానికి వసంత పంచమి పర్వదినం సాక్షిగా నిలిచింది. ప్రపంచానికి ఐక్యత, శాంతి, పరస్పర గౌరవం అనే సందేశాన్ని ఇచ్చింది. ప్రపంచ దేశాల నుంచి వచ్చిన బౌద్ధ సాధువులు, లామాలు, భిక్షువులు, సనాతన ధర్మ నేతలు ఈ రెండు ఆధ్యాత్మిక సంప్ర దాయాల మధ్య శతాబ్దాల నాటి బంధాన్ని మరింత పటిష్టపరిచారు.

వందలాదిగా బౌద్ధ సన్యాసులు ఊరేగింపుగా చేసిన పవిత్రమైన "బుద్ధం శరణం గచ్ఛామి, దమ్మం (ధర్మం) శరణం గచ్ఛామి, సంఘం శరణం గచ్ఛామి" స్మరణతో యావత్ ప్రయాగరాజ్ సౌభ్రాతృత్వ సందేశంతో ప్రతిధ్వనించింది. జునా అఖాడాకు చెందిన ఆచార్య మహామండలేశ్వర్ స్వామి అవదేశా నంద్ గిరి స్వాగతం పలకడంతో ప్రభు ప్రేమి శిబిరం వద్ద ఊరేగింపు ముగిసింది.

ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ పూర్వ సర్‌కార్యవాహ భయ్యాజీ జోషి సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ భౌగోళికంగా మహాకుంభమేళాకు ఉన్న ప్రాముఖ్యతను ప్రధానంగా ప్రస్తావించారు. ఆయన పవిత్రమైన గంగా, యమున, సరస్వతి నదుల సంగమానికి, వైవిధ్యమైన ఆధ్యాత్మిక సంప్రదాయాల సుహృద్భావ సంగమానికి మధ్య సారూప్యతను ఎత్తి చూపారు. "ప్రపంచం తరచుగా సంపద లేదా జనాభా అద్దాలతో శక్తిని చూస్తుంది. కానీ నిజమైన శక్తి యావత్ మానవజాతిని ఏకం చేసే సామర్థ్యంలో ఉంది. భారత్ తనదైన లోతైన ఆధ్యాత్మిక వారసత్వంతో ఈ శక్తిని సంపాదించుకుంది" అని వ్యాఖ్యా నించారు. భారత్ సుసంపన్నమైన బహుముఖతను, ఆధ్యాత్మిక సామరస్యాన్ని ప్రత్యక్షంగా తెలుసుకోవ డానికి మహాకుంభమేళాను సందర్శించా లని ప్రపంచ ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు.

**మూడు కీలక తీర్మానాలు**

సమావేశం అంతర్జాతీయ, ప్రాంత అంశాలను ప్రధానంగా ప్రస్తావిస్తూ మూడు కీలకమైన తీర్మానాలు చేసింది. వాటిలో మొదటిది బాంగ్లాదేశ్, పాకిస్థాన్ దేశాల్లో అల్పసంఖ్యాక వర్గాలకు చెందిన ప్రజల హక్కులు, గౌరవం పరిరక్షణకు అంతర్జాతీయ జోక్యం అవశ్యం. రెండవది టిబెట్ స్వయంప్రతిపత్తి, సాంస్కృతిక పరిరక్షణకు ముక్తకంఠంతో మద్దతు, టిబెట్ ధార్మిక, సాంస్కృతిక అస్తిత్వానికి కాపుకాయాల్సిన ఆవశ్యకత. చివరిదైన మూడవ తీర్మానం సనాతన ధర్మం, బౌద్ధం ఐక్యతను మరింత బలోపేతం చేసి శాంతి, అహింస, పరస్పర గౌరవాలను ప్రోత్సహించ డంలో ఉభయులు కలిసికట్టుగా పనిచేయాలని ప్రతినబూనింది.

సమావేశానికి నేపాల్, భూటాన్, మయన్మార్, శ్రీలంక, టిబెట్, జపాన్, కొరియా, కంబోడియా, లావోస్, వియత్నాం దేశాల నుంచి బౌద్ధ సన్యాసులు, ధార్మిక నేతలు హాజరయ్యారు. ★

# భూటాన్ రాజు పుణ్యస్నానం



భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నాంగ్యల్ వాంగ్ చుక్ ఫిబ్రవరి 4, మంగళవారం త్రివేణి సంగమంలో పవిత్ర స్నానమాచరించారు. వాంగ్‌చుక్ యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ సమక్షంలో సూర్యభగవానుడికి అర్ఘ్యమిచ్చారు. అంతకుముునుపు ప్రయాగరాజ్ విమానాశ్రయంలో భూటాన్ జాతీయ దుస్తులు ఘో, కేరాతో దిగిన ఆయనకు యోగి ఆదిత్యనాథ్ కాషాయ రంగు ఉత్తరీయాన్ని సమర్పించి, స్వాగతం పలికారు. అనంతరం భూటాన్ రాజు కాషాయ వస్త్రధారణతో త్రివేణి సంగమానికి చేరుకున్నారు. వాంగ్‌చుక్, యూపీ సీఎంతో పాటుగా రాష్ట్ర మంత్రులు స్వతంత్రదేవ్ సింగ్, నందగోపాల్ గుప్తా, మహామండ లేశ్వర్ సంతోష్ దాస్ జీ మహరాజ్ ఉన్నారు. భూటాన్ రాజు పుణ్య స్నానం చేసిన అనంతరం యోగి ఆదిత్యనాథ్‌తో కలిసి అక్షయ్‌వట, బడే హనుమాన్ ఆలయాన్ని సందర్శించారు. ప్రత్యేక పూజలు జరిపారు.

ఫిబ్రవరి 3, లక్నో విమానా శ్రయంలో దిగిన భూటాన్ రాజుకు కళాకారులు సాంస్కృతిక కార్యక్రమాలతో స్వాగతం పలికారు. అనంతరం రాజ్ భవన్ చేరుకున్న ఆయనకు గవర్నర్ ఆనందీబెన్ పటేల్ ఆతిథ్యమిచ్చారు. భూటాన్ రాజు మహాత్మా గాంధీ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ★



# భక్త జనసందోహం 40 కోట్లు

జనవరి 13, ఫిబ్రవరి 7 మధ్యకాలంలో ప్రయాగరాజ్‌లో పవిత్ర స్నానం చేసిన భక్తుల సంఖ్య 40 కోట్లకు పైగా ఉందని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించింది. అన్ని రోజుల్లోనూ మకర సంక్రాంతి పర్వదినాన 3.5 కోట్ల మంది భక్తులు, మౌని అమావాస్యనాడు ఎనిమిది కోట్లు, వసంత పంచమి పర్వదినాన 2.57 కోట్ల మంది భక్తులు త్రివేణి సంగమంలో స్నానమాచరించారని పేర్కొంది. ఫిబ్రవరి 7న ఆ సంఖ్య 48 లక్షలుగా ఉందని వెల్లడించింది. ★



# సురగంగ! భూ గంగ!! మహా కుంభమేళా!!!

ఓం నమఃశివాయ. ప్రపంచమంతా ఇప్పుడు భారతాన్ని చూస్తోంది. ఆనందంతో పరుగులు తీస్తున్న గంగా ప్రవాహ సందోహాన్ని, ఆ జలం పవిత్రతను మాకు కూడా కొంచెం ప్రసాదించమని ఉరకలు వేస్తూ ఎంతో ఉత్సాహంగా వెళ్తున్న జనసంద్రాన్ని ఆత్మీయంగా పలకరిస్తూ, ఆధ్యాత్మికతతో మనసు ఉప్పొంగేలా, హరహర శంకర, శంభోశంకర అంటూ నినాదాలతో మనసు పరవశించేలా హైందవ శంఖారావం విశ్వం నలుదిక్కులా మారుమోగేలా మహాకుంభమేళా ఉత్సవం అంగరంగ వైభవంగా సాగుతోంది.

ప్రయాగ–ఒక భౌగోళికమైన భూభాగం మాత్రమే కాదు. ఆధ్యాత్మికత నిండిన అరుదైన ప్రదేశం. గంగమ్మ తరంగ అంతరంగ నాదం. ప్రణవం నిండిన అలల సడి మనసున వినిపించే ముగ్ధ మనోహర ప్రాంతం. మోహినీ రూప పరమాత్మ పంచిన జ్ఞానామృతధార నుంచి నాలుగు అమృత బిందువులు. భూమిమీద నాలుగు ప్రదేశాలలో పడగా అందులో విశిష్టంగా చెప్పుకునే ప్రదేశం ప్రయాగ.

శివుని జటాజూటం నుంచి జాలువారిన గంగమ్మ, కన్నయ్య లీలలు కనులారా కన్న యమునమ్మ, బ్రహ్మజ్ఞానం ప్రవాహంగా మారిన సరస్వతమ్మ కలిసి త్రివేణీ సంగమంగా అజ్ఞానాంధకార తిమిరాలను దూరం చేసి, పాప ప్రక్షాళన చేసి, జ్ఞానజ్యోతులను జాగృతం చేసే విశిష్టత కలిగిన ముగురమ్మల మహిమాన్విత సుందర సంగమం త్రివేణీ సంగమం.

భౌతిక సుఖాలను పట్టించుకోకుండా ఎంతటి కష్టమైనా భరిస్తూ తల్లి గంగలో మునకలు వేయాలని, తెలిసీ తెలియక చేసిన పాపాలను పోగొట్టుకోవాలని, తమ జీవితకాలంలో మరలా పొందలేని మహద్భుతాన్ని ఈనాడే, ఇప్పుడే పొందాలని, తల్లి ఒడిలోని సుఖాన్ని మరలా గంగమ్మ ఒడిలో అనుభవించాలని, పసిపిల్లలా మారిన మనసుతో కల్మషం లేని హృదయంతో మునకలేయ కదలి వస్తున్నది భారతం.

త్రిమూర్తుల కృపాతరంగాలు త్రివేణీ సంగమంగా మారి కన్నుల పండుగగా జాతి, కుల, వర్ణ భేదాలు మరచి 'మనమంతా హిందువులం. భగవద్భక్తులం, సనాతన ధర్మరక్షకులం' అంటూ హిందూ సందోహ బలాన్ని ప్రపంచానికి చూపిస్తూ ఎన్నో కష్టనష్టాలు, యుద్ధాలు, ఆటుపోట్లు ఎదురైనా భారతమాత భగవద్భక్తులనీ, వేల శివాజీలని, ఝాన్సీరాణీలను జాతికి అందిస్తూనే ఉంటుందని నిరూపిస్తూ, సనాతన ధర్మాన్ని ఎవరూ ఏమీ చేయలేరని హెచ్చరిస్తూ, ధర్మానికి కీడు తలపెడితే భగవంతుడు ఏదో ఒక రూపంలో ఉద్భవిస్తాడన్న గీతా వాక్యాన్ని తలపిస్తూ హిందూ జన సంద్రం సంగమ స్నానానికి తరలి వస్తోంది.

సురగంగలో స్నానమాడే దేవీదేవతలు భూగంగలో స్నానమాచరించాలని, వైకుంఠంలో ఉండే విష్ణువు తన పాదాల నుంచి ఉద్భవించిన గంగమ్మ అందాలు చూడాలని, కైలాస శివుడు తన శిరసుపై ఉండే గంగమ్మ పొంగులు కనాలని, విష్ణు పాదాలను గంగాజలంతో కడిగిన బ్రహ్మ ఆ పవిత్ర జలంలో మునకేయాలని, వారి దేవేరులతో కలిసి మారు రూపాలలో వచ్చి అమృతస్నానం ఆచరించేది ఆ సంగమంలోనే. తమ తమ జీవితాలని భగవంతుడికే అర్పించి నిద్రాహారాలు మరిచి, భౌతిక సుఖాలకు దూరంగా ఉండే సాధు పుంగవులు, విశ్వ కల్యాణం కోసం యజ్ఞయాగాదులు చేసే రుత్విక్కులు, దేశం కోసం, ధర్మం కోసం నిరంతరం కృషిచేసే దేశభక్తులూ, స్నానమాచరించే ఆ జలంలోనే తాము కూడా మునకలేస్తే చాలని మనసున తలచి బయలుదేరి వెళ్లిన సామాన్యులెందరో! ఎంతో ప్రయాసతో వెళ్లిన వారందరికీ ప్రయాగ స్వాగతం పలికి సంగమ గంగమ్మ సమంగా దీవించి పంపిస్తుంటే, 'ఆహా! తల్లికి పిల్లలంతా సమానమే కదా' అని మనసు ఆనందంతో ఉప్పొంగి, ఆనందబాష్పాలుగా, ఆ గంగ కన్నీటి గంగగా మారి పెల్లుబికి వస్తున్నది.

పూర్వ జన్మ వాసనలో, కర్మఫల ప్రభావమో, ఆధ్యాత్మికతలోని ఆనందమో, వారిని మన వారిగా మారుస్తోంది. వేలమంది విదేశీయులు ఆ సంగమంలో స్నానం చేసి, జైహింద్ అనే నినాదంతో, ఉప్పొంగిన ఆనందంతో, మాటలు రాని మౌన భావాలతో భావ ప్రకటన చేస్తుంటే 'ఇది కదా నా తల్లి భారతి వైభవం' అని గర్వించే ఉత్సవం.

మాటలు రాని నాతోనే ఇన్ని పలుకులు పలికించిన ఈ మహాకుంభమేళా నిరాటంకంగా జరగాలని ఆ పరమేశ్వరుణ్ణి ప్రార్థిస్తూ...


హిందూ బంధువులారా, సనాతన ధర్మ రక్షకులారా.

గగనానికి గగనమే సాటి, సంద్రానికి సంద్రమే పోటీ.

మహాకుంభమేళాకి సాటిరాదు మరొకటి.

ఒకరిచ్చే రికార్డు కాదు, అవార్డు కాదు, దీనికి పోటీ మరొటి లేదు.

**జైహింద్, జై భారత్.**



మాదిరాజు సుష్మ
9866845154

కథ

# వినిపించే రాగాలు

కె.కె. భాగ్యశ్రీ

"విద్యా... కొంచెం మంచి నీళ్లం దుకో..." హాల్లోనుంచి భర్త కేకేసినట్లుగా అనిపించి, చేస్తున్న పని మధ్యలోనే ఆపేసి, గ్లాసుతో మంచినీళ్లు పట్టుకుని హాల్లోకి నడిచింది విద్యావతి.

"ఇదేంటి" అమెవైపు చూస్తూ కళ్లెగరేశాడు నిశాపతి.

"మంచి నీళ్ళు అడిగారు కదా!"

"నేనడిగానా?" అయోమయంగా చూశాడు నిశాపతి.

"ఏమో! అడిగినట్లుగా అనిపించింది. అందుకే తెచ్చాను." సంజాయిషీ ఇచ్చింది విద్యావతి ఏదో తప్పు చేసినట్లుగా తలదించుకుంటూ.

"సరిపోయింది సంత" అతడు హేళనగా అనక పోయినా, అలానే అనుభూతి చెందింది ఆమె.

"నీకు వినబడాల్సినవి వినబడవు కానీ,అక్కరలేనివి మా బాగా వినిపిస్తాయి." నిశాపతి విసిరిన వాగ్బాణం ఒక ములుకులా విద్యావతి మదిలో నాటుకుంది.

కళ్లలో అలుముకున్న నీటి తెరలు అతడికి కనబడకుండా ముఖం పక్కకి తిప్పుకుని, చేతిలోని నీళ్ల గ్లాసు అక్కడే ఉన్న టీపాయ్ మీద పెట్టేసి వెనుదిరిగింది విద్యావతి.

తానన్న మాటలకి ఆమె నొచ్చుకుందని ఎరిగిన నిశాపతి "ఇప్పుడు నేనేమన్నాననీ! ఉన్నమాటేగా?" అన్నాడు కాస్త గట్టిగా.

ఉన్నమాటే అయినా తనలోని శారీరిక వైకల్యాన్ని పదేపదే ఎత్తి చూపుతూ, అతడు తన కుసంస్కారాన్ని బయటపెట్టుకుంటున్నాడని అతడికి ఎప్పటికి తెలుస్తుంది!

విద్యావతి కళ్లమ్మట బొటబొటా నీళ్లు కారాయి.

విద్యావతికి చెముడు చిన్నప్పటి నుంచీ లేదు. చెముడంటే పూర్తిస్థాయి చెముడు కాదు. పాక్షికంగా.. అంటే కొన్నిరకాల మాటలు, కొన్ని ఫ్రీక్వెన్సీలలో ఉండే శబ్దాలు వినబడవు.

ఉదాహరణకి ఇయర్ ఫోన్స్ పెట్టుకుని పాటలు గాని వింటే ఒక చెవిలో చక్కగా వినబడుతుంది. వేరే చెవిలో పెట్టుకుంటే ఏదో నూతిలో నుంచి వస్తున్నట్లుగా వినబడతాయి.

మామూలుగా మనుషులు మాట్లాడుకుంటూంటే స్పష్టంగా మాట్లాడే మాటలు చక్కగా వీనులని తాకుతాయి. కాని, కొంచెం వేగంగా, అస్పష్టంగా మాట్లాడే భర్త మాటలు మాత్రం వినిపించీ, వినిపించ నట్లుగా అనిపిస్తాయి. మళ్లీ మళ్లీ అడిగితే నిశాపతికి విసుగు.

"అబ్బ! నీ చెముడు కాదుగాని, నేను చస్తున్నా. ప్రతీదీ ఒకటికి పదిసార్లు చెప్పాల్సి వస్తోంది." అనో "నీకు చెముడు కదా అందుకే కాస్త గట్టిగా అరిచి చెప్పా." అనో అసహనంగా అతడు పలికే మాటలు విద్యావతి హృదయాన్ని కల్లోలపరుస్తాయి.

అసలు విద్యావతికి ఈ స్థితి ఎందుకు వచ్చిందో తెలుసుకోవాల్సి వస్తే మూడేళ్ల కిందట ఆమెకు హఠాత్తుగా చెవిలో అసౌకర్యం ఏర్పడింది. అస్తమానం చెవిలో తడిగా అనిపించడం, లాడి లాంటి పదార్థం చెవిలో ఉత్పన్నమై, దుర్వాసన రావడం లాంటి ఇబ్బందులు తలెత్తాయి.

అది బయటకు కారడం లాటిదేదీ జరగలేదు గాని, చెవిలో తేమగా ఉండడంతో తరుచుగా దూది బడ్స్ లాంటివి పెట్టి చెవిలో శుభ్రపరుచుకోవడం ప్రారంభించింది విద్యావతి.

వెంటనే స్పందించి, డాక్టర్‌ని కలిస్తే పరిస్థితి వేరేగా ఉండేదేమో కాని, చిన్నపాటి సమస్యే కాబోలు, దానంతట అదే తగ్గిపోతుందిలే అన్న నిర్లక్ష్యం సమస్యని పెద్దది చేసింది. కొద్దికొద్దిగా వినికిడి శక్తి తగ్గడం మొదలైంది.

ఇంట్లో చెబితే అందరూ ఆమెకి ముక్క చీవాట్లేశారు. ఇలాంటి విషయాల పట్ల అజాగ్రత్త తగదని ఆమెని మందలించి చెవి, ముక్కు, గొంతు నిపుణుడికి చూపించారు.

చెవిలో డస్ట్ పేరుకుపోవడం వలన అలా అవుతోందని చెప్పి, చెవి క్లీన్ అవడానికి ఏవో ఇయర్ డ్రాప్స్ రాశారు. భయపడాల్సిన పనిలేదని, తగ్గిపోతుందని డాక్టర్ గారు హామీ ఇచ్చారు కూడా.

అప్పటికి విద్యావతి మనసు కుదుటపడింది. కాని, వైద్యుడు హామీ ఇచ్చినట్లుగా ఆమెకి నయమవలేదు. సరికదా సమస్య మరింత తీవ్రమైంది.

మళ్లీ డాక్టర్ గారిని సందర్శించుకుంటే, వేరే మందులు మార్చి ఇచ్చారు.

ఈసారీ తగ్గలేదు. ఈయనతో లాభం లేదని వైద్యుడిని మార్చారు. ఆయన చెవిని పరీక్షించి కర్ణభేరి పొరకి చిన్న రంధ్రం పడిందని, మందుల వలన తగ్గుతుందని చెప్పారు. కాని, ఆయన హామీ కూడా ఫలించలేదు.

అప్పుడు విద్యావతి పెద్దకొడుకన్నాడు 'ఆపరేషన్ అవసరమేమోనమ్మా! డాక్టర్ గారిని అడిగి చేయించేసుకో. ఎలాగూ నాకు హెల్త్ ఇన్స్యూరెన్స్ కవరేజ్ ఉంది కదా!"

మళ్లీసారి డాక్టర్‌ని కలిసినప్పుడు విద్యావతి డాక్టర్ గారిని ఈ విషయమై అడిగింది.

"చూద్దామమ్మా...మందులవలన తగ్గకపోతే అదే చేద్దాం." అన్నాడాయన.

మందుల వలన ఏ ప్రయోజనమూ కనిపించడంలేదు. పైగా ఆ డాక్టర్ గారి హాస్పిటల్‌లో హెల్త్ ఇన్స్యూరెన్స్ కవరేజ్ కూడా లేదని తెలిసింది.

"ఎటూ హెల్త్ కవరేజ్ ఉంది కదా! మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో కన్సల్ట్ చేద్దాం. అక్కడైతే



ట్రీట్‌మెంట్ బాగుంటుంది." అన్నాడు నెల రోజులుగా ఇ.ఎన్.టి.ల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ విసిగిపోయిన నిశాపతి.

అనుకున్నట్లుగానే మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఇ.ఎన్.టి.ని కన్సల్ట్ చేశారు. ఆయన విద్యావతి చెవిని పరీక్షించి "లాభంలేదమ్మా! ఆపరేషన్ చేయాల్సిందే. చూడండి. పొర మొత్తం వదిలేసింది." అంటూ కంప్యూటర్ స్క్రీన్ మీద కనబడుతున్న ఆమె చెవి భాగాన్ని చూపించాడు.

విద్యావతికి ఏమీ బోధపడలేదు. కాని, అర్థమైనట్లుగా తలాడించింది.

తమకి హెల్త్ ఇన్సూరెన్స్ కవరేజ్ ఉందని డాక్టర్‌కి చెప్పాడు నిశాపతి.

సంబంధిత ఇన్‌చార్జిని కలవమని, అందుకు కావలసిన ఫార్మాలిటీస్ అన్నీ పూర్తి చేసుకుని హాస్పిటల్‌లో చేరితే వెంటనే ఆపరేషన్ చేసేస్తానని చెప్పాడు డాక్టర్.

ఆ తరువాత జరగవలసిన ప్రక్రియ అంతా పూర్తి అయ్యాక హాస్పిటల్‌లో చేరింది విద్యావతి.

ఆనాటి మధ్యాహ్నమే ఆమెకి చెవి ఆపరేషన్ చేశారు. చెవిలో కృత్రిమ పొర వేశారు.

తీసుకోవలసిన జాగ్రత్తలు చెప్పి ఆమెను మరునాటి ఉదయమే డిశ్చార్జ్ చేశారు. దూరాన ఉన్న పిల్లలని ఇబ్బంది పెట్టడం దేనికని వాళ్లు పిల్లలని రమ్మని చెప్పలేదు. అనుక్షణం ఫోన్లు చేసి తల్లి యోగక్షేమాలు విచారిస్తూనే ఉన్నారు.



ఇంటికొచ్చిన తరువాత ఇంట్లోని పనులు చేయడమే నిశాపతి తలకి మించిన భారమైంది. 'అలవాటు లేని ఔపాసన' కారణంగా అతడు వంట చేయడానికి తడుముకున్నాడు.

తనని చూడడానికి వచ్చిన ప్రాణ స్నేహితురాలితో భర్త పడుతున్న అవస్థ గురించి చెప్పుకుని వాపోయింది.

దానికి ఆమె 'బాధపడకు విద్యా! నాకు తెలిసిన క్యాటరింగ్ అవిడ ఉంది. ఆమె కూరలు గట్రా ఇంటికి తెచ్చి ఇస్తుంది. అన్నయ్య గారిని కుక్కర్ ఒక్కటీ పెట్టేసుకోమను." అంటూ సదరు ఆమె ఫోన్ నంబర్ ఇచ్చింది.

"రక్షించావు తల్లీ." ఆత్మీయంగా స్నేహితురాలి చేయి పట్టుకుంది విద్యావతి.

కొన్నాళ్లు గడిచాయి. ఆపరేషన్ చేసిన చెవి బ్రహ్మాండంగా వినిపించడంతో విద్యావతి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.

'ఆధునిక వైద్యంలో అసాధ్యం అన్న పదానికి చోటే లేదు కదా!' అనుకుని మురిసిపోయింది.

అయితే మురిపెం మూణ్ణాళ్ల ముచ్చటే అయ్యింది. క్రమక్రమంగా చెవి వినికిడి శక్తిని కోల్పో సాగింది. మామూలుగా మనుషులు తన సమక్షంలో మాట్లాడిన మాటలు బాగానే వినబడుతున్నా, ప్రత్యేకించి ఆపరేషన్ చేసిన చెవి వైపు మాట్లాడే మాటలు అంతగా వినబడడం లేదు. ఇయర్ ఫోన్స్ పెట్టుకుని పాటలు వింటూంటే దెబ్బతిన్న చెవిలో అస్సలు వినబడడంలేదు. అలాగని అన్నీ కాదు. కొన్ని వినబడి, కొన్ని వినబడకా చెవిలో విపరీతమైన హోరు ధ్వనులన్నీ మారుమోగుతూ 'గుయ్యే'మని శబ్దం రావడం. ఈ ఇబ్బందులన్నీ చాలా చిరాకు కలిగించడంతో విసిగిపోయింది. వెంటనే గాబరాగా డాక్టర్ దగ్గరకు పరుగెత్తింది విద్యావతి.

ఆయన యధావిధిగా చెవిని తనిఖీ చేసి "అంతా బాగానే ఉందమ్మా. పొర కొంచెం వెనక్కి జరిగినట్లుంది. ఎందుకైనా మంచిది. వినికిడి పరీక్ష చేయించుకోండి." అంటూ హియరింగ్ సొల్యూషన్స్ వారికి రాసి ఇచ్చాడు.

అక్కడికీ వెళ్లింది విద్యావతి. అక్కడి సిబ్బంది ఆమెను పరీక్షించి హియరింగ్ ఎయిడ్ పెట్టుకుంటే మంచిదని సూచించారు.

ఆ రిపోర్ట్ పట్టుకుని డాక్టర్‌ని సందర్శించింది.

"అవునమ్మా! మీరు డయాబెటిక్ కాబట్టి చెవిలో నరాలు చచ్చుబడిపోయి మీకు శాశ్వత బధిరత్వం ఏర్పడినట్లుగా అనిపిస్తోంది. చెవికి మిషన్ పెట్టుకోవడమే పరిష్కారం."అని చెప్పాడాయన.

నిశాపతి ఆశ్చర్యపోతూ ఆ పొట్లాం విప్పి చూశాడు. అందులో మిలమిల మెరుస్తున్న మూడుపేటల చంద్రహారం, అరడజను గాజులు ఉన్నాయి. “నీ బంగారం అమ్మడమా!? ఇది మీ అమ్మ నీకు పెట్టిన బంగారం” నివ్వెరపోయాడు. “ఫరవాలేదు. బతికి బాగుంటే మళ్లీ చేయిద్దు రుగాని.” నవ్వింది విద్యావతి. నిశాపతి నోరు మూగవోయింది. చూపులో అపరాధభావన నిండింది.



హతాశురాలైంది విద్యావతి. ప్రపంచంలోని చైతన్యమంతా ఒక్కసారి స్తంభించిపోయినట్లుగా అనుభూతి చెందింది.

పంచేంద్రియాలలో ఒకటైన చెవి, తన పనితనాన్ని కోల్పోవడం వలన, తాను శాశ్వతంగా చెవిటి దానిగా మిగిలిపోవడాన్ని ఆమె జీర్ణించుకోలేకపోతోంది.

“ఇప్పుడేమైందమ్మా! అలా బాధపడుతున్నావు. నీ ఎదురుగా మాట్లాడిన మాటలు బాగానే వినబడుతున్నాయి కదా! ఇక హియరింగ్ ఎయిడ్ అంటావా? ఇప్పటి నుంచీ చెవిలో మిషన్ పెట్టుకుని ఎంతకని బతుకుతావు? మరీ అవసరం అనుకుంటే పెట్టుకుందువు గాని.” ఆవేదన చెందుతున్న తల్లిని ఊరడించాడు పెద్దకొడుకు.

కొడుకు చెప్పిన మాటా బాగానే ఉందనిపించింది విద్యావతికి. అక్కడి నుంచీ మొదలైనాయి ఆమెకి రకరకాల అగచాట్లు. ఏదైనా వినిపించక, మళ్లీ మళ్లీ అడిగితే బాహాటంగానే విసుక్కోవడం ప్రారంభించాడు నిశాపతి. ఆమె అడిగిన దానికి సమాధానం చెవులు చిల్లులు పడేంత గట్టిగా అరచి చెప్పసాగాడు.

అదేమని విద్యావతి అడిగితే “నీకు చెముడు కదా! అందుకే అలా అరిచి చెప్తున్నా.” అనేవాడు.

పదే పదే తన వైకల్యాన్ని ఎత్తి చూపుతూ ఉంటే భరించలేకపోతోంది విద్యావతి.

చెవిటి వాళ్లు కొంచెం గట్టిగా మాట్లాడతారని ఎక్కడో వింది ఆమె. తమకు వినిపించకపోవడంతో, ఎదుటివారికీ వినబడదనుకుని వారికి తెలియకుండానే స్వరం పెంచి మాట్లాడడం వాళ్లకి అలవాటవుతుందని ఆమెకి ఎవరో చెప్పారు. అది నిజమేనని ఆనాడు బ్యాంక్ పనిమీద వెళ్లినప్పుడు నిరూపితమైంది.

కౌంటర్‌లోని ఉద్యోగి ఏదో ప్రశ్నించినప్పుడు కాస్త గట్టిగా బదులిచ్చిన విద్యావతిని కొరకొర చూస్తూ “ఎందుకంత గట్టిగా అరుస్తారు? నాకేమీ చెముడు లేదు.” అంది కాస్త పరుషంగా.

“సారీమ్మా నాకుంది” అంది విద్యావతి తనలో తానే మాట్లాడుకుంటున్నట్లుగా.

ఆమెకి చాలా అవమానంగా ఉంది. ఈ బాధ భరించలేక చెవిటి మిషన్ పెట్టుకుందామంటే అదీ చిరాకుగానే ఉంటుందని ఆగిపోతోంది.

మొత్తమ్మీద ఈ వినికిడి శక్తి తగ్గడం ఆమె జీవన విధానాన్నే దెబ్బతీసింది.

తనకి చెవిలో సమస్య ఉందని తెలిశాక అంతలా ఆరాటపడి తనకు వైద్యం చేయించిన భర్త, ఆ వైద్యానికి ప్రయోజనం లేకపోయిన తరువాత మునుపటిలా మాట్లాడడం తగ్గించాడు. మనసులో మాటలు కూడా పంచుకోవడం మానేశాడు. ఆర్థిక లావాదేవీల గురించిన చర్చలు అసలే లేవు.

ఏదో తనకు పరిచయంలేని వింతలోకంలోకి వెళ్లి జీవిస్తున్నట్లుగా అనిపిస్తోంది విద్యావతికి.

కాలం భారంగా సాగుతోంది.

* * *

గత నాలుగు రోజులుగా భర్తని గమనిస్తున్న విద్యావతికి అతడేదో మానసిక బాధను అనుభవిస్తున్నట్లుగా అనిపించింది.

పదేపదే ఫోన్‌లో మాట్లాడుతూ దేనికో ఆందోళన పడుతున్నాడు నిశాపతి. ఆ కాల్స్ బిల్డర్ దగ్గర నుంచి అని విద్యావతి తెలుసుకుంది.

ఎప్పుడో పదిహేనేళ్ల కిందట కొన్న స్థలంలో డ్యూప్లెక్స్ హౌస్ కట్టించాడు నిశాపతి బ్యాంకులో లోన్ తీసుకుని నాలుగు నెలల క్రితమే అతి కొద్దిమంది బంధుమిత్ర సమేతంగా నూతన గృహప్రవేశం కూడా కావించాడు. ఇంట్లో దిగిన తరువాత కూడా ఇంటిపనులు కొనసాగాయి. కొద్దిపాటి ఫినిషింగ్ వర్క్ ఉండిపోతే నెమ్మదిగా నత్త నడకన చేయసాగాడు బిల్డర్.

అతడికి కొద్ది మొత్తంలో డబ్బు బాకీ కూడా ఉండిపోయింది. దాచుకున్న మూలనిధులన్నీ తరిగిపోయి, రిక్తహస్తాలతో మిగిలాడు నిశాపతి.

అలాంటప్పుడు భర్తని సముదాయించింది విద్యావతి. “ఎలాగోలా ఇద్దాం లెండి. మీరు బెంగ పెట్టు కోకండి.” అన్న విద్యావతిని హేళనగా చూసి “హా...మీ తాత దాచిన ముల్లె తీసుకొద్దువుగాని. లేకపోతే బ్యాంకుకి కన్నం వేద్దాం” అన్నాడు నిశాపతి.

మనసు చివుక్కుమన్నా అప్పటికి మౌనంగా ఉండిపోయింది విద్యావతి.

మొత్తానికి ఈ మధ్యనే బిల్డర్ పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేశాననిపించాడు.

మరుక్షణం నుంచీ నిశాపతి మీద ఇవ్వాల్సిన డబ్బులకోసం ఒత్తిడి తీసుకు రాసాగాడు.

ఇవేమీ భార్యకి చెప్పలేదు నిశాపతి. అంతగా వినపడని దానికి చెప్పాల్సిన అవసరం లేదనుకున్నాడో ఏమో! భర్త అలా ముఖం వేలాడేసుకుని దిగులుగా కూర్చోవడం గమనించిన విద్యావతి, అతడి మనోవ్యాకులతకి కారణం ఏమై ఉంటుందో గ్రహించగలిగింది. భర్త వేదన తనదిగా భావించింది.

‘అప్పు లేనివాడు అధిక సంపన్నుడు’ అన్నారు. అందుకే అతడిని రుణ విముక్తుడిని చేయడంలో తన వంతు సహకారమందించాలని తలపోసింది.

“హు...” తన ముందు నిలబడి చిన్నగా దగ్గిన భార్యకేసి ప్రశ్నార్థకంగా చూశాడు నిశాపతి.

“బిల్డర్ డబ్బులకోసం పీడిస్తున్నాడులా ఉంది?”

“అవును.అయినా ఈ విషయాలు నీకెందుకు? నువ్వేమన్నా ఆర్చేదానివా? తీర్చేదానివా?” ముఖం ముడుచుకున్నాడు నిశాపతి.

విద్యావతి మాట్లాడకుండా తన చేతిలో ఉన్న పొట్లాన్నీ అతడి ముందుంచింది.

మళ్లీ అదే చూపు చూశాడు నిశాపతి.

“ఇవి అమ్మో, తాకట్టు పెట్టో అతగాడి అప్పు తీర్చేయండి.” మృదువుగా పలికింది విద్యావతి.

నిశాపతి ఆశ్చర్యపోతూ ఆ పొట్లాం విప్పి చూశాడు. అందులో మిలమిల మెరుస్తున్న మూడుపేటల చంద్రహారం, అరడజను గాజులు ఉన్నాయి. “నీ బంగారం అమ్మడమా!? ఇది మీ అమ్మ నీకు పెట్టిన బంగారం” నివ్వెరపోయాడు.

“ఫరవాలేదు. బతికి బాగుంటే మళ్లీ చేయిద్దురుగాని.” నవ్వింది విద్యావతి.

నిశాపతి నోరు మూగవోయింది. చూపులో అపరాధభావన నిండింది.

“అసలు బిల్డర్ నన్ను డబ్బులకోసం వేధిస్తున్నాడని నీకెలా తెలిసింది?” మాట పెగల్చుకున్నాడు నిశాపతి.

“నేను మీ భార్యని. మీ బాధ, ఆనందం, కష్టం–సుఖం ఇవన్నీ నాకు మీరు నోరు విప్పి చెప్పకుండానే తెలిసిపోతాయి. మీరు చెప్పినా ఇప్పుడు నాకు వినిపించదనుకోండి. నాకు ఒక చెవిలో కొన్ని మాటలు, ఇయర్ ఫోన్స్ పెట్టుకున్నప్పుడు కొన్ని రకాల పాటలు వినబడవని మీకూ తెలుసు.

నాకు వినికిడి శక్తి తగ్గిపోయి ఉండవచ్చు. కాని, నా మనసుకి చెవులున్నాయి. మీ గుండె చప్పుళ్లని అవి వినగలవు.

మీ ఎద సవ్వళ్లు, మీ మనసులోని భావాలు నాకు ‘వినిపించే రాగాలు’. మీరు నోరు విప్పి చెప్పకపోయినా మీ అంతరంగం నాకు సుతిమెత్తని సంగీతంలా నా లోలోపలి వీనులకి వినిపిస్తూనే ఉంటుంది.” సున్నితంగా నవ్వి అవతలకి తరలి పోతున్న విద్యావతివైపు వెర్రివాడిలా చూస్తూండి పోయాడు నిశాపతి.

వచ్చేవారం కథ..

**సంరక్షణ**

– వి.రాజారామమోహన రావు








భారత మహిళా క్రికెట్లోకి తెలంగాణా నుంచి మరో మెరుపు ఆల్ రౌండర్ గొంగడి త్రిష దూసుకొచ్చింది. 2024 ఐసీసీ మహిళా జూనియర్ ప్రపంచకప్ ను భారత్ వరుసగా రెండోసారి గెలుచుకోడంలో ఆమె కీలకపాత్ర పోషించింది.

# మహిళా క్రికెట్ 'యువరాణి' త్రిష!

కౌలాలంపూర్ వేదికగా జరిగిన 2024 ఐసీసీ అండర్-19 మహిళా ప్రపంచకప్‌ను ప్రస్తుత చాంపియన్ భారత్ వరుసగా రెండోసారి గెలుచుకొని తనకు తానేసాటిగా నిలిచింది. 2023లో ప్రారంభ ప్రపంచకప్‌ను సొంతం చేసుకొన్న భారత్ కొద్దిమాసాల విరామంలోనే టైటిల్ నిలుపుకో గలిగింది. లీగ్ దశ నుంచి నాకౌట్ ఫైనల్స్ వరకూ భారత్ అజేయంగా, తిరుగులేని విజేతగా నిలవడంలో తెలంగాణా ఆల్ రౌండర్, 19 ఏళ్ల గొంగడి త్రిష ప్రధానపాత్ర పోషించింది. ప్రపంచకప్ ఫైనల్లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుతో పాటు టోర్నీకే అత్యుత్తమ క్రీడాకారిణిగా నిలిచిందంటే.. ప్రపంచకప్ కేవలం త్రిష 'షో'గా ముగిసిందంటే అతిశయోక్తి కాదు.

**భద్రాచలం నుంచి ప్రపంచ క్రికెట్‌కు...**

భద్రాచలంలో క్రీడానేపథ్యం కలిగిన ఓ కుటుంబంలో పుట్టిన త్రిష తండ్రి, జాతీయ హాకీ మాజీ క్రీడాకారుడు, ఫిట్ నెస్ ట్రెయినర్ రామిరెడ్డి ప్రేరణతో నాలుగేళ్ల చిరుప్రాయంలోనే క్రికెట్ ఆటలో అడుగుపెట్టింది. నాలుగు సంవత్సరాల పాటు తండ్రి శిక్షకుడుగా క్రికెట్ ఓనమాలు దిద్దుకొని మెరుగైన శిక్షణ కోసం సికింద్రాబాద్‌కు తరలి వచ్చింది. మిథాలీరాజ్, వీవీఎస్ లక్ష్మణ్ లాంటి పలువురు మేటి క్రికెటర్లను తీర్చి దిద్దిన సెయింట్ జాన్స్ క్రికెట్ అకాడమీలో సాధన ప్రారంభించింది. అకాడమీ శిక్షకుడు శ్రీనివాస్ పర్యవేక్షణలో రాటు దేలింది. పేస్ బౌలింగ్ ఆల్ రౌండర నుంచి లెగ్ స్పిన్ ఆల్ రౌండర్ గా రూపుదిద్దుకొంది.

ఎనిమిదేళ్ల వయసుకే అండర్-16, 12 సంవత్సరాల వయసుకే అండర్ -19 విభాగాలలో తెలంగాణాజట్లకు ప్రాతినిథ్యం వహించడం ద్వారా సత్తా చాటుకొంది. 13 సంవత్సరాల వయసులో బీసీసీఐ నిర్వహించిన చాలెంజర్ క్రికెట్ టోర్నీలో పాల్గొనడం ద్వారా జాతీయస్థాయిలో గుర్తింపు సంపాదించు కోగలిగింది.

**మిథాలీ ప్రేరణతో........**

భారత మాజీ కెప్టెన్, దిగ్గజ క్రికెటర్ మిథాలీ రాజ్‌ను అభిమానించే త్రిష తొలిసారిగా 2023 ప్రారంభ ప్రపంచ మహిళా అండర్ -19 ప్రపంచకప్‌లో భారత్ తరపున బరిలో నిలిచింది. స్కాట్లాండ్ ప్రత్యర్థిగా అర్థశతకం సాధించి ఫైనల్లో 24 పరుగులు సాధించింది. మొత్తం 116 పరుగులతో తొలి ప్రపంచకప్ పతకాన్ని అందుకొంది. 2024 ప్రపంచకప్ టోర్నీలో త్రిష విశ్వరూపమే ప్రదర్శించింది. లీగ్ దశ నుంచి నాకౌట్ ఫైనల్స్ వరకూ త్రిష పరుగుల మోత మోగించింది.

**కౌలాలంపూర్ లో రికార్డుల మోత...**

గత 14 ఏళ్లుగా క్రికెట్ సాధన చేస్తున్న త్రిష కౌలాలంపూర్ ప్రపంచకప్ టోర్నీలో ఆకాశమే హద్దుగా చెలరేగిపోయింది. అండర్ -19 ప్రపంచకప్ టోర్నీ చరిత్రలోనే శతకం సాధించిన తొలి బ్యాటర్, ఓపెనర్‌గా త్రిష చరిత్ర సృష్టించింది.

స్కాట్లాండ్ ప్రత్యర్థిగా జరిగిన లీగ్ మ్యాచ్‌లో త్రిష కేవలం 59 బంతులు మాత్రమే ఎదుర్కొని 110 పరుగులతో అజేయంగా నిలిచింది. దక్షిణాఫ్రికాతో జరిగిన టైటిల్ పోరులో త్రిష 15 పరుగులకే 3 వికెట్లు పడగొట్టడంతో పాటు 44 పరుగులతో నాటౌట్‌గా నిలిచింది.

బ్యాటింగ్‌లో 7 మ్యాచ్‌ల్లో 77.25 సగటుతో 309 పరుగులు, లెగ్ స్పిన్నర్ గా 6.42 సగటుతో 7 వికెట్లు సాధించడం ద్వారా 'ప్లేయర్ ఆఫ్ ద ఫైనల్స్', 'ప్లేయర్ ఆఫ్ ద ప్రపంచకప్' అవార్డులు సొంతం చేసుకొంది.

ప్రపంచకప్ అత్యుత్తమ సగటు, అత్యుత్తమ స్ట్రయిక్ రేటు, అత్యధిక పరుగులు, అత్యుత్తమ ఆల్ రౌండర్, అత్యుత్తమ ఓపెనర్, అత్యధిక ఫోర్లు సాధించిన ప్లేయర్ ఘనతలను త్రిష దక్కించుకొంది.

తన ఈ ఘనత తనబాగు కోసం ఉద్యోగాన్ని, సొంతవూరు భద్రాచలాన్ని విడిచి పెట్టిన నాన్న రామిరెడ్డికి అంకితమిస్తున్నట్లు ప్రకటించి తండ్రిపట్ల తన ప్రేమను, కృతజ్ఞతను చాటుకొంది.

**రాష్ట్ర సర్కార్ రూ.కోటి నజరానా**

త్రిషను తెలంగాణా ప్రభుత్వం కోటి రూపాయల ప్రోత్సాహక నగదు బహుమతితో వెన్నుతట్టి ప్రోత్సహించింది. ఐసీసీ అండర్ -19 మహిళా ప్రపంచకప్‌ను వరుసగా రెండోసారి గెలుచుకొన్న భారతజట్టుకు భారత క్రికెట్ నియంత్రణమండలి (బీసీసీఐ) రూ. 5 కోట్లు ప్రకటించింది. ఈ మొత్తాన్ని జట్టు సభ్యులతో పాటు శిక్షకులు, సహాయక సిబ్బంది సైతం పంచుకోనున్నారు. త్రిష సైతం తనవంతుగా నజరానా అందుకోనుంది. ఇప్పటి వరకూ అండర్ -19 విభాగంలో స్థాయికి మించి రాణించిన త్రిష రానున్నకాలంలో సీనియర్ స్థాయిలోనూ సత్తా చాటుకోడం ద్వారా భారతజట్టులో కీలక సభ్యురాలిగా రూపుదిద్దు కోవాలని కోరుకొందాం.

పూర్ణిమారావు, మిథాలీరాజ్ లాంటి ప్రపంచ మేటి మహిళా క్రికెటర్లను అందించిన హైదరాబాద్ (తెలంగాణా) క్రికెట్ పరంపరను కొనసాగించాల్సిన బాధ్యత త్రిష పైన ఎంతైనా ఉంది. ★



**కృష్ణారావు చొప్పరపు**
సీనియర్ జర్నలిస్ట్, 84668 64969

# విజయగాథకు నిదర్శనం – శ్రీ వివేకానంద మహారోగి ఆరోగ్య కేంద్రం

## వార్షికోత్సవంలో మంత్రి దుర్గేష్

**రాజమహేంద్రవరం:** శ్రీ వివేకానంద మహారోగి ఆరోగ్యకేంద్రం విజయగాథకు నిదర్శనంగా నిలిచిందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక , సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. కుష్టు వ్యాధి మాట్లాడుతూ ఆరోజుల్లో ఉన్న పరిస్థితుల్లో కుష్టు వ్యాధితో బాధపడేవారికి అక్కున చేర్చుకుని ఈ వ్యాధి రూపుమాపడానికి ఈ కేంద్రం ద్వారా చేసిన కృషి సత్ఫలితాలు ఇచ్చిందన్నారు . ఉత్తమ సంకల్పశుద్ధితో




గ్రస్థులకు సేవ చేయడానికి దాదాపు ఐదు దశాబ్దాల క్రితం ఉద్భవించిన ఈ కేంద్రం చేసిన కృషి అభినందనీయమన్నారు. అనితర సాధ్యమైన సేవతో కూడిన ఈ విజయగాథను ప్రపంచానికి తెలియజెప్పాలని మంత్రి దుర్గేష్ సూచించారు. రాజమండ్రి రూరల్ బొమ్మూరులోని శ్రీ వివేకానంద మహారోగి ఆరోగ్య కేంద్రం కుష్టురోగుల పునరావాస కేంద్రం 49వ వార్షి కోత్సవం, శ్రీ వివేకానంద చారిటబుల్ కేంద్రం 24వ వార్షికోత్సవం సంయుక్తంగా ఫిబ్రవరి 2 న కేంద్రం ఆవరణలో జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి దుర్గేష్ కేంద్రాన్ని పరిశీలించి అక్కడి శ్రీ సూర్య మందిరంలో పూజలు నిర్వహించి అక్కడున్న గోశా లను సందర్శించారు. కేంద్రం అధ్యక్షుడు పతివాడ రామరాజు అధ్యక్షతన ఏర్పాటైన సభకు కేంద్రం సంయోజకులు ఓలేటి సత్యనారాయణ స్వాగతం పలికారు.

జ్యోతిప్రజ్వలన అనంతరం మంత్రి దుర్గేష్ వివేకానంద స్ఫూర్తితో ప్రారంభమైన ఈ సంస్థ ఎన్నో ఒడుదుడుకులు అధిగమించి అనుకున్న లక్ష్యాన్ని సాధించిందని అభినందించారు. ప్రస్తుతం మహారోగ ప్రభావంలేనందున వేరే సేవాకార్యక్రమాలు కొనసాగించేలా ఈ కేంద్రం కృషిచేయాలని కూడా భావించడం, ఇక్కడ ఉన్న క్లినిక్‌ని సమగ్ర కేంద్రంగా చేయాలని చూడడం అభినందనీయమని అన్నారు. ఇందుకు తనవంతు సహకారం ఉంటుందని ప్రకటించారు. కేంద్రం వ్యవస్థాపకసభ్యుడు ఆర్ కె జైన్ మాట్లాడుతూ, ప్రదీప్తి సంస్థ ద్వారా ఆనాటి కలెక్టర్ యుబి రాఘవేంద్రరావు ఇచ్చిన ప్రోత్సాహంతో ఇక్కడ సేవ ప్రారంభించామని, మండవిల్లి మల్లికార్జునరావు, కేతా అప్పారావు కేంద్రానికి మంచి ఊతమిచ్చారని వివరించారు. ఆ రోజుల్లో పడిన కష్టాలను ఆయన గుర్తు చేసుకున్నారు.

ముఖ్య వక్తగా పాల్గొన్న ఆర్ఎస్ఎస్ ఆంధ్రప్రదేశ్ ప్రాంతప్రచారక్ విజయాదిత్య ప్రసంగిస్తూ భారత దేశం ప్రపంచదేశాలకు భిన్నమైందన్నారు. అన్ని దేశాల అభివృద్ధికి ధనం పెట్టుబడి అయితే, భారత్‌కు సేవ, సమర్పణ భావం, త్యాగం, ఉన్నత విలువలు పెట్టుబడి అని పేర్కొన్నారు. సామాజిక మార్పుకి నిదర్శనంగా ఈ కేంద్రం కన్పిస్తోందని అన్నారు. సమాజంలోఉన్న రుగ్మతలు ఏమిటో అన్వేషించి, అందుకు తగ్గ సేవలు అందిస్తూ ప్రేరణదాయక సంస్థగా ఈ కేంద్రం కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు.

దేశంలో ఇలాంటి సేవా భావం గల సంస్థలు ఉండడం వల్లనే జాతీయాభివృద్ధికి దోహదం అవుతోందన్నారు. సమాజంలో అసమానతలు, తొలగించే ప్రయత్నం చేస్తేనే భారత్ విశ్వగురువు అవుతుందని పేర్కొన్నారు. ఆ దిశగా దేశంలో మార్పులు జరుగుతూ అభివృద్ధిపథంలో పరుగు పెడు తోందన్నారు. ఆత్మీయ అతిథిగా పాల్గొన్న జిఎస్ ఎల్ కేన్సర్ హాస్పిటల్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డా.గోగినేని తరుణ్‌చౌదరి మాట్లాడుతూ నెలకొకసారి ఈ కేంద్రంలో భోజన ఏర్పాట్లలో, మెడికల్ చెకప్ పనిలో పాలుపంచుకుంటామని జిఎస్ ఎల్ చైర్మన్ డా.గన్ని భాస్కరరావు పక్షాన హామీ ఇస్తున్నట్లు చెప్పారు.

ఓలేటి సత్యనారాయణ మాట్లాడుతూ ఈ కేంద్రంలో కుష్టురోగులు లేరని, ఆ వ్యాధి తగ్గినప్పటికీ వికలాంగులుగా మిగిలిన వారు ఉన్నారని, వారందరి యోగ క్షేమాలు వదాన్యుల సహకారంతో చూస్తున్నామని చెప్పారు. మార్పులకు అనుగుణంగా కుట్టు శిక్షణకేంద్రం పెట్టబోతున్నామని, అలాగే స్కిల్ డవలప్ సెంటర్‌గా చేయాలని భావిస్తున్నామని వివరించారు. ఇక్కడ క్లినిక్‌లో 16 ఏళ్లు సేవలందించిన స్వర్గీయ డా॥ఎం.జగన్నాథం ఔదార్యం గురించి తులసి సూర్యప్రకాష్ వివరించారు.

ఈ సందర్భంగా జగన్నాథం సతీమణి భాస్కరంను సత్కరించారు. సోమశేఖర్, సుంకవల్లి రామకృష్ణ, తపన చౌదరి, డా.కర్రి రామారెడ్డి, చిట్టూరి ప్రకాష్, డా.పిల్లాడి పరమహంస, మంతెన రామచంద్రరాజు, రిమ్మల పూడి సుబ్బరాజు, మద్దిపోటి శంభాజీరావు, మత్సేటి శివప్రసాద్, కామిని ప్రసాద్ చౌదరి, కార్యకర్తలు, గ్రామస్తులు, పాల్గొన్నారు. మేనేజర్ కేతా వరప్రసాద్ వందన సమర్పణ చేశారు.







# వలసజీవికి స్వయంసేవకుల అంతిమ సంస్కారం

**బతుకుదెరువు కోసం ఎక్కడో బిహార్ నుంచి తెలంగాణకు వచ్చిన 57 ఏళ్ల వ్యక్తి ప్రమాదవశాత్తూ మరణించాడు. ప్రభుత్వ ఆస్పత్రి మార్చురిలో ఉన్న అతడి పార్థివదేహానికి కన్నకొడుకుతో తలకొరివి పెట్టించడానికి, గౌరవ ప్రదంగా, సంప్రదాయ బద్ధంగా అంతిమ సంస్కారాలు జరిపించడానికి ఆర్ఎస్ఎస్ స్వయంసేవకులు ముందుకు వచ్చారు. ఈ విషయంలో ఢిల్లీ నుంచి తెలంగాణ దాకా యావత్ ఆర్ఎస్ఎస్ వ్యవస్థ అనిర్వచనీయమైన కృషి చేసింది. మానవత్వాన్ని మహోన్నత స్థానంలో నిలిపింది.**

దీనికి దారితీసిన ఆ విషాద ఘటన ఫిబ్రవరి 2న తెలంగాణలో పెద్దపల్లి జిల్లా, ఓదెల సమీపంలో రాయ్‌పూర్ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలులో చోటుచేసుకుంది. బిహార్‌లో కటిహార్ జిల్లా, రాంపదకు చెందిన 57 ఏళ్ల సంతోష్ మహతో కదులుతున్న రైలు నుంచి ప్రమాదవశాత్తూ జారిపడి మరణించారు. సంతోష్ బిహార్‌లో ఉన్న తన కుటుంబానికి అండగా ఉండటం కోసమని హైదరాబాద్‌లోని ఓ బేకరిలో పని చేస్తున్నారు.

సంతోష్ అకాల మరణం ఆయన 19 ఏళ్ల కుమారుడు రోహిత్ మహతో, ఇతర కుటుంబ సభ్యుల్లో పెను విషాదాన్ని నింపింది. రోహిత్ స్వయంసేవక్. సాటి స్వయంసేవక్‌కు సాయపడడానికి ఆర్ఎస్ఎస్ సకాలంలో ముందుకు వచ్చింది.

రాంపదలో స్వయంసేవకులు విషాద వార్తను ఢిల్లీలోని ఆర్ఎస్ఎస్ పెద్దలకు వెంటనే చేరవేశారు. ఆర్ఎస్ఎస్ స్వయంసేవకులు అక్కడి నుంచి తెలంగాణలో గోదావరిఖని దాకా చకచకా పనులు చేయడం మొదలుపెట్టారు.

సంతోష్ మృతదేహం గోదావరిఖని ప్రభుత్వ ఆస్పత్రిలో ఉండగా మిగిలిన ఏర్పాట్లు జరిగిపోసాగాయి. గోదావరిఖని, రామగుండంలోని స్వయం సేవకులు బాధితులకు భావోద్వేగ పూరితమైన ఊరటను అందించడంతో సరిపుచ్చక కీలకమైన రవాణా ఏర్పాట్లు, తదితరాలకు ఆర్థిక సాయం అందించారు.

రోహిత్ మహతో స్వయంసేవకుల సమన్వయంతో ఫిబ్రవరి 3న బిహార్ నుంచి హైదరాబాద్‌కు విమానంలో చేరుకున్నారు. తోడబుట్టినవారి కన్నా మిన్నగా ఆదుకున్న స్వయం సేవకుల సమక్షంలో అదే రోజు 3 గంటలకు తన తండ్రికి అంతిమ సంస్కారాలు చేశారు. స్వయంసేవకులు రోహిత్ మహతో తిరిగి స్వస్థలానికి చేరుకోవడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను అవిశ్రాంతంగా చేశారు. అడుగడుగునా అతడికి అండగా ఉన్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితిలో బాధిత కుటుంబం మోయలేని భారాన్ని తమదిగా చేసుకున్నారు. చోటు కాని చోటులో కన్నుమూసిన సంతోష్ అనాథలా మిగిలిపోకుండా అన్నీ తామైన స్వయంసేవకులు గౌరవప్రదమైన రీతిలో అంతిమ సంస్కారాలు జరిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూర్చారు. రోహిత్‌తో తలకొరివి పెట్టించడం ద్వారా అతడితో తండ్రి రుణం తీర్చుకునేలా చేశారు. ★

**పాఠకులకు, ఏజెంట్లకు, ప్రకటన కర్తలకు గమనిక**

జాగృతి వార పత్రికలో ప్రచురణార్థం పంపే వార్తలు ఫోటోలు, మిగతా సమాచారం **jagritiweekly@gmail.com** కు మాత్రమే పంపాలి.

జాగృతి వారపత్రిక చందాకు సంబంధించిన అన్ని వివరాలు **jagritiweeklysub@gmail.com** కు మాత్రమే పంపాలి.

జాగృతి వారపత్రికలో ప్రచురణార్థం పంపే వాణిజ్య ప్రకటనలను **jagritiweeklyadvt@gmail.com** కు మాత్రమే పంపాలి.

# బాల జాగృతి

## తెలుసుకుందాం

### శ్రీ ముఖలింగేశ్వర దేవాలయం ముఖలింగం

శ్రీకాకుళం జిల్లా జలుమూరు మండలంలోని ముఖలింగం గ్రామంలో ఈ ఆలయం కొలువుదీరింది. 'శ్రీముఖలింగం' అనే పదానికి 'పరమేశ్వరుడు లింగంలో కనిపించుట' అని అర్థం. ఈ దేవాలయంలోని శివలింగాన్ని ఏ దిశ నుంచి చూసినా మనవైపే చూస్తున్నట్టు ఉంటుంది. కాశీలో లింగం, గంగలో స్నానం, శ్రీశైలంలో శిఖరం, శ్రీముఖలింగంలో ముఖదర్శనం చేసుకుంటే మోక్షం సిద్ధిస్తుందని భక్తుల నమ్మకం. శ్రీకాకుళం నుండి 46 కి.మీ దూరంలో ఉంటుంది. ఇక్కడ ముఖలింగేశ్వరస్వామి, భీమేశ్వరస్వామి, సోమేశ్వరస్వామి ఆలయాలున్నాయి. ఈ ఆలయాలు అద్భుత శిల్పకళా సంపదతో ఆకట్టుకుంటున్నాయి.



## కథ | పిల్లిని మార్చిన పిల్లలు!

అనగనగా ఒక ఊరిలో ఒక పిల్లి ఉండేది. అది ఊరంతా తిరుగుతూ పాలు, పెరుగు, మాంసం, చేపలు.. ఎవరింట్లో ఏది దొరికితే అది ఏమూల దాచుకున్నా పసిగట్టి మరీ తినేసేది. దాంతో ఊళ్లో వారందరూ ఈ పిల్లి ఆగడాల గురించే మాట్లాడుకోవడం మొదలుపెట్టారు. అందరూ కలిసి దానికి 'దొంగపిల్లి' అని బిరుదు తగిలించి, తిట్టుకునేవారు. ఆ పిల్లిని ఏదో ఒక విధంగా వదిలించుకోవాలని ప్రయత్నించేవారు. కాని అది అంత సులువుగా ఎవరికీ దొరికేది కాదు. అందరి కళ్లు కప్పి పారిపోయేది.

దాంతో ఊరి పెద్దలందరూ ఆ ఊళ్లోని పిల్లలకి పిల్లి ఆటకట్టించే బాధ్యత అప్పగించారు. కొంత కాలానికి పిల్లి అందరి ఇళ్లల్లో దొంగతనంగా తినటం మానేసింది. పిల్లలు ఏ పని చెప్తే ఆ పని చేయటం మొదలుపెట్టింది. అందరూ ఆశ్చర్యపోయారు. పిల్లిలో ఇంత మార్పు ఎలా వచ్చిందో అర్థం కాలేదు. ఒకరోజు ఊరి పెద్దలందరూ పిల్లల్ని పిలిపించి.. "ఆ పిల్లిని మీరు ఏం చేసి మార్చారు?"



## పద్యము

**ఎప్పుడు సంపద కలిగిన**
**నప్పుడు బంధువులు వత్తురది యెట్లన్నన్**
**దెప్పలుగఁజెఱువు నిండినఁ**
**గప్పలు పదివేలుఁజేరుఁగదరా సుమతీ!**

**భావం :** మనకు ఎప్పుడైతే సంపదలు చేకూరునో, అప్పుడు బంధువులు అధికంగా వచ్చుదురు. ఎలాగనగా చెరువు నిండా నీరు చేరి అలలు వచ్చునట్టి సమయమున వేల కొలది కప్పలు వచ్చి చేరినట్లు అని భావం.

## శ్లోకము

**వనాని దహతో వహ్నేః**
**సఖా భవతి మారుతః**
**స ఏవ దీపనాశాయ**
**కృశే కస్యాస్తి సౌహృదమ్**

**భావం :** అడవిలో అగ్ని చెలరేగినప్పుడు వాయువు దానికితోడై దానిని వ్యాపింప చేస్తుంది. కాని, అదే వాయువు చిన్న దీపాన్ని ఆర్పి వేస్తుంది. దుర్బలులకు ఎవరూ సాయం చేయరు. కనుక శక్తిమంతులం కావాలి.

## జత పరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

| | |
|---|---|
| ఇండస్ | చంద్రభాగ |
| జీలం | సింధు |
| చీనాబ్ | వితస్థా |
| రావి | సతద్రూ |
| సట్లెజ్ | విపాస |
| బియాస్ | పరుష్ణి |

**జవాబులు :** ఇండస్–సింధు; జీలం–వితస్థా; చీనాబ్–చంద్రభాగ; రావి–పరుష్ణి; సట్లెజ్–సతద్రూ; బియాస్–విపాస.

## భారత స్వాతంత్ర్య సమరయోధులు

### జీనాభాయ్ రతన్ జీ దేశాయ్



గుజరాత్ రాష్ట్రానికి చెందిన భారత స్వాతంత్ర్య సమరయోధుడు, రచయిత. ఏప్రిల్ 16, 1903న చిఖలిలో జన్మించారు. మెట్రిక్యులేషన్ చదువును వదిలిపెట్టి, 1920లో సహాయ నిరాకరణ ఉద్యమంలో చేరారు. ఉద్యమంలో పాల్గొన్నందుకు 1932 నుండి 1933 వరకు జైలు శిక్ష అనుభవించారు. గుజరాతీలో అనేక కవితలు, చిన్న కథలు రాశారు. 6 జనవరి 1991న మరణించారు.

## జనరల్ నాలెడ్జ్

1. 'ఆంధ్రకేసరి' అని బిరుదు కలిగిన భారత స్వాతంత్ర్య సమరయోధుడు ఎవరు?
2. ఎయిర్ కండీషన్ (ఏసీ) ఆవిష్కర్త ఎవరు?
3. రష్యా కరెన్సీ ఏది?

సమాధానాలు : 1. టంగుటూరి ప్రకాశం పంతులు; 2. విల్లీస్ హవిలాండ్ క్యారియర్; 3. రూబెల్.

## మెదడుకు మేత

దాస్తే పిడికిలిలో
దాగుతుంది, తీస్తే
ఇల్లంతా పాకుతుంది..
ఏమిటది?

జవాబు : దీపం, వెలుగు.



అని అడిగారు. అప్పుడు పిల్లలు “ఈ పిల్లి చేసే పనులు కొన్ని రోజులు జాగ్రత్తగా గమనించాం. పిల్లికి బాగా ఆకలేసినప్పుడల్లా ఇళ్లలోకి దూరుతోంది. ఎక్కడ దాచినా తినేస్తోందని మాకు అర్థం అయింది. అప్పటి నుంచి మేం దానికి ప్రతిరోజూ తినటానికి ఏదో ఒకటి పెట్టడం మొదలు పెట్టాం. అలా కొన్ని రోజులు పెట్టాం. దీంతో అది ఎక్కడికి వెళ్లకుండా మేం పెట్టే తిండి కోసం ఎదురు చూడసాగింది. అంతేకాదు, ఆహారం పెట్టడం వల్ల అది మాతో స్నేహంగా ఉండసాగింది. మేం కనిపిస్తే దగ్గరకు వచ్చి సంతోషంతో గంతులేస్తోంది. మేం కూర్చుని ఆడుకుంటుంటే అది మాతో కలిసిపోతుంది. ఆ విధంగా పిల్లి మారింది” అని చెప్పారు. పిల్లిలో పిల్లలు తెచ్చిన మార్పునకు, వారి తెలివితేటలకు పెద్దలు ఎంతో సంతోషించారు, పిల్లల్ని మెచ్చుకున్నారు. ★


## మంచిమాట

గెలవాలన్న తపన
బలీయంగా ఉన్నచోట
ఓటమి అడుగైనా పెట్టలేదు!




# వారఫలాలు

17-23 ఫిబ్రవరి 2025




సింహంభట్ల సుబ్బారావు

6300674054


**మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం**

కొత్త కార్యక్రమాలు ప్రారంభిస్తారు. స్నేహితులతో ఆనందంగా గడుపుతారు. కొన్ని కాంట్రాక్టులు లభిస్తాయి. పాతబాకీలు వసూలై అవసరాలు తీరతాయి. దేవాలయాలు సందర్శిస్తారు. వాహనసౌఖ్యం. వ్యాపారులకు ఆశించినమేర లాభాలు. ఉద్యోగులకు హోదాలు. కళాకారులకు అవకాశాలు కొన్ని దక్కుతాయి. క్రీడాకారులు, వైద్యులు లక్ష్యసాధనలో విజయం. 21,22 తేదీల్లో మానసిక ఆందోళన. నవగ్రహస్తోత్రాలు పఠించండి.

**వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు**

కొత్త వ్యక్తులు పరిచయం సంతోషం కలిగిస్తుంది. స్నేహితులు, బంధువులతో విభేదాలు పరిష్క రించు కుంటారు. ఆస్తుల విషయంలో చిక్కులు వీడతాయి. వ్యాపారులు కొత్త పెట్టుబడుల యత్నాలు ఫలించి ఉత్సాహంగా గడుపుతారు. ఉద్యోగులకు ఉన్నతాధి కారుల సహకారం. పారిశ్రామికవేత్తలకు అంచనాలు ఫలిస్తాయి. రాజకీయవేత్తలు పదవులు. క్రీడాకారులు, పరిశోధకులకు మరింత ఉత్సాహం. 17,18 తేదీల్లో శ్రమాధిక్యం. గణేశాష్టకం పఠించండి.

**మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు**

అదనపు రాబడి లభించి అవసరాలు తీరతాయి. ఉద్యోగ ప్రయత్నాలు ముమ్మరం చేస్తారు. ఎంతో కాలంగా వేధిస్తున్న సమస్యలు తీరి ఉపశమనం పొందుతారు. ఊహించని ఆహ్వానాలు. వ్యాపారులు కొత్త పెట్టుబడుల అన్వేషణలో సఫలమవుతారు. ఉద్యోగులకు ప్రమోషన్లు. కళా కారులకు కొత్త అవకాశాలు. 18,19 తేదీల్లో అనారోగ్య సూచనలు. దక్షిణామూర్తి స్తోతాలు పఠించండి.

**కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష**

సమాజంలో గౌరవం మరింత పెరుగుతుంది. ముఖ్య కార్యక్రమాలు సకాలంలో పూర్తి. ఆరోగ్య సమస్యలు తీరతాయి. వాహనాలు, ఆభరణాలు కొనుగోలుచేస్తారు. వ్యాపారులు భాగ స్వాములతో అంగీకారానికి వస్తారు. లాభాలు ఉత్సాహాన్నిస్తాయి. ఉద్యోగస్తులకు శ్రమ ఫలిస్తుంది. పారిశ్రామికవేత్తలు ఊహించని అవకాశాలు సాధిస్తారు. పరిశోధకులు, వైద్యుల నైపుణ్యం వెలుగు చూస్తుంది. 20,21తేదీల్లో దూరప్రయాణాలు. కనకధారా స్తోత్రాలు పఠించండి.

**సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం**

ఆదాయం కంటే ఖర్చులు పెరిగి రుణాలు చేస్తారు. కుటుంబంలో చికాకులు. కాంట్రాక్టర్లు కొంత అసంతృప్తి. దేవాలయాలు సందర్శిస్తారు. స్నేహితులతో విభేదిస్తారు. ఆస్తి వివాదాలు. వ్యాపారులకు ఒడిదుడుకులు పెరుగుతాయి. ఉద్యోగులకు బాధ్యతలు పెరుగుతాయి. కళాకారులకు నిరాశా జనకంగా ఉంటుంది. 22,23 తేదీల్లో శుభవర్తమానాలు. ఆకస్మిక ధనలాభం. శివపంచాక్షరి పఠించండి.

**కన్య : ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు**

ధార్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. యత్న కార్యసిద్ధి. ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. ఇంటి నిర్మాణయత్నాలు అనుకూలిస్తాయి. వ్యాపారులకు లాభాలు. ఉద్యోగులు విధి నిర్వహణలో ఉత్సాహంతో గడుపుతారు. రాజకీయవేత్తలకు సంతోషకరమైన సమాచారం. కళా కారులు, పరిశోధకులకు కొత్త అవకాశాలు. 19,20 తేదీల్లో అనారోగ్య సూచనలు. సుబ్రహ్మణ్యేశ్వరుని స్తోత్రాలు పఠించండి.

**తుల : చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు**

ఆదాయం విషయంలో సంతృప్తి చెందుతారు. ముఖ్య కార్యక్రమాలు సమయానికి పూర్తి. ఆత్మీయులతో ఆనందం. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. వ్యాపారులు అనుభవాలతో మరింతగా లాభాలు. ఉద్యోగస్తులకు మరింత ప్రోత్సాహం. కళాకారులకు కీలక సమాచారం. రచయితల ఆశలు నెరవేరతాయి. 17,18 తేదీల్లో సోదరులతో తగాదాలు. ఆరోగ్య సమస్యలు. శ్రీరామస్తోత్రాలు పఠించండి.

**వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ**

ఆదాయానికి ఇబ్బందులు లేకుండా గడిచి పోతుంది. పలుకుబడి కలిగిన వారి పరిచయాలు. వివాహ ప్రయత్నాలు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. ఆస్తుల కొనుగోలులో ఆటంకాలు తొలగుతాయి. వ్యాపారులు లాభాలతో సాగుతారు. ఉద్యోగస్తులు సత్తా చాటుకునే సమయం. రాజకీయ వేత్తలకు నూతనోత్సాహం. 21,22 తేదీల్లో కుటుంబంలో సమస్యలు. అంగారకస్తోత్రం పఠించండి.

**ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం**

కొత్త వ్యక్తులతో పరిచయాలు. చేపట్టిన కార్యక్రమాలు సకాలంలో పూర్తి. విద్యార్థుల కృషి ఫలిస్తుంది. వాక్చాతుర్యంతో కుటుంబసభ్యులను మెప్పిస్తారు. రాబడికోసం ఇబ్బందులు తొలగుతాయి. ఉద్యోగులు శ్రమకు ఫలితం దక్కించు కుంటారు. రాజకీయవేత్తలకు ఊహించని పదవులు. రచయితలు, వైద్యుల ఆశలు నెరవేరతాయి. 20,21 తేదీల్లో చికాకులు. హయగ్రీవస్తోత్రాలు పఠించండి.

**మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు**

ధార్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. బంధువులు, స్నేహితులతో సత్సంబంధాలు. స్థిరాస్తి విషయంలో సమస్యలు తొలగుతాయి. కాంట్రాక్టులు పొందుతారు. ముఖ్య నిర్ణయాలు తీసుకుని బంధువులను ఆశ్చర్యపరుస్తారు. ఉద్యోగులు ఉత్సాహంగా సాగుతారు. కళాకారులకు ఊహించని అవకాశాలు లభిస్తాయి. క్రీడాకారులకు శుభవార్తలు. 18,19 తేదీల్లో ఆరోగ్య సమస్యలు. విష్ణుధ్యానం చేయండి.


**కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు**

ఆదాయం గతం కంటే మెరుగుపడి అవసరాలు తీరతాయి. నిరుద్యోగులు ఉద్యోగాలు సాధిస్తారు. ఇంటి నిర్మాణాలలో ఆటంకాలు తొలగుతాయి. వ్యాపారులు లాభాలు దక్కి ఉత్సాహంగా అడుగు వేస్తారు. రాజకీయవేత్తలకు శుభవార్తలు. రచయితలు, క్రీడాకారుల అంచనాలు ఫలిస్తాయి. 20,21 తేదీలలో మానసిక అశాంతి. బంధువుల నుంచి ఒత్తిడులు. ఆదిత్య హృదయం పఠించండి.

**మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి**

రాబడికి లోటురాదు. ఆశ్చర్యకరమైన విషయాలు తెలుస్తాయి. స్థిరాస్తి వివాదాల నుంచి గట్టెక్కి లబ్ధి పొందుతారు. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వ్యాపారులు లాభం పొందుతారు. భాగస్వాములతో వివాదాలు పరిష్కరించుకుంటారు. ఉద్యోగస్తులు ఊహించని హోదాలు. పారిశ్రామికవేత్తలు, పరిశోధకులకు కొత్త ఆశలు చిగురిస్తాయి. 20,21 తేదీల్లో సోదరులతో వివాదాలు. దూరప్రయాణాలు. ఆరోగ్యసమస్యలు. హనుమాన్ ఛాలీసా పఠించండి.

# పదరసం - 501



## ఆధారాలు

**అడ్డం**

1) 144 ఏళ్లకు వచ్చిన ఉత్కృష్ట నదీ స్నాన మహోత్సవం (6)
6) "అమీతుమీ" లాంటిది అచ్చతెలుగులో (4)
8) విశ్వాస ఘాతకం (5)
9) మొండి, పొగరు (3)
11) బిరుదు, ఇది కట్టారంటే రాజ్యాభిషేకం చేసినట్లు (2)
12) శ్రీకారం చివరికొచ్చిన "రత్నావళి" మొదలైన నాటకాలను రచించిన సంస్కృత మహాకవి(4)
14) అహంకారం, టెక్కు (2)
15) బాగా మిశ్రమం చేయు (సాధారణంగా ఆయుర్వేద వైద్యంలో) (4)
17) ఎనిమిది పద్యాలున్న స్తోత్రం, ప్రస్తుతం తరచూ నాయకులకు వేసే మహాపెద్ద పూలదండ చెదరిపోయింది (4)
18) విరక్తి (3)
19) మనిషి (2)
21) పూర్తిగా నశింపజేయు (5)
23) పురోహితుని, ఉపాధ్యాయుని ఇలా కూడా అంటారు (3)
24) అంగారకుని మరొక పేరు (3)

**నిలువు**

1) బెనారస్ హిందూ విశ్వవిద్యాలయ స్థాపకుడు, గొప్ప పండితుడు, విద్యావేత్త (9)
2) రావణుని తమ్ముడు, అతి నిద్రాలోలుడు (5)
3) తీపి అధికంగా తినడం వలన వచ్చే జబ్బు పటాపంచలైంది (4)
4) అష్టగంధాలలో అంతులేని ఒక ద్రవ్యం (2)
5) నమ్మకూడని అతి ప్రమాదకరమైన శత్రుదేశం (2)
6) నొసలు, లలాటం (3)
7) కన్నుల పండువ (4)
10) ఒలికించు, ఎత్తి వెదజల్లు (4)
13) తామాచరించక ఇతరులకు బోధించే శుష్కనీతులు (వాడుకభాషలో) (6)
16) తెలియని వ్యక్తి (5)
18) ... పడటమంటే తీవ్రంగా విమర్శించు, ఎదురు తిరిగినవారిని అణగదొక్కుటకు దాడిచేయు (4)
20) తల్లకిందులైన వరుస (2)
22) ఆపద (2)

## పదరసం - 500 సమాధానాలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| తొ[1] | లు | త[2] | | త[3] | | త[4] | న | యు[5] | డు |
| క్కి | | గ | | పూ[6] | న[7] | కం | | టా | |
| స[8] | జా | వు | గా[9] | | ర | | ర[10] | జ | ని[11] |
| లా | | | లం[12] | బ | సిం | గి | | | నా |
| ట | | ప[13] | | | హు | | ఆ[14] | ము[15] | దం |
| | ద[16] | త్తా | త్రే[17] | యు | డు | | | రి | |
| వే[18] | ళ | | తా | | | దొం[19] | డ | పం | డు[20] |
| | స[21] | ర | యు | | | గ | | | గా |
| ట[22] | రి | | గం[23] | త[24] | కు | త | గ్గ | బొం | త |
| ట్టి | | గ[25] | | రం | | నం | | | జ |




పద్నాలుగేళ్ల క్రితం గీతా ఆర్ట్స్ సంస్థలో '100 పర్సెంట్ లవ్' మూవీ చేశాడు అక్కినేని నాగచైతన్య. దర్శకుడు సుకుమార్ తెరకెక్కించిన ఆ సినిమా నాగచైతన్యకు చక్కని విజయాన్ని అందించింది. మళ్లీ ఇంతకాలానికి ఆ సంస్థలో 'తండేల్' మూవీ చేశాడు. '100 పర్సెంట్ లవ్'కు సంగీతం అందించిన దేవిశ్రీ ప్రసాదే దీనికి పనిచేశారు. రకరకాల కారణాలతో పలుమార్లు వాయిదా పడిన 'తండేల్' సినిమా ఫిబ్రవరి 7న జనం ముందుకు వచ్చింది.



# అందరి కోసం ఒక్కడు 'తండేల్'

'తండేల్' యదార్థ సంఘటనల ఆధారంగా రూపుదిద్దుకున్న చిత్రం. 2018లో శ్రీకాకుళంలోని కొందరు జాలర్లు గుజరాత్ రాష్ట్రంలో చేపలు పట్టడానికి వెళ్లి పొరపాటున పాకిస్తాన్ వైపు వెళ్లిపోయారు. దాంతో వారిని పాకిస్తాన్ సైన్యం అరెస్ట్ చేసి జైల్లో పెట్టింది. ఆ తర్వాత రెండు ప్రభుత్వాల మధ్య జరిగిన చర్చలతో వారు బతుకుజీవుడా అంటూ బయటకొచ్చారు. అప్పట్లో విశేషంగా మీడియాలో వచ్చిన వార్తల ఆధారంగా 'తండేల్' కథను కార్తీక్ రాసుకోగా, దానిని చందు మొండేటి దర్శకత్వంలో గీతా ఆర్ట్స్ సంస్థ సినిమాగా నిర్మించింది. నాగచైతన్య కెరీర్‌లోనే హైయెస్ట్ బడ్జెట్ మూవీ 'తండేల్'.

కథ విషయానికి వస్తే... రాజు (నాగచైతన్య) తన తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ సముద్రంలో చేపలు పట్టి జీవిస్తూ ఉంటాడు. గుజరాత్ వైపు చేపల వేటకు వెళితే మరింత లాభదాయకం అని తెలిసి తోటి వారితో కలిసి యేడాది తొమ్మిది నెలలు అక్కడే వేట చేసి వస్తుంటాడు. తమ గ్రామంలోని సత్య (సాయి పల్లవి) అంటే అతనికి ఇష్టం. ఆమె కూడా రాజును ఇష్టపడుతుంది. అతను ఎప్పుడు వేటకు వెళ్లినా వచ్చే వరకూ కళ్లు కాయలు కాసేలా ఎదురు చూస్తుంటుంది. ఆమె రాజును పెళ్లి చేసుకోవడం ఆమె తండ్రికి ఇష్టం లేకపోయినా కూతురి మాటను కాదనలేకపోతాడు. ప్రాణాలకు తెగించి సముద్రం మీద వేటకు వెళ్లొద్దని రాజును ఒకసారి సత్య వారిస్తుంది. కానీ తండ్రి లక్షణాలు పుణికి పుచ్చుకుని అప్పటికే తమ వారికి నాయకుడు (తండేల్)గా గుర్తింపు పొందిన రాజు ఆమె మాటను కాదని వేటకు బయలుదేరతాడు. అక్కడ అనుకోని పరిస్థితుల్లో వారి పడవ పాక్ జలాల్లోకి వారిని ఆ దేశ సైనికులు బంధిస్తారు. పాకిస్తాన్ జైల్లో బందీలుగా ఉన్న రాజు, అతని తోటి జాలర్లను సత్య, ఆమె గ్రామవాసులు ఎలా బయటకు తీసుకొచ్చారనేదే 'తండేల్' కథ. ఓ చక్కని ప్రేమకథకు సర్వైవల్ డ్రామాను జతచేసి, దర్శకుడు చందు మొండేటి ఆసక్తికరంగా మలిచాడు.

కథ మొత్తం రాజు, సత్య మధ్య ఉన్న ప్రేమలోని భావోద్వేగాలను తెలిపేదిగా సాగింది. మరీ ముఖ్యంగా ప్రథమార్ధంలో వారి ప్రేమకు ప్రాధాన్యమిచ్చిన దర్శకుడు ద్వితీయార్ధంలో పాకిస్తాన్ జైలు నుండి రాజు బృందం బయటపడటానికి ఎదురైన అవాంతరాల మీద దృష్టి పెట్టాడు. దాంతో కొంతమంది ప్రథమార్ధంతో కనెక్ట్ అయితే మరికొందరు ద్వితీయార్థంతో కనెక్ట్ అయ్యారు. మొత్తంగా చూసుకుంటే... సినిమా ప్రారంభం నుండి ముగింపు వరకూ రాజు, సత్య మధ్య ప్రేమ బంధాన్ని హృదయానికి హత్తుకునేలా చేసింది. వారి ఇద్దరి నటనతో పాటు దేవిశ్రీ ప్రసాద్ అందించే నేపథ్య సంగీతం. ప్రతి సన్నివేశానికీ దేవిశ్రీ ప్రాణం పోశాడు. 'తండేల్' కథ ఇదని దర్శక నిర్మాతలు విడుదలకు ముందే చెప్పేయడం వల్ల ప్రేక్షకులు కథలో కొత్తదనాన్ని ఏమీ ఫీల్ కారు. అయితే నటీనటుల నటన, సాంకేతిక నిపుణుల పనితనమే వారిని కట్టిపడేలా చేస్తాయి. సత్య మరొకరిని మనువాడటానికి సిద్ధం కావడం, దానిని రాజుకి తెలియకుండా అతని బృందం దాచడం, పాకిస్తాన్ జైలులో అక్కడి టెర్రరిస్టులు, సైనికులు భారత్ పట్ల అగౌరవంగా ప్రవర్తించడం, వాటిని హీరో ఎదుర్కోవడం వంటి సంఘటనలు ద్వితీయార్ధాన్ని నిలబెట్టాయి. మరీ ముఖ్యంగా జాలర్లు స్వదేశానికి తిరిగి రావడానికి అప్పటి విదేశీ వ్యవహారాల మంత్రి సుష్మా స్వరాజ్ చూపిన చొరవకు ఇందులో ప్రాధాన్యమిచ్చారు. జాలర్ల విడుదలకు కొద్ది రోజుల ముందు సుష్మా స్వరాజ్ కన్నుమూయడం, ఆ తర్వాత ఆమె కుమార్తె బన్సూరీ స్వరాజ్ సంబంధిత అధికారులతో మాట్లాడటం వంటి సంఘటనలు సినిమాను వాస్తవానికి దగ్గరగా తీశారనడానికి నిదర్శనం. 'నేషన్ ఫస్ట్, పార్టీ సెకండ్, సెల్ఫ్ లాస్ట్' అనే మాటను సుష్మాస్వరాజ్ పాత్ర ద్వారా పలికించడం బాగుంది. తద్వారా ఆమె వ్యక్తిత్వాన్ని తెలియజేసినట్టు అయ్యింది. అయితే... ఇలాంటి వాస్తవాలు కొందరికి కాస్తంత కంటగింపుగా అనిపించే ఆస్కారం లేకపోలేదు. ఈ సినిమా విడుదలకు ముందు సుష్మాస్వరాజ్ కుమార్తె, పార్లమెంట్ సభ్యురాలు బన్సూరీని కలిసి, నిర్మాత బన్నీ వాసు ఈ సన్నివేశాలకుగానూ ఆమె నుండి 'నో అబ్జెక్షన్ సర్టిఫికెట్' సైతం పొందారు. అయితే పాకిస్తాన్ జైలుకు సంబంధించిన సన్నివేశాల చిత్రీకరణలో కాస్తంత క్రియేటివ్ ఫ్రీడమ్‌ను మేకర్స్ తీసుకున్నట్టే అనిపిస్తుంది.

నటీనటుల విషయానికి వస్తే... గతంలో నాగచైతన్య, సాయిపల్లవి 'లవ్‌స్టోరీ' చిత్రంలో జంటగా నటించారు. రాజు పాత్రలో ఒదిగి పోవడానికి నాగచైతన్య బాగా కష్టపడ్డాడు. అందుకోసం వర్క్ షాప్‌లో పాల్గొనడమే కాకుండా స్వయంగా కొన్ని రోజులు జాలర్ల గ్రామాలలో గడిపి వచ్చాడు. అందువల్ల తన పాత్రకు సంపూర్ణ న్యాయం చేశాడనిపిస్తుంది. ఇక సాయిపల్లవి నటనకు వంక పెట్టడానికి ఏమీ ఉండదు. ఆ మధ్య దీపావళికి వచ్చిన 'అమరన్' సినిమాలోనూ ఇదే తరహా పాత్రను ఆమె పోషించింది. అయితే అది దుఃఖాంతం కాగా ఇది సుఖాంతం. ప్రేమించి పెళ్లాడిన వ్యక్తిని దూరం చేసుకున్న మహిళగా అందులో నటిస్తే, ప్రేమించిన వ్యక్తి కోసం పోరాటం చేసే మహిళగా ఇందులో నటించింది. ఇందులో ఇతర ప్రధాన పాత్రలను కరుణాకరన్, 'ఆడుకాలం' నరేన్, దివ్యా పిళ్ళై, పృథ్వీ, కల్పలత, పార్వతీశం, ఆచంట మహేశ్ నాగమహేశ్, వడ్లమాని శ్రీనివాస్, ప్రకాశ్ బెల్వాడి, సందీప్ వేద్ తదితరులు పోషించారు. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం, శ్యామ్ దత్ సినిమాటోగ్రఫీ సినిమాను నిలబెట్టాయి. సినిమాలో సర్ ప్రైజింగ్ ఎలిమెంట్స్ పెద్దగా లేకపోయినా... భావోద్వేగాలను దర్శకుడు చందు మొండేటి చక్కగా పండించడంతో పాస్ మార్కులు పడిపోయాయి. నిజానికి కొన్ని సన్నివేశాలను ఇంకా బాగా తీయాల్సింది. అయితే నాగచైతన్యతో ఇంతకంటే ఎక్కువ రిస్క్ చేయకూడదని నిర్మాతలు అల్లు అరవింద్, బన్నీ వాసు భావించారేమో తెలియదు! ఏదేమైనా అంచనాలు పెట్టుకోకుండా థియేటర్‌కు వెళ్లేవారికి 'తండేల్' సినిమా నచ్చుతుంది.

**అరుణ**, సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్




ఉమ్మడి నల్గొండ - వరంగల్ - ఖమ్మం శాసనమండలి ఉపాధ్యాయ
నియోజకవర్గం MLC గా TPUS మద్ధతుతో పోటిచేస్తున్న BJP అభ్యర్థి

# 1

# పులి సరోత్తమ్ రెడ్డి గారికి

## మొదటి ప్రాధాన్యత ఓటు వేసి
## అత్యధిక మెజారిటీతో గెలిపించగలరని మనవి

సంఘ బాధ్యునిగా గతంలో సమస్యల సాధనకు ప్రాతినిధ్యం చేసిన తీరును,
ఉద్యమాలు చేపట్టిన చరిత్రను గుర్తు చేసుకోవాలని, ప్రస్థుత బాధ్యులు పాలక పార్టీలకు మారి
సంతుష్టీకరణ కార్యక్రమాలు చేస్తున్న విధానాలు గమనించాలని,
భవిష్యత్తులో విద్యారంగ, అధ్యాపక, ఉపాధ్యాయుల సమస్యలను శాసన మండలిలో వినిపించి
వాటి సాధన కృషి చేయడానికి వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల ఉపాధ్యాయ
అధ్యాపకులందరికి విజ్ఞప్తి చేస్తు, మార్చి 2025 లో జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో
నాకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి నన్ను గెలిపించాలని ప్రార్థన.

**విద్యారంగాన్ని కాపాడుకుందాం. ఉపాధ్యాయుల గౌరవాన్ని పెంపొందించుకుందాం.**

From: **JAGRITI Telugu Weekly**
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2024-2026; RNI Regd. No. 3270/57.
Volume : 77 Issue : 17

తపస్



# మల్క కొమరయ్య

ఉమ్మడి కరీంనగర్ - నిజామాబాద్ - మెదక్ - ఆదిలాబాద్
ఉపాధ్యాయ నియోజకవర్గ శాసన మండలి ఎమ్మెల్సీ అభ్యర్థి

1

మొదటి ప్రాధాన్యత ఓటు వేసి
అత్యధిక మెజారిటీతో గెలిపించగలరని మనవి

# TPUS

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్)

(అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షిక్ మహాసంఘ్ (ABRSM) న్యూఢిల్లీ అనుబంధం)